సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు
CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | బుధవారం 26 మార్చి, 2025 | సంపుటి : 04 / సంచిక : 53/ పేజీలు : 8 / వెల : రూ.5/-




వివేకా హత్యకేసు తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నం

# ఏప్రిల్ మొదటివారంలో...
# మెగా డీఎస్సీ

## ఏపీలోని నిరుద్యోగులకు శుభవార్త..

- పాఠశాలల ప్రారంభం నాటికి పోస్టింగ్‌లు ఇవ్వాలి
- గత ఐదేళ్లలో ఒక వ్యక్తి రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు
- వైకాపా ప్రభుత్వ పాలనను ప్రజలు ఆమోదించలేదు
- గత పాలనతో విసిగి మాకు విస్తృత మద్దతు ఇచ్చారు
- రాష్ట్రాన్ని పునర్నిర్మించే ప్రక్రియ చేపట్టాం
- సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన ప్రజలకు అందాలి
- జూన్‌లో పాఠశాలలు తెరిచేలోపు నియామకాలు పూర్తి కావాలి
- మే నెలలో తల్లికి వందనం పథకం ప్రారంభిస్తాం
- రూ.15 వేల చొప్పున.. ఎంత మంది పిల్లలుంటే అంతమందికి ఇస్తాం
- పాఠశాలలు తెరిచేలోగా ఈ పథకం కింద ఆర్థిక సాయం అందిస్తాం
- అయోమయంలో పడేసిన పోలవరం ప్రాజెక్టును గాడిన పెట్టాం
- రాజధాని అమరావతి ప్రాజెక్టును 2027లోగా పూర్తి చేస్తాం
- ల్యాండ్ మానిటైజేషన్ ద్వారా ఈ అప్పులు తీర్చేస్తాం
- స్వర్ణాంధ్ర 2047 విజన్‌కు 10 సూత్రాల ఆధారంగా పనిచేయాలి
- రాజధాని అమరావతి ప్రాజెక్టును 2027లోగా పూర్తి చేస్తాం
- జీఎస్‌డీపీ, జీవీఏలతో పాటు తలసరి ఆదాయం కూడా పెంచాలి
- వ్యవసాయం, పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ అంశాలపై దృష్టి పెట్టాలి
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు



**అమరావతి:** ఏపీలోని నిరుద్యోగులకు శుభవార్త. ఏప్రిల్ మొదటి వారంలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. పాఠశాలల ప్రారంభం నాటికి పోస్టింగ్‌లు ఇవ్వాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. "గత ఐదేళ్లలో ఒక వ్యక్తి రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు. వైకాపా ప్రభుత్వ పాలనను ప్రజలు ఆమోదించలేదు. గత పాలనతో విసిగి మాకు విస్తృత మద్దతు ఇచ్చారు. రాష్ట్రాన్ని పునర్నిర్మించే ప్రక్రియ చేపట్టాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన ప్రజలకు అందాలి. వచ్చే నెల మొదటి వారంలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తాం. జూన్‌లో పాఠశాలలు తెరిచేలోపు నియామకాలు పూర్తి కావాలి" అని చంద్రబాబు అన్నారు "మే నెలలో తల్లికి వందనం పథకం ప్రారంభిస్తాం. రూ. 15 వేల చొప్పున.. ఎంత మంది పిల్లలుంటే అంతమందికి ఇస్తాం. పాఠశాలలు తెరిచేలోగా ఈ పథకం కింద ఆర్థిక సాయం అందిస్తాం. అయోమయంలో పడేసిన పోలవరం ప్రాజెక్టును గాడిన పెట్టాం. రాజధాని అమరావతి ప్రాజెక్టును 2027లోగా పూర్తి చేస్తాం. ప్రపంచ బ్యాంకు, ఏడీబీ వంటి సంస్థల నుంచి ఆర్థిక సహకారం తీసుకుంటున్నాం. ల్యాండ్ మానిటైజేషన్ ద్వారా ఈ అప్పులు తీర్చేస్తాం" "స్వర్ణాంధ్ర 2047 విజన్‌కు 10 సూత్రాల ఆధారంగా పని చేయాలి. రాష్ట్రం, జిల్లా, నియోజకవర్గం, మండలం, గ్రామ సచివాలయ పరిధి వరకూ ప్రణాళికలు చేరాల్సిందే. జీఎస్‌డీపీ, జీవీఏలతో పాటు తలసరి ఆదాయం కూడా ..2వ పేజీలో



### ఏపీలో ఆస్తి పన్ను బకాయి దారులకు
# గుడ్ న్యూస్

**2025 మార్చి 31లోగా చెల్లించే బకాయిలకు మాత్రమే 50 శాతం వడ్డీ మాఫీ ఉంటుంది**

**పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేష్ కుమార్ మంగళవారం ఉత్తర్వులు జారీ**

**అమరావతి:** ఏపీలో ఆస్తి పన్ను బకాయిదారులకు మున్సిపల్ శాఖ గుడ్ న్యూస్ చెప్పింది. ఆస్తి పన్నుపై వడ్డీలో రాయితీ ప్రకటిస్తూ పురపాలకశాఖ నిర్ణయం తీసుకుంది. భవనాలు, ఖాళీ స్థలాలపై ప్రస్తుత సంవత్సరం చెల్లించాల్సిన మొత్తంతో పాటు, పాత బకాయిలపై వడ్డీని 50శాతం మేర మాఫీ చేసేందుకు ఉత్తర్వులు జారీ చేసింది. 2025 మార్చి 31లోగా చెల్లించే బకాయిలకు మాత్రమే 50 శాతం వడ్డీ మాఫీ ఉంటుందని ప్రభుత్వం పేర్కొంది. ఈ మేరకు పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేష్ కుమార్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులు, పేరుకు పోయిన కోట్లాది రూపాయల ఆస్తి పన్ను బకాయిల వసూళ్ల కోసం వడ్డీ రాయితీ నిర్ణయం తీసుకున్నట్టు ప్రభుత్వం వెల్లడించింది.



### తెలంగాణ రైతులకు మోడీ సర్కార్
# గుడ్‌న్యూస్..!

ప్రతి పంట సీజన్ ముందు కేంద్ర ప్రభుత్వం సాధారణంగా ప్రతి రాష్ట్రంలోని రైతులకు తగినంత ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటుంది. దీనిలో భాగంగా వ్యవసాయం, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ అన్ని రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయం చేసుకుని, ప్రతి రాష్ట్రంలో వారి నెలవారీ అవసరాలకు అనుగుణంగా..

2



### లోకేశ్‌ను కలిసేందుకు రవీంద్రారెడ్డికి
# ఎలా అనుమతిచ్చారు?

**మండిపడుతున్న తెలుగు తమ్ముళ్లు**

**రవీంద్రారెడ్డి హాజరుపై తెదేపా నేతలు సోషల్ మీడియాలో విరుచుకుపడ్డారు**

విషయం తెలుసుకొని సీరియస్ అయిన మంత్రి లోకేశ్..

వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు

లోకేశ్ ఓఎస్డీ సిస్కోకు ఘాటుగా లేఖ రాశారు

**అమరావతి:** సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ఇతర తెలుగుదేశం నేతలపై సోషల్ మీడియాలో పోస్టులు


## సీల్డ్ టెండరు & బహిరంగ వేలం

| Rc. No | టెండరు వివరములు | ధరావత్తు | పాట వివరములు |
|---|---|---|---|
| V1/ 2025 | శ్రీ స్వామి వారికి భక్తులు సమర్పించవన తలనీలాలను ప్రోగుచేసుకుని తీసుకునివెళ్ళు హక్కునకు ది:01/04/2025 నుండి ది:31/03/2026 ( ఒక సంవత్సరం కాలపరిమితికి ) | ధరావత్తు 1,50,000<br>బ్యాంకు గ్యారంటీ 5,00,000 5 Lakhs | టెండర్ షెడ్యూల్ : ది:30/03/2025 నుండి ప్రారంభం<br>బహిరంగ వేలం : ది: 01/04/2025 ఉదయం గం.12.00 లకు<br>బాక్స్ టెండరు దాఖలు : ది: 01/04/2025 ఉదయం గం.11.30 లకు<br>బాక్స్ టెండరు తెరుచుట : ది.01/04/2025 ఉదయం గం 12.30లకు |
| V1/ 2025 | పార్కింగ్ ప్రదేశము నందు తాత్కాలిక షాపులు 10x10x10కొలతలతో 16,17,18,19,20,21,22,37,38,39,40 ,41,42,43,49,57,58,61,62,63, 66,67,68,69,70,75,76,81,103,104 మూడు సవత్సరములు కాలపరిమితి (స్వాదినం చేసిన తేది నుండి | ధరావత్తు 50,000 | టెండర్ షెడ్యూల్ : ది:30/03/2025 నుండి ప్రారంభం<br>బహిరంగ వేలం : ది: 01/04/2025 ఉదయం గం.12.30 లకు<br>బాక్స్ టెండరు దాఖలు : ది: 01/04/2025 ఉదయం 12.00 గం లకు<br>బాక్స్ టెండరు తెరుచుట : ది01/04/2025 ఉదయం గం1.00 లకు |
| V2 | ఫొటోలు,వీడియోలు 07/04/2025 నుండి 13/04/2025 | ధారవత్తు 25,000 | టెండర్ షెడ్యూల్ : ది:30/03/2025 నుండి ప్రారంభం<br>బాక్స్ టెండరు దాఖలు : ది: 01/04/2025 ఉదయం 12.00 గం లకు<br>బాక్స్ టెండరు తెరుచుట : ది01/04/2025 ఉదయం గం1.00 లకు |
| V2 | తెప్పోత్సవం పనులు 11/04/2025 శుక్రవారం రోజున | ధారవత్తు 25,000 | టెండర్ షెడ్యూల్ : ది:30/03/2025 నుండి ప్రారంభం<br>బాక్స్ టెండరు దాఖలు : ది: 01/04/2025 ఉదయం 12.00 గం లకు<br>బాక్స్ టెండరు తెరుచుట : ది01/04/2025 ఉదయం గం1.00 లకు |
| | బాణ సంచా వివరములకు ఆఫీసు పని చేయు వేళలో సంప్రదించవలెను | ధారవత్తు 25,000 | టెండర్ షెడ్యూల్ : ది:30/03/2025 నుండి ప్రారంభం<br>బాక్స్ టెండరు దాఖలు : ది: 01/04/2025 ఉదయం 12.00 గం లకు<br>బాక్స్ టెండరు తెరుచుట : ది01/04/2025 ఉదయం గం1.00 లకు |

మిగిలిన వివరములకు ఆఫీసు పని చేయు వేళలో సంప్రదించవలెను

.తేది. 23/03/2025
వాడపల్లి

నల్లం సూర్య చక్రధర రావు
Deputy Commissioner & Executive Officer

శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం
వాడపల్లి గ్రామం, ఆత్రేయపురం మండలం,
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా.

## సీల్డ్ టెండరు & E - టెండరు ప్రకటన

డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా, ఆత్రేయపురం మండలం, వాడపల్లి గ్రామం, శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ది.07/04/2025 నుండి 13/04/2025 వరకు శ్రీ స్వామి వారి వార్షిక కళ్యాణం సదర్భంగా ఆలయంలో పూల అలంకరణ, విద్యుత్ అలంకరణ, చేయటకు ది.01/04/2025 న మంగళవారం రోజున టెండరు నిర్వహించబడును. అర్హత, అనుభవం కలిగిన వ్యక్తులు గాని, సంస్థలు గాని పాల్గొనుటకు ఆహ్వానం.

షరతులు :

1) Tendar Deposit, The Executive Officer, Sri Venkateswara Swamy Temple, Vadapalli పేరున రూ :2,00,000.00 ఏదైన జాతీయ బ్యాంకు నుండి D.D. తీసి జతపర్చవలెను. మిగతా వివరములకు సంప్రదించవలసిన ఫోన్ నెం : 08855 - 271 888.
2) టెండరు షెడ్యూలు ది. 29/03/2025 నుండి ది.31/03/2025 వరకు ఆఫీసు పని చేయు వేళలో దేవస్థానం ఆఫీసు నందు రూ:500/- రుసుము చెల్లించి పొందగలరు
3) పూల అలంకరణ చేసే వారు 5 సంవత్సములు దేవస్థానంలో చేసిన సర్టిఫికెట్ చుపించావలెను.
4) పులా అలంకరణ చెప్పిన విధంగా చేయని యెడల ధరావత్తు సొమ్ము దేవస్థానముకు జమ చేయబడును
5) విద్యుత్ అలంకరణ చేసే వారు కొత్తవి ఏర్పాటు చేయవలెను
6) టెండరు దారు Aadhar card Pan మొదలగు జిరాక్స్ కాపీలు జత చేయవలెను.
7) ఏ కారణము తెలుకనే పాట నిలుపుదల చేయుటకుగాని వాయిదా వేయుటకుగాని కార్యనిర్వహణాధికారి వారకి అదికారము కలదు.
8) ది.01/04/2025 మంగళవారం రోజున ఉదయం 12.00 లోపు టెండరు Box నందు టెండరు వేయవలెను. అదే రోజు మ 2.00 గంటలకు టెండరు దారులు మరియు దేవదాయ శాఖ అధికారుల సమక్షంలో టెండర్లు తెరువబడును.

| S.No | NAME OF THE WORK | Est .Amount |
|---|---|---|
| 1 | Providing Flower Decoration to Temple for The Occasion of Sri Swamy Vari Varshika Kalyanam | Rs. 18.50 lakhs |
| 2 | Providing Temporary Illumination to temple for Occasion of Sri Swamy Vari Varshika Kalyanam | Rs. 14.80 lakhs |
| 3 | Providing Temporary arrangements to temple for Occasion of Sri Swamy Vari Varshika Kalyanam | Rs. 10.70 lakhs |
| 4 | Providing roof with Polycarbonate sheet for shed infront of Annadanam building | Rs. 10.00 lakhs |
| 5 | Balance work of Archaka Quarters 1 & 2 | Rs. 10.00 lakhs |
| 6 | Balance work of Archaka Quarters 3 & 4 | Rs. 8.50 lakhs |
| 7 | LICENSE FOR COLLECTION OF HUMAN HAIR 2ND CALL (01/04/2025 నుండి 31/03/2026 ) | |

బిడ్ డాక్యుమెంట్ తేది 24/03/2025 సోమవారం ఉదయం 10 .00 గంటల నుండి డౌన్ లోడ్ చేసుకోవచ్చు టెండరు దాఖలు చేయటకు ఆఖరి తేది 01/04/2025 ఉదయం 10.30 వరకు మిగిలిన వివరముల కొరకు https://tender.apeprocurement.gov.in లో చూడవచ్చును.




# ఏపీలో వర్షాలు ఇక తగ్గాయా..?

**వచ్చే 3 రోజులు వాతావరణం ఎలా ఉండబోతోంది**

**ఎండలు మళ్లీ దారెత్తనున్నాయా..?**

దక్షిణ ఛత్తీస్‌గఢ్ నుంచి ఉత్తర కేరళ వరకు, ఉత్తర-దక్షిణ ద్రోణి/గాలి అంతరాయం ఇప్పుడు దక్షిణ ఛత్తీస్‌గఢ్ నుంచి ఉత్తర అంతర్గత తమిళనాడు వరకు మహారాష్ట్ర & అంతర్గత కర్ణాటక మీదుగా సగటు సముద్ర మట్టానికి 0.9 కిమీ ఎత్తులో విస్తరించి ఉంది. దిగువ ట్రోపో ఆవరణంలో ఆంధ్రప్రదేశ్ & యానాంలలో ఆగ్నేయ, దక్షిణ దిశగా గాలులు వీస్తున్నాయి...వీటి ఫలితంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు...

**ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ & యానాం:-**

**ఈరోజు:-** పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది.

**రేపు:-** పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది. గరిష్ట ఉష్ణోగ్రతలు 2 నుంచి 4 డిగ్రీల సెంటీగ్రేడ్ క్రమంగా పెరిగే అవకాశముంది.

**ఎల్లుండి:-** పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది. గరిష్ట ఉష్ణోగ్రతలు 2 నుంచి 4 డిగ్రీల సెంటీగ్రేడ్ క్రమంగా పెరిగే అవకాశముంది. గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణంగా కంటే 3 నుంచి 4 డిగ్రీల సెంటీగ్రేడ్ ఎక్కువగా నమోదయ్యే అవకాశముంది. వేడి, తేమ, ..2లో..

# తెలంగాణ రైతులకు మోడీ సర్కార్ గుడ్‌న్యూస్..!

**ప్రతి పంట సీజన్ ముందు కేంద్ర ప్రభుత్వం సాధారణంగా ప్రతి రాష్ట్రంలోని రైతులకు తగినంత ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటుంది. దీనిలో భాగంగా వ్యవసాయం, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ అన్ని రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయం చేసుకుని, ప్రతి రాష్ట్రంలో వారి నెలవారీ అవసరాలకు అనుగుణంగా..**

తెలంగాణ రాష్ట్ర రైతులకు మోడీ సర్కార్ గుడ్‌న్యూస్ తెలిపింది. రబీ సీజన్‌లో రైతులకు ఎరువుల కొరత లేకుండా హామీ ఇస్తుందని కేంద్రం బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి ప్రకటించారు. అయితే తెలంగాణకు ఇచ్చిన ఎరువుల గురించి వివరాలు తెలిపారు. రానున్న రోజులలో తెలంగాణ రైతులకు ఎరువు కొరత ఉండదని స్పష్టం చేశారు. 2024-25 రబీ సీజన్‌లో దేశవ్యాప్తంగా రైతులకు ఎరువుల కొరత లేకుండా చూసుకుంటుంటుందని అన్నారు. 2024-25 రబీ సీజన్ కోసం తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం ద్వారా మార్చి 24, 2025 నాటికి సరఫరా చేయబడిన ఎరువుల వివరాలు మంత్రి వెల్లడించారు. 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుండి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎరువుల సబ్సిడీల కోసం రూ.12 లక్షల కోట్లకు పైగా ఖర్చు చేసింది. ఫలితంగా అంతర్జాతీయ మార్కెట్ ధరలతో సంబంధం లేకుండా దేశవ్యాప్తంగా రైతులకు ఎరువులు చాలా తక్కువ ధరలకు అందుబాటులో తీసుకువచ్చింది. గతంలో ఎరువులు పొందడానికి రైతులు పొడవైన క్యూలలో వేచి ఉండాల్సి వచ్చింది. అయితే నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకున్న అనేక చర్యల కారణంగా రైతులు ఇకపై అలాంటి ఇబ్బందులను ఎదుర్కోలేదు. అలాగే వారు సబ్సిడీ ధరలకు అవసరమైన మొత్తంలో ఎరువులను పొందగలుగుతున్నారు. ఈ చర్యలలో వేప పూతతో కూడిన యూరియా సరఫరా, అనేక మూసివేసిన ఎరువుల ప్లాంట్ల పునరుద్ధరణ, కొత్త ప్లాంట్ల స్థాపన, ఆధునిక యంత్రాలతో ఉన్న ప్లాంట్లలో ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడం, జాతీయ ఎరువుల పర్యవేక్షణ వ్యవస్థను సృష్టించడం, అలాగే డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ వ్యవస్థ ద్వారా ఎరువుల బ్లాక్-మార్కెటింగ్‌ను నిరోధించడం ఉన్నాయి. అలాంటి ఒక చొరవ RFCL (రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్) స్థాపన, దీనిని రూ.6,338 కోట్ల పెట్టుబడితో ప్రారంభించారు. 2024-25 రబీ సీజన్ కోసం, అన్ని రాష్ట్రాలకు ఎరువులు సరఫరా చేసింది కేంద్రం. అలాగే వాటి అవసరాలను తీర్చడానికి వివిధ రాష్ట్రాలలో ఇప్పటికీ నిల్వలు అందుబాటులో ఉన్నాయి. ప్రతి పంట సీజన్ ముందు కేంద్ర ప్రభుత్వం సాధారణంగా ప్రతి రాష్ట్రంలోని రైతులకు తగినంత ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటుంది. దీనిలో భాగంగా వ్యవసాయం, రైతు



సంక్షేమ మంత్రిత్వ శాఖ అన్ని రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయం చేసుకుని, ప్రతి రాష్ట్రంలో వారి నెలవారీ అవసరాలకు అనుగుణంగా అవసరమైన ఎరువులు అందుబాటులో ఉండేలా చూసుకుంటుంది. రాష్ట్ర ప్రభుత్వాలు అందించిన డేటా ఆధారంగా.. కేంద్ర ఎరువుల శాఖ రాష్ట్రాలకు నెలవారీగా తగినంత ఎరువులు సరఫరా చేసింది. అలాగే వాటి లభ్యతను నిరంతరం పర్యవేక్షిస్తుంది. సబ్సిడీలతో అందించబడిన ప్రధాన ఎరువుల మొత్తం సరఫరాను "ఇంటిగ్రేటెడ్ ఫెర్టిలైజర్ మానిటరింగ్ సిస్టమ్" అని పిలిచే ఆన్‌లైన్ ఆధారిత పర్యవేక్షణ వ్యవస్థ ద్వారా కఠినంగా నియంత్రిస్తుంది. దీని ద్వారా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా నిరోధించవచ్చు. అదనంగా వ్యవసాయం, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ, ఎరువుల మంత్రిత్వ శాఖతో కలిసి తక్షణ చర్య తీసుకోవడానికి, అలాగే అవసరమైన ఎరువుల సకాలంలో సరఫరాను నిర్ధారించడానికి ప్రతి రాష్ట్రం నుండి వ్యవసాయ అధికారులతో ప్రతి వారం వీడియో కాన్ఫరెన్స్‌లను సైతం నిర్వహిస్తోంది కేంద్రం. రాష్ట్రాలకు ఎరువులు సరఫరా చేసిన తర్వాత, రైతుల అవసరాల ఆధారంగా జిల్లా, మండల స్థాయిలో వాటిని పంపిణీ చేయడం రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత.

## ఏపీలో వర్షాలు ఇక తగ్గాయా..?

**(మొదటిపేజి తరువాయి)** అసౌకర్యమైన వాతావరణం ఏర్పడే అవకాశముంది.

**దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్:- ఈరోజు:-** పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది.

**రేపు:-** పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది. గరిష్ట ఉష్ణోగ్రతలు 2 నుంచి 4 డిగ్రీల సెంటీగ్రేడ్ క్రమంగా పెరిగే అవకాశముంది.

**ఎల్లుండి:-** పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది. గరిష్ట ఉష్ణోగ్రతలు 2 నుంచి 4 డిగ్రీల సెంటీగ్రేడ్ క్రమంగా పెరిగే అవకాశముంది. గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణంగా కంటే 3 నుంచి 4 డిగ్రీల సెంటీగ్రేడ్ ఎక్కువగా నమోదయ్యే అవకాశముంది. వేడి, తేమ, అసౌకర్యమైన వాతావారణం ఏర్పడే అవకాశముంది.

**రాయలసీమ:- ఈరోజు:-** పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది.

**రేపు:-** పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది. గరిష్ట ఉష్ణోగ్రతలు 2 నుంచి 4 డిగ్రీల సెంటీగ్రేడ్ క్రమంగా పెరిగే అవకాశముంది.

**ఎల్లుండి:-** పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది. గరిష్ట ఉష్ణోగ్రతలు 2 నుంచి 4 డిగ్రీల సెంటీగ్రేడ్ క్రమంగా పెరిగే అవకాశముంది. గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణంగా కంటే 3 నుంచి 4 డిగ్రీల సెంటీగ్రేడ్ ఎక్కువగా నమోదయ్యే అవకాశముంది.


## ఏప్రిల్ మొదటివారంలో మెగా డీఎస్సీ

**(మొదటిపేజి తరువాయి)** గణనీయంగా పెంచాలి. వచ్చే ఏడాదికి 15 శాతం ప్లస్ జీఎస్‌డీపీ సాధించేలా కలెక్టర్లు కృషి చేయాలి. వ్యవసాయం, పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి" అని కలెక్టర్లను సీఎం ఆదేశించారు.

## భద్రాద్రి రాములవారి.. కల్యాణ తలంబ్రాలు..

**రూ.151 చెల్లిస్తే మీ ఇంటికే...**

శ్రీరామ నవమి వేళ భద్రాద్రిలో ఎంతో వైభవోపేతంగా సీతారాముల కల్యాణ మహోత్సవానికి వెళ్లలేకపోతున్నారా? పవిత్రమైన రాములవారి తలంబ్రాలు మీకు కావాలా? ఏప్రిల్ 6న భద్రాద్రిలో జరిగే రాములోరి కల్యాణోత్సవ తలంబ్రాలను ఈ ఏడాది




కూడా భక్తులకు అందించేందుకు తెలంగాణ ఆర్టీసీ (TSRTC) సిద్ధమైంది. గతేడాది మాదిరిగానే ఈసారి కూడా దేవాదాయ శాఖ సహకారంతో స్వామివారి కల్యాణ తలంబ్రాలను భక్తుల ఇళ్ల వద్దకు చేరవేసే పవిత్ర కార్యానికి శ్రీకారం చుట్టింది. కోదండరామస్వామివారి తలంబ్రాలు కావాలనుకొనే భక్తులు టీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ కేంద్రాల్లో రూ.151 చెల్లించి వివరాలను నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. శ్రీ సీతారామచంద్రుల కల్యాణోత్సవం అనంతరం తలంబ్రాలను భక్తులకు హోం డెలివరీ చేయనున్నారు. అలాగే, ఆర్టీసీ వెబ్‌సైట్ http://tgsrtclogistics.co.inలో ఆన్‌లైన్ బుకింగ్‌తో పాటు కాల్ సెంటర్ నెంబర్లు 040-69440069, 040- 69440000ను సంప్రదిస్తే.. సంస్థ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లు భక్తుల వద్ద నేరుగా ఆర్డర్లు స్వీకరిస్తారని టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు.

## అదనంగా లక్ష ఎకరాల్లో కాఫీసాగు విస్తీర్ణం పెంచాలి

**: సీఎం చంద్రబాబు**

**కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యమిస్తున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.**

**అమరావతి:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజా సంక్షేమానికి అధిక



ప్రాధాన్యమిస్తున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. సచివాలయంలో నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమంపై సీఎం పలు సూచనలు చేశారు. సమాజంలో ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా వెనుకబడిన వర్గాలను ఆదుకోవాల్సి ఉందన్నారు. తమ ప్రభుత్వంలో బడుగుల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. పీ4లో భాగంగా సమాజంలో అట్టడుగున ఉన్న పేదలను ఆర్థికంగా అభివృద్ధి చేస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. డ్వాక్రా, మహిళా సంఘాల ద్వారా పేదలను గుర్తించి వారి సంక్షేమానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సీఎం సూచించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలను ఆర్థికంగా ఉన్నత స్థితికి తీసుకొచ్చేందుకు వన్ ఫ్యామిలీ - వన్ ఎంటర్ ప్రెన్యూర్ నినాదాన్ని ముందుకు తీసుకొచ్చామన్నారు. ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామిక వేత్త ఉండేలా తమ ప్రభుత్వం అడుగులు వేస్తుందని సీఎం వెల్లడించారు. గిరిజన సంక్షేమంలో భాగంగా అరకు కాఫీని ప్రోత్సహించాలని నిర్ణయించామని సీఎం తెలిపారు. వచ్చే ఐదేళ్లలో అదనంగా లక్ష ఎకరాల్లో అరకు కాఫీ సాగు విస్తీర్ణాన్ని పెంచాలని నిర్ణయించామన్నారు. కాఫీ సాగులో అంతరపంటగా వేసే నల్ల మిరియాలు, స్ట్రాబెర్రీ, అవకాడో, యాపిల్, జీడి వంటి పంటలను సేంద్రియ పద్ధతిలో సాగు చేయాలని సూచించారు. గిరిజన ఉత్పత్తుల పరిరక్షణకు అవసరమైతే డ్రోన్ టెక్నాలజీని వాడుకోవాలన్నారు. సేంద్రియ సేద్యానికి అరకులో మంచి అవకాశాలు ఉన్నాయని సీఎం చెప్పారు. గిరిజన ప్రాంతాల్లో వనరులు ఉన్నాయని, ఆదివాసీల్లో చైతన్యం లేకే వెనకబడి ఉన్నారని సీఎం అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో సొంత ఇల్లు లేని వారు ఎవరూ ఉండకూడదని సీఎం నిర్ణయించారు. వచ్చే నాలుగేళ్లలో ప్రతి ఒక్కరికీ ఇల్లు నిర్మించి ఇచ్చేలా కలెక్టర్లు పనిచేయాలని సూచించారు. పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తామని సీఎం ప్రకటించారు.

## వివేకా హత్యకేసు తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నం..

**సుప్రీంలో అదనపు అఫిడవిట్**




**ఢిల్లీ:** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో అదనపు అఫిడవిట్ దాఖలు చేసింది. అఫిడవిట్‌లో ఆశ్చర్యకరమైన విషయాలు వెల్లడించింది. కృష్ణారెడ్డి ఫిర్యాదుపై జరిపిన దర్యాప్తు విషయాలతో విచారణాధికారి నివేదిక ఇచ్చారు. పులివెందుల కోర్టుకు ఇచ్చిన నివేదికను జత చేసి ప్రభుత్వం సుప్రీంకోర్టులో అఫిడవిట్ వేసింది. "వివేకా హత్య కేసును తప్పుదోవ పట్టించేందుకు అవినాష్‌రెడ్డి ప్రయత్నించారు. సునీత, నర్రెడ్డి రాజశేఖర్‌రెడ్డిని ఈ కేసులో ఇరికించాలని చూశారు. అందులో భాగంగానే సీబీఐ అధికారి రామ్‌సింగ్, సునీత, నర్రెడ్డి రాజశేఖర్‌రెడ్డిపై కేసు నమోదు చేశారు" అని అఫిడవిట్‌లో ఏపీ ప్రభుత్వం పేర్కొంది.

# లోకేశ్‌ను కలిసేందుకు రవీంద్రారెడ్డికి ఎలా అనుమతిచ్చారు?

**(మొదటిపేజి తరువాయి)**

పెట్టిన ఇప్పాల రవీంద్రారెడ్డి.. లోకేశ్‌ను కలవడంపై సోషల్



మీడియాలో రచ్చ జరుగుతోంది. ఐటీ సంస్థ సిస్కో, స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మధ్య ఇవాళ ఉదయం ఎంవోయూ జరిగింది. ఈ సందర్భంగా సిస్కో టెరిటరీ అకౌంట్ మేనేజర్ హోదాలో ఇప్పాల రవీంద్రారెడ్డి హాజరయ్యారు. రవీంద్రారెడ్డి హాజరుపై తెదేపా నేతలు సోషల్ మీడియాలో విరుచుకుపడ్డారు. గతంలో అతను పెట్టిన వల్గర్ పోస్టులను కూడా తెలుగుదేశం నేతలు సోషల్ మీడియాలో మళ్లీ వైరల్ చేస్తున్నారు. లోకేశ్‌ను కలిసేందుకు ఇతనికి ఎలా అనుమతిచ్చారని నిలదీస్తున్నారు. విషయం తెలుసుకొని సీరియస్ అయిన మంత్రి లోకేశ్.. వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. లోకేశ్ ఓఎస్డీ సిస్కోకు ఘాటుగా లేఖ రాశారు. సోషల్ మీడియాలో ఇప్పాల రవీంద్రారెడ్డి తమ పార్టీ నాయకత్వం, నేతలపై పెట్టిన పోస్టుల గురించి లేఖలో ప్రస్తావించారు. భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో సిస్కో చేపట్టే ప్రాజెక్టు వ్యవహారాల్లో అతన్ని పక్కన పెట్టాలని కోరారు. తాము పంపిన మెయిల్‌పై వెంటనే సమాధానం ఇవ్వాలని స్పష్టం చేశారు.

## ప్రేమ కోసం పరితపిస్తున్న పులులు..!

**ఒకటి తూర్పు.. మరొకటి పశ్చిమాన.. రెండూ కలిసేదేలా?**

**జగిత్యాల జిల్లాలో ఒక లేగ దూడను చంపి తినేసింది పెద్ద పులి. దీంతో ఈ పులి సంచారం పసిగట్టిన గ్రామస్తులు ఉలిక్కిపడ్డారు. వెంటనే అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో పాద ముద్రికలు చూసి పెద్దపులిగా గుర్తించారు అటవీ శాఖ అధికారులు. అయితే ఇది మగ పులిగా గుర్తించారు అటవీ శాఖ సిబ్బంది. ఇప్పటికీ.. ఈ పులి ఇదే ప్రాంతంలో సంచరిస్తుంది. అదే విధంగా మంథని అటవీ ప్రాంతంలో మరో పెద్ద పులి తిరుగుతున్నట్లు రైతులు చూశారు. ఇది ఆడ పులిగా అటవీ శాఖ అధికారులు అనుమానిస్తున్నారు.**

ప్రేమ కోసం.. రెండు పెద్ద పులులు పరితపించిపోతున్నాయి. నెల రోజుల నుంచీ ఈ రెండు పులులు కలుసుకోవడం లేదు. మహారాష్ట్ర నుంచి రెండు పులులు తప్పిపోయి..



ఉమ్మడి కరీంనగర్ జిల్లా అటవీ ప్రాంతానికి వచ్చాయి.. ఒక్కటి ఆడ పులి కాగా.. మరొక్కటి మగ పులి. ఈ సమయంలో తోడు కోసం వెతుకుతుంటాయి. ఈ క్రమంలోనే ఒకదాన్ని మరొకటి వెతుక్కుంటూ వచ్చి, తప్పిపోయాయి. అయితే ఈ రెండు పులులు ఇంకా కలుసుకోలేదు. ఇంకా.. నడకను కొనసాగిస్తున్నాయి. పులి సంచరిస్తున్న ప్రాంతంలో మాత్రం స్థానికులు భయంతో వణికిపోతున్నారు. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. ఈ పులి మాత్రం.. ఇంకో పులి కోసం%ొ% ప్రయాణం కొనసాగిస్తున్నాయి ఈ రెండు పులులు. ఏ ప్రాంతంలో తిరుగుతున్నాయి.. కలుసుకునే అవకాశం ఉందా..? ఇప్పుడు తెలుసుకుందాం.. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అటవీ ప్రాంతంలో రెండు డివిజన్లు ఉన్నాయి. తూర్పు డివిజన్.. పశ్చిమ డివిజన్.. తూర్పు డివిజన్ మంథని అటవీ ప్రాంతం ఉంటుంది. పశ్చిమ డివిజన్‌లో సిరిసిల్ల, జగిత్యాల జిల్లా అటవీ ప్రాంతాలు ఉంటాయి. ఈ రెండు అటవీ ప్రాంతాల్లో పెద్ద పులుల సంచారం ఎప్పుడు లేదు. అప్పుడప్పుడు చిరుత పులులు కనబడుతుంటాయి. కానీ.. నెల రోజుల నుంచి ఈ రెండు డివిజన్‌లలో పెద్ద పులుల సంచారం మొదలైంది. అంతేకాకుండా సిసి టీవీలో వాటి దృశ్యాలు రికార్డ్ అయ్యాయి. ఇటీవల జగిత్యాల జిల్లాలో ఒక లేగ దూడను చంపి తినేసింది పెద్ద పులి. దీంతో ఈ పులి సంచారం పసిగట్టిన గ్రామస్తులు ఉలిక్కిపడ్డారు. వెంటనే అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో పాద ముద్రికలు చూసి పెద్దపులిగా గుర్తించారు అటవీ శాఖ అధికారులు. అయితే ఇది మగ పులిగా గుర్తించారు అటవీ శాఖ సిబ్బంది. ఇప్పటికీ.. ఈ పులి ఇదే ప్రాంతంలో సంచరిస్తుంది. అదే విధంగా మంథని అటవీ ప్రాంతంలో మరో పెద్ద పులి తిరుగుతున్నట్లు రైతులు చూశారు. ఇది ఆడ పులిగా అటవీ శాఖ అధికారులు అనుమానిస్తున్నారు. అయితే సహజంగా మగ పులి, ఆడ పులి జాడ కోసం తిరుగుతుంది. ఇప్పుడు కూడా మగ పులి %-% ఆడ పులి కోసం తిరుగుతున్నట్లు అటవీ అధికారులు చెబుతున్నారు. అప్పుడప్పుడు ఆడ పులి కూడా.. మగ పులి కోసం తిరుగుతుంది. మొత్తానికి.. ఈ రెండు పులులు ప్రేమ కోసం ప్రతి రోజు 50 కిలో మీటర్లకు వరకు నడుస్తున్నాయని అటవీ అధికారులు తెలిపారు. కానీ రెండు అటవీ ప్రాంతాలు దూరం.. దూరంగా ఉన్నాయి.. అంతేకాకుండా ఈ సీజన్‌లో పులుల సంతానోత్పత్తి సమయం. దీని కారణంగా ఈ సమయంలో ఖచ్చితంగా ఈ రెండు పులులు కలుసుకుంటాయి. ఏప్రిల్ వరకు సమయం ఉంది. దీంతో ఈ రెండు పులులు.. ప్రతి రోజూ.. ఏదో ప్రాంతంలో కనబడుతున్నాయి. చూసినవారు భయంతో పరుగులు తీస్తున్నారు. తాజాగా ఈ రెండు పులులు మహారాష్ట్ర అట ప్రాంతం నుంచి వచ్చినట్లు అటవీ శాఖ అధికారులు అనుమానిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అప్రమత్తమవుతున్నారు. పులులు ఒంటరిగా ఉండేందుకు మొగ్గు చూపుతాయి. గుంపులు. గుంపులుగా ఉండవు. వేట కోసం ఎంత దూరమైన వెళ్తాయి. ముఖ్యంగా ఈ సీజన్‌లో ఆడ, మగ పులి కలుసుకోవడానికి సుదూర ప్రయాణం చేస్తాయి. అయితే అటవీ శాఖ అధికారులు మాత్రం 30 యేళ్ల తరువాత కరీంనగర్ డివిజన్‌లో మొదటి సారి పెద్దపులిని చూశామని అంటున్నారు.. ప్రేమైనా కావచ్చు.. ఇతర కారణాలతో కూడా పులులు ఇక్కడికి వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. అయితే పులి కదలికలను మాత్రం పసిగడుతున్నామని అంటున్నారు. ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని అంటున్నారు. మొత్తానికి ఈ ప్రేమ పులులు కలుసుకోవాలని కోరుకుంటున్నారు. ప్రజలు భయంతో బయటపడుతారు. ఒకవేళ మహారాష్ట్రకు వెళ్లిపోయాన్న వార్త నిజమైతే ఊపిరి పిల్చుకుంటారు. ఇక ప్రతి రోజు అటవీ ప్రాంత సమీప ప్రజలు బిక్కుబిక్కుమని కాలం వెళ్లదీస్తున్నారు. మొత్తానికి ఏ ప్రేమ పులులు ఎప్పుడు కలుసుకుంటాయో.. వేచి చూడాలి..!

## 100 స్పీడ్‌తో వచ్చి యువతిని ఢీకొట్టి పారిపోయేలోపే.. సీన్ రివర్స్..!

**బాలానగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడంతోపాటు నిర్లక్ష్యంగా ప్రవర్తించిన అనిల్‌పై కఠిన చర్యలు తీసుకునేందుకు పోలీసులు సిద్ధమయ్యారు. సిసి టీవీ ఫుటేజీ ఆధారంగా పూర్తి ఘటనపై సమగ్ర దర్యాప్తు చేస్తున్నారు. తీవ్రంగా గాయపడ్డ యువతిని ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు.**

హైదరాబాద్ నగరంలో జరిగిన హిట్ అండ్ రన్ ప్రమాదం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. మేడ్చల్ జిల్లా కూకట్‌పల్లి పరిధి బాలానగర్‌లోని ఐడిపిఎల్ చౌరస్తా వద్ద వేగంగా వచ్చిన వాహనం నడుచుకుంటూ వెళ్తున్న సాయి కీర్తి (19) అనే యువతిని ఢీ కొట్టింది. ప్రమాదం జరిగిన వెంటనే కారు వేగంగా వెళ్లిపోయింది, అయితే



ట్రాఫిక్ పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించడంతో నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. వాహనం నడిపిన వ్యక్తి మద్యం మత్తులో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. కాగా ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ యువతిని ఆసుపత్రికి తరలించారు. పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో, నిందితుడు బల్కంపేటకు చెందిన గౌగం అనిల్ (35)గా పోలీసులు గుర్తించారు. అనిల్ సోమవారం రాత్రి మొయినాబాద్‌లోని ఓ ఫాం హౌస్‌లో విందులో పాల్గొని మద్యం సేవించినట్లు తెలిసింది. మంగళవారం(మార్చి 25) ఉదయం తిరిగి వస్తుండగా అతను నియంత్రణ కోల్పోయి ఈ ప్రమాదానికి కారణమయ్యాడని పోలీసులు తెలిపారు. ఐడిపిఎల్ చౌరస్తాలో యువతిని ఢీ కొట్టిన తర్వాత, అతను కారు ఆపకుండా ముందుకు వెళ్లిపోయాడు. అయితే ఫతేనగర్ సిగ్నల్ వద్ద ట్రాఫిక్ పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించి కారును ఆపి అనిల్‌ను అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం బాలానగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడంతోపాటు నిర్లక్ష్యంగా ప్రవర్తించిన అనిల్‌పై కఠిన చర్యలు తీసుకునేందుకు పోలీసులు సిద్ధమయ్యారు. సిసి టీవీ ఫుటేజీ ఆధారంగా పూర్తి ఘటనపై సమగ్ర దర్యాప్తు చేస్తున్నారు. బాధిత యువతి ఆరోగ్య పరిస్థితిని పరిశీలిస్తున్న పోలీసులు, ఆమెకు మెరుగైన వైద్యం అందేలా చూస్తున్నారు. మరోవైపు ఘటనకు కారణమైన నిందితుడు అనిల్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇటీవల డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు విపరీతంగా పెరిగిపోయాయి. తాగి వాహనం నడపడమే కాకుండా ఇతరుల ప్రాణాల మీదికి తెస్తున్నారు. ఇప్పటికే హిట్ అండ్ రన్ కేసులు పెరిగిపోతున్న నేపథ్యంలో పోలీసులు డ్రంకెన్ డ్రైవర్ల పై కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించారు.

## రైతులను ఆదుకోవడంలో
# దొందూ దొందే...
### ఏపిసిసి అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి

**వేంపల్లె మార్చి 25 సూర్య న్యూస్:** రైతులను ఆదుకోవడంలో టిడిపి, వైకాపా లు దొందూ దొందే అని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి ధ్వజమెత్తారు.



మంగళవారం ఆయన విలేకరు లతో మాట్లాడుతూ రైతు ఏడ్చిన రాజ్యం, ఎద్దు ఏడ్చని సేద్యం బాగుపడవని, కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి వ్యవసాయ, సాగునీటి రంగాలకు పెద్ద పీట వేస్తూ వస్తోందన్నారు. వైకాపా, టీడీపీ రైతు దుష్మన్ పార్టీలని, కాంగ్రెస్ రైతుమిత్ర పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ పాలనలో అన్ని పంటలకు గిట్టుబాటు ధర లభించేదని, పావలావడ్డీ, సున్నావడ్డీ రుణాలు, బిందు-తుంపర సేద్యం సక్రమంగా అమలు అయ్యేవన్నారు. ఇన్పుట్ సబ్సిడీ, పంటల బీమా సకాలంలో అందేవని, కాంగ్రెస్ పాలనలో వ్యవసాయం పండుగ అనే వాతావరణం ఉండేదన్నారు. కానీ వైకాపా, టీడీపీ పాలనలో వ్యవసాయం దండుగా అనే వాతావరణం వచ్చిందన్నారు. ఏ పంటకు గిట్టుబాటు ధర లభించడం లేదని, ఇన్పుట్ సబ్సిడీ, పంటల బీమా సక్రమంగా అమలు కావడం లేదన్నారు. ప్రభుత్వ వైఫల్యాలకు తోడు ప్రకృతి వైపరీత్యాలతో పంటలకు విపరీత నష్టం వాటిల్లిందన్నారు. అకాల వర్షం, పెనుగాలులకు కడప, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలో అరటి, తమలపాకు పంటలకు నష్టం వాటిల్లినట్లు ఆవేదన వెలిబుచ్చారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, ఎకరాకు రూ.20 వేలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మద్దతు ధరకు కొనుగోలు కేంద్రాలు తెరిచి పంట ఉత్పత్తులను కొనుగోలు చేయాలని కోరారు. అన్నదాత సుఖిభవ కింద గతేడాది, ఈ ఏడాదితో కలిపి మొత్తం చెల్లించాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.

# ఆగని ఐదంతస్తుల అక్రమ నిర్మాణం
### కమిషనర్ స్ట్రిక్ట్ కమిషన్లు మస్తు..!

**విశాఖపట్నం/ఆనందపురం మార్చి 25 సూర్య న్యూస్:** అనందపురం మండలంలోని పెద్దిపాలెం గ్రామ పరిధిలో ఎన్ హెచ్ 16 జాతీయ రహదారికి అత్యంత సమీపంలో గల వి.ఎం.ఆర్.డి.ఎ. పరిధిలో.బిఎ నంబరు 1167/0085/బి/ఏఎన్ఏ/పిఐడి/2024



ప్లాన్ అప్రూవల్ లేకుండా అయిదు అంతస్థుల భవనం అత్యంత వేగంగా నిర్మాణం కాబడుతోంది. పెద్దిపాలెం గ్రామం సర్వేనెంబర్ 194లో గల భూమిలో అదే గ్రామానికి చెందిన గుండు నారాయణ కుమారులకు చెన్నా దేవుళ్ళు కుమారులకు మధ్య ఎకరా మూడు సెంట్ల భూమి విషయమై అప్పీలు వ్యాజ్యం ఏ ఎస్ 730 ఆఫ్ 2023 హైకోర్టు ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ లో పెండింగ్లో ఉండగా సదరు సర్వేనెంబర్ 194 లో గల వివాదాస్పదమైన భూమిపై చెన్నా కుటుంబీకులు ఐదు అంతస్తుల భవన నిర్మాణం ఎటువంటి ప్లాన్ అప్రూవల్ లేకుండా కట్టివేయుచున్నారు. చెన్న కుటుంబీకులు ప్లాన్ అప్రూవల్ కొరకు దరఖాస్తు చేసుకోగా సదరు ప్లాన్ అప్రూవల్ దరఖాస్తు రెండు పర్యాయములు రిజెక్ట్ కాబడి నేటికి పెండింగ్ లో ఉన్నది, ఈ అక్రమ నిర్మాణము గురించి సదరు గుండు శేఖర్ విఎంఆర్డిఏ కమిషనర్కి పెద్దిపాలెం గ్రామ పంచాయతీ సెక్రెటరీ గారికి డిపిఓ ఏపీ ఈపీడీసీఎల్ వారికి పలు పర్యాయములు రాతపూర్వక ఫిర్యాదులు మరియు లీగల్ నోటీసులు జారీ చేసి ఉన్నారు సదరు ఫిర్యాదులు పై వియన్ఆర్డిఏ కమిషనర్ ప్లానింగ్ సెక్షన్ కి తగు ఆదేశాలు చేసినప్పటికీ ప్లానింగ్ సెక్షన్ వారి ఆదేశాలను బేఖాతరు చేస్తూ సదరు భవన నిర్మాణ కర్త నిర్భయంగా చట్ట వ్యతిరేకంగా ఐదు అంతస్థుల నిర్మాణాన్ని పూర్తి చేసి ఉన్నారు,చట్ట ప్రకారము ప్లాన్ అప్రూవల్ లేకుండా నిర్మించబడు ఏ కట్టడమైనను అక్రమ నిర్మాణంగా భావించబడును సదరు వివాదాస్పద భూమి పై అప్పిలు వ్యాజ్యము హైకోర్టులో ఉన్నప్పటికీని మరియు ప్లాన్ అప్రూవల్ లేకున్నప్పటికీను సదరు భవన నిర్మాణ కర్త భవనం నిర్మించడం వ్యవస్థలను గౌరవించకపోవడం శోచనీయం.గుండు శేఖర్ క్షేత్రస్థాయిలో పరిష్కారం రానప్పుడు ఉన్నత న్యాయస్థానమును ఆశ్రయించడం ఒక్కటే మార్గం అని తెలియపరిచినారు.


## ఎమ్మెల్యే భూమా అఖిలప్రియను కలిసిన...
# గవర్నమెంట్ లీడర్ ఏ జి పి కమతం బాలగుర్రెడ్డి


**ఆళ్లగడ్డ మార్చి 25 సూర్య న్యూస్** మండల పరిధిలోని ఎర్రగుంట్ల మేజర్ పంచాయతీ గ్రామానికి చెందిన ఆళ్లగడ్డ సీనియర్ మరియు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులకు ఏజీపీగా



నియమితులైన కమతం బాలగుర్రెడ్డి మంగళవారం ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ భార్గవ్ రామ్ దంపతులను మర్యాదపూర్వకంగా కలిశారు అనంతరం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ భార్గవ్ దంపతులను పూలమాలవేసి పట్టు శాలువలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా గవర్నమెంట్ లీడర్ కమతం బాలగుర్ రెడ్డి మాట్లాడుతూ నామీద ఎంతో నమ్మకంతో ఏజీపీగా నియమించినందుకు తాలూక ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు అందుబాటులో ఉండి న్యాయస్థాన పరిధిలోని పేద ప్రజలకు కార్యకర్తలకు అందుబాటులో ఉండే పోటీ పరిధిలో సలహాలు సూచనలు ఉచితంగా ఇస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు ఎర్రగుంట్ల మేజర్ పంచాయతీ గ్రామానికి చెందిన కమతం బాలగుర్ రెడ్డి 20 ఏళ్లుగా న్యాయవాద వృత్తిలో ఉంటూ కీర్తిశేషులు క్రమతం చిన్నగుర్రెడ్డి 1983 నుంచి భూమా కుటుంబానికి పార్టీకి గ్రామ ప్రజలకు ఆయన చేసిన సేవలను మండల ప్రజలకు ప్రత్యేక స్థానం ఉందని తండ్రి బాటలోనే తనయులు నడుస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు ఏజీపీగా కమతం బాల బుర్రెడ్డి నియామకం సందర్భంగా న్యాయవాదులు ప్రముఖులు, అభిమానులు గ్రామ ప్రజలు ప్రముఖులు, చరవాణి నివాసం వద్ద పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేశారు.

## డిఎస్పి వెంకటేశ్వర్లు ను కలిసిన...
# రాష్ట్ర వాల్మీకి సేవాదళ్ అధ్యక్షురాలు మన్నేరు కొండమ్మ





**బుక్కరాయసముద్రం మార్చి 25 సూర్య న్యూస్ :** రాప్తాడు రూరల్ డిఎస్పి వెంకటేశ్వర్లు మరియు బుక్కరాయసముద్రం సీఐ కరుణాకర్ కలిసిన రాష్ట్ర వాల్మీకి సేవాదళ్ అధ్యక్షురాలు మన్నేరు కొండమ్మ పరమేష్ మర్యాదపూర్వకంగా కలసి శాలువా కప్పి పుష్పగుచ్చం ఇవ్వడం జరిగింది అనంతరం ప్రాంతంలో విధి నిర్వహణలో రాణిస్తూ శాంతి భద్రతల పరిరక్షణకు పాటుపడాలని వారు ఆకాంక్షించారు.

# వైభవంగా గ్రామదేవత జాతర మహోత్సవం

**ఆలమూరు మార్చి 25 సూర్య న్యూస్:** గ్రామ దేవత జాతర మహోత్సవం బడుగువాని లంకలో ఘనంగా జరిగింది.ఆలమూరు మండలం బడుగువానిలంక గ్రామ దేవత కర్లమ్మ వారి జాతర మహోత్సవం కొత్తూరులో సోమవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. పచ్చని పంట పొలాల్లో కొలువుతీరి ఉండే ఈ అమ్మవారిని ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి గ్రామానికి తీసుకొచ్చి ఈ ఉత్సవాలను నిర్వహిస్తుంటారు. ఆ గ్రామంలోని పాతూరు,కొత్తూరు లలో విడివిడిగా ఈ జాతరను నిర్వహించి అనంతరం ఆలయంలోకి తీసుకెళ్తారు.పాతూరులో బుధవారం జాతర నిర్వహించగా సోమవారం కొత్తూరులో జరిగింది.గరగ నృత్యాలు, డప్పు వాయిద్యాలు,బాణాసంచా కాల్పుల మధ్య తీన్మార్ సందడితోపాటు తెలంగాణా సాంస్కృతిక కార్యక్రమం భక్తులను అలరించింది.ఈ జాతర మహోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా రావులపాలెం సిఐ సి హెచ్ విద్యాసాగర్,స్థానిక ఎస్సై ఎం.అశోక్ లు దగ్గరుండి ఈ జాతర మహోత్సవానికి బందోబస్తు నిర్వహించారు.



## ఇళ్ల పట్టాలు ఇప్పిస్తామంటూ 1,20 కోట్లు తీసుకుని
# మోసం చేశారని ఆందోళన
### అమలాపురం కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టిన రావులపాలెం వాసులు

**రావులపాలెం మార్చి 25 సూర్య న్యూస్ :** ఇళ్ల పట్టాలు ఇస్తామని డబ్బులు తీసుకుని మోసం చేసిన హౌసింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలంటూ అమలాపురం కలెక్టరేట్ వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. రావులపాలెం లోని జగనన్న కాలనీ లో 80 మందికి ఇళ్ల పట్టాలు ఇస్తామని మోసం చేశారని బాధితులు ఆరోపించారు. హౌసింగ్ ఇన్స్పెక్టర్ హరి మురళీకృష్ణ, కుమారులు భరత్, సాయిలు ప్రజల నుండి,1,20 కోట్ల రూపాయలు వసూలు చేసి తీసుకుని మోసం చేశారని కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.

## ర్యాలీ కేశవ స్వామి ఆలయంలో
# దీక్ష మాలధారణ చేపట్టిన భక్తులు
### మాలధారణ స్వాములకు ఉచితంగా వస్త్రాలు పంపిణీ చేసిన ఆలయ ఈవో




**ఆత్రేయపురం మార్చి 25 సూర్య న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం ముందు పురుషరూపం వెనకాల స్త్రీ రూపం కలిగిన స్వయంభుగా వెలసిన, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ



జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలీ శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయంలో ఆ స్వామి భక్తులు కేశవ దీక్ష మాల ధారణ చేపట్టారు. ఆల్ ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి కేశవ స్వామి దివ్య కళ్యాణ మహోత్సవాల సందర్భంగా కేశవ దీక్ష మాలాధారణ భక్తులు చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ దీక్షకు కావలసిన వస్త్రాలు స్వామి వారి సన్నిధిలోఉచితంగా ఇచ్చామన్నారు. అలాగే ఈ దీక్షా 02-04-2025 నుండి 13-04-2025 వరకు ఉంటుంది అన్నారు. ఈ దీక్ష మాలధారంలో పదుల సంఖ్యలో భక్తులు దీక్ష చేపట్టారు.

## మచిలీపట్నంలో పర్యటించిన రాష్ట్ర మాదిగ సంక్షేమ సహకార
# ఆర్థిక కార్పొరేషన్ చైర్పర్సన్ శ్రీదేవి

**మచిలీపట్నం మార్చి 25 సూర్య న్యూస్:** రాష్ట్ర మాదిగ సంక్షేమ సహకార ఆర్థిక కార్పొరేషన్ చైర్పర్సన్ ఉండవల్లి శ్రీదేవి మంగళవారం కృష్ణాజిల్లా మచిలీపట్నంలో



పర్యటించారు తొలిసారిగా మచిలీపట్నం రానున్న చైర్పర్సన్ ఉండవల్లి శ్రీదేవికి దళిత సంఘ నాయకులు ఎస్సీ కార్పొరేషన్ అధికారులు ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. మచిలీపట్నం జిల్లా కలెక్టరేట్ లో గల ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయం ప్రాంగణంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావ్ చిత్రపటాలకు పూలమాలేసి నివాళులర్పించారు. అనంతరం ఎస్సీ కార్పొరేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా చేపడుతున్న కార్యక్రమాల వివరాలను తెలుసుకోవడంతోపాటు క్షేత్రస్థాయిలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అందించిన యూనిట్లను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ షాహిద్ బాబు లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కోల్డ్ స్టోరేజీ దగ్ధం దురదృష్టకరం
### జనసేన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఉదయభాను

**ఎన్టీఆర్ బ్యూరో మార్చి25 సూర్య న్యూస్** జగ్గయ్యపేటలోని తొర్రగుంటపాలెంలో సాయి తిరుమల కోల్డ్ స్టోరేజీ షార్ట్ సర్క్యూట్ తో అగ్నిప్రమాదానికి గురికావడం దురదృష్టకరమని



జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన కోల్డ్ స్టోరేజీని సందర్శించి ప్రమాద దృశ్యాలను పరిశీలించారు. ఏపీ ఫైర్ డైరెక్టర్ జనరల్ (డీజీ) మాదిరెడ్డి ప్రతాప్, నందిగామ ఆర్డీవో బాలకృష్ణతో మాట్లాడి అగ్నిప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఉదయభాను మాట్లాడుతూ కోల్డ్ స్టోరేజీ అగ్నిప్రమాదానికి గురికావడం దురదృష్టకరమన్నారు.ఈ గోడౌన్ లో ఏడాది నుంచి దాదాపు 400 మంది రైతులు మిర్చి, అపరాలు ( పప్పు ధాన్యాలు)ను నిల్వ ఉంచారని చెప్పారు. ఈ ప్రమాదంతో సుమరు రూ. 20 కోట్ల నష్టం వాటిల్లినట్లు తెలిపారు. రైతులు అధైర్యపడొద్దని ఉదయభాను భరోసా ఇచ్చారు. నష్టపోయిన ప్రతి రైతును ఆదుకోవాలని జనసేన పార్టీ తరఫున ప్రభుత్వాన్ని కోరతామని ఆయన తెలిపారు. అలాగే కోల్డ్ స్టోరేజీ యాజమాన్యం కూడా రైతులకు న్యాయం చేయాలని అన్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలో ఎన్నడూ ఇలాంటి అగ్నిప్రమాద ఘటనలు సంభవించలేదని ఉదయభాను అన్నారు.

## అసంపూర్తి పనులను పూర్తి చేసి
# త్వరలో ప్రారంభిస్తాం
### ఆర్టీసీ బస్టాండ్ ని పరిశీలించిన ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి



**వేంపల్లె మార్చి 25సూర్య న్యూస్:** పదిశాతం మేర అసంపూర్తిగా ఉన్న ఆర్టీసీ బస్టాండ్ పనులను పూర్తి చేసి త్వరలో ప్రారంభిస్తామని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆర్టీసీ అధికారులతో కలిసి వేంపల్లెలోని బస్టాండ్ ని ఎమ్మెల్సీ పరిశీలించారు. అలాగే ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా ఆర్టీసీ బస్సులు తాత్కాలికంగా బస్టాండ్ లోపలికి వెళ్లేందుకు మరమ్మతు పనులను ఆయన దగ్గరుండి చేయించారు. దీంతో అక్కడ ఉన్న ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం బస్టాండ్ ప్రారంభానికి సిద్ధం చేయాలని సంబంధిత ఉన్నతాధికారులకు ఫోన్ ద్వారా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జివి రమణ, సుబ్బారెడ్డి, జిల్లా కార్యదర్శి మైసూర రెడ్డి కృష్ణారెడ్డి, పోతిరెడ్డి శివ, భానుకిరణ్, మహేష్, ప్రకాష్, జనసేన నేత రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కోరిన కోర్కెలు తీరడంతో వాడపల్లి వెంకన్నను...
# దర్శించుకున్న సినీ నటుడు చంద్రకాంత్







**ఆత్రేయపురం మార్చి 25 సూర్య న్యూస్ :** కోరిన కోర్కెలు తీర్చే కలియుగ దైవముగా పిలవబడుతున్న కోనసీమ తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని వారి మొక్కును చెల్లించుకుంటున్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లి వెంకటేశ్వర స్వామి ని మంగళవారం సినీ నటుడు చంద్రకాంత్ దర్శించుకుని వారి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర స్వామి మహిమ గురించి వెంకటేశ్వర స్వామి మహిమ గురించి టీవీ, పేపర్ల వార్తల్లో, వినడమే తప్ప స్వయంగా చూసామని, అనుకున్న రీతిలోనే ఆయన మొక్కుకుని మంచి శుభకార్యం జరగాలని కోరుకున్నానని ఆయన తెలిపారు. కోరుకున్న కొద్ది రోజుల్లోనే అనుకున్న విధంగా కోరిక నెరవేరడంతో హైదరాబాద్ నుండి ప్రత్యేకంగా స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చానని తెలిపారు. ఇలాంటి మహిమగల స్వామిని ఎంతో నమ్మకంతో ప్రతి ఒక్కరు దర్శించుకుని వారి బాధల నుంచి విముక్తి చెందాలని మనసు పూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు వెంకటేశ్వర స్వామి చిత్రపటం ఇచ్చి ఆయనను సత్కరించారు.

### దొల్లుడు పుచ్చకాయ లాగా పార్టీలు మారే సంస్కృతం

## మాది కాదు వీరి చలపతిరావు

**కొడవలూరు మార్చి 25 సూర్య న్యూస్ :** కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అసెంబ్లీ సాక్షిగా అబద్ధాలు మాట్లాడడం ఎంతవరకు సమంజసమని, వైసిపి జిల్లా



అధికార ప్రతినిధి వీరి చలపతిరావు ప్రశ్నించారు. కొడవలూరు మండలం రాజు పాలెంలో అయిన మీడియాతో మాట్లాడారు. కమిషన్ల కోసం షుగర్ ఫ్యాక్టరీ బకాయిలు నిలిపివేశారని మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి పై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ప్రజాక్షేత్రంలో ఒక్కసారి కూడా గెలవలేని వంశీ కృష్ణారెడ్డి మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి పై విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. దొల్లుడు పుచ్చకాయలు లాగా పార్టీలు మారే సంస్కృతి తమకు లేదన్నారు. పదవులు మీరు ఎవరికి కట్టబెట్టుకున్న గత ప్రభుత్వంలో తీసుకువచ్చిన ఎస్సీ రిజర్వేషన్ ను తొలగించవద్దని డిమాండ్ చేశారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిని ముసుగు తీసి బయటకు రమ్మంటావా ఎక్కడికి రావాలో చెప్పు వస్తాం అంటూ సవాల్ విసిరారు. నువ్వు చేసిన అక్రమాలన్నీ మీ టిడిపి నాయకులే బయట పెడుతున్నారని చెప్పారు. అధికారం ఎక్కడ ఉంటే అక్కడికి వెళ్లే మీరా విమర్శలు చేసేది అంటూ మండిపడ్డారు. అధికారం ఉన్నా లేకున్నా వైసిపి నే నమ్ముకున్నామని స్పష్టం చేశారు.

## శ్రీశైల మల్లన్నా శరణు శరణు!

### చీర,సారె తో ఇంటి ఆడపడుచు చెంతకు వస్తున్న కన్నడిగులు

### పాతాళ గంగ లో పుణ్య స్థానాలు ఆచరిస్తున్న భక్తులు.

శ్రీశైలం(దేవస్థానం) మార్చి 25 సూర్య న్యూస్ శ్రీశైల పుణ్యక్షేత్రంలో ఉన్న తమ ఇంటి ఆడపడుచు అయిన భ్రమరాంబికా దేవికి పుట్టింటి నుంచి సారె,పసుపు, కుంకుమ,





గాజులు, వస్త్రాలు సమర్పించి మొక్కులు చెల్లించుకునేందుకు భక్తి శ్రద్ధలతో లక్షలాదిగా కన్నడ భక్తులు శ్రీశైలానికి కాలినడక న వస్తున్నారు. కన్నడ భక్తులు భుజా న కావడితో శరణు ఘోషతో నల్లమల దారులన్నీ మారుమోగు తున్నాయి. శ్రీశైలంలో వెలసిన ఇంటి ఆడపడుచు చూసి తరించడానికి మండుతున్న ఎండను సైతం లెక్కచేయకుండా కొన్ని కిలో మీటర్ల నుండి శ్రీశైలం చేరుకునేందుకు అధిక సంఖ్యలో కాలినడక మార్గంలో రావడం వీరి ఆచారం ఎప్పటి నుండో వస్తున్నా కొనసాగుతున్న సంప్రదాయం. నడక మార్గంలో కన్నడీలకు స్వచ్ఛంద సేవా సంస్థలు మంచినీరు, అన్నదానం ఏర్పాటు చేశారు. నడక ప్రయాణం లో వృద్ధులు, చిన్న పిల్లలు, యువకులు అనే తేడా లేకుండా భీముని కొలను, కైలాస ద్వారం వరకు కన్నడ భక్తులు బారులు తీరారు. శ్రీశైలం వెళ్ళి ఆడపడుచును ఎప్పుడెప్పుడు చూడాలని తపనతో కాలి నడక సాగిస్తున్నారు.అలాగే దేవస్థానమును ఏర్పాటు చేసిన పలు ప్రదేశాల్లో సెద తీర్చుకుంటూ ఆడపడుచు చెంతకు చేరుకుంటున్నారు.మల్లన్నను ఇంటి అల్లుడుగా భావిస్తూ భక్తి పారవశ్యము తో నల్లమలగిరిలు శివనామంతో మారు మోగుతున్నాయి. వెంకటాపురంలో వాహనాలు నిలిపివేసి దాదాపు 42 కిలోమీటర్ల శ్రీశైలం చేరుకుని మొక్కులు తీర్చుకుంటారు. శ్రీశైలం చేరుకున్న కన్నడ భక్తులు ఏకువ జామునే పాతాళగంగా చేరుకొని పుణ్య స్థానాలు ఆచరించి భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలను నిర్వహించుకుంటున్నారు. అనంతరం స్వామి అమ్మ వార్ల దర్శనము కొరకు క్యూలైన్లు, కంపార్ట్మెంటులో వేచి ఉంటున్నారు.

## ట్రాఫిక్ ప్రజలలో అవగాహన

### కల్పించడంతోపాటు అందరూ హెల్మెట్ వాడే విధముగా అవగాహన కల్పిస్తున్నాం

### మచిలీపట్నం ట్రాఫిక్ సిఐ శివకుమార్ ఎస్సై మధుసూదన్ రావు

**కృష్ణా/బ్యూరో మచిలీపట్నం మార్చి 25 సూర్య న్యూస్:** ద్విచక్ర వాహనదారులలో ట్రాఫిక్ పై అవగాహన పెంపొందించే కార్యక్రమం కొనసాగుతుందని నిరంతరం ప్రజలలో



ట్రాఫిక్ పై అవగాహన కల్పించే చర్య తీసుకున్నట్లు మచిలీపట్నం ట్రాఫిక్ సిఐ ఏపీ శివకుమార్ ఎస్సై మధుసూదన్ రావు తెలిపారు మంగళవారం మచిలీ పట్నం కోనేరు సెంటర్లో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా వాహనదారులను ద్విచక్ర వాహనదారులనుసమావేశపరిచి ట్రాఫిక్ పై అవగాహన కల్పించారు.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని అలా నిబంధనలను పాటించని వారిపై చర్య తీసుకోవడం జరుగుతుందన్నారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని హెల్మెట్ వాడక పోవడం వలనే అనేకమంది ప్రమాదాలలో మృత్యువాత పడుతున్నారని తెలిపారు. హెల్మెట్ వాడకం వలన ప్రాణ రక్షణ కలుగుతుందని అందువలన అందరూ హెల్మెట్ వినియోగించాలని సూచించారు. అతివేగం ప్రమాదకరమని అతివేగంగా ప్రయాణించటం వలన అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. వాహనదారులు ద్విచక్ర వాహనదారులు అతివేగంగా ప్రయాణించకుండా తగు జాగ్రత్తలు వహిస్తూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని రోడ్డు ప్రమాదాలను నివారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాహనదారులు ద్విచక్ర వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు గుమ్మగట్టలో ప్రజా దర్బార్



**రాయదుర్గం మార్చి 25 సూర్య న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం నేడు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ప్రజా దర్బార్ కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తారు.ఈ కార్యక్రమం ఉదయం 11:00 గం,ల నుండి మధ్యాహ్నం 01:00 గం,ల వరకు జరుగుతుంది. కావున ఈ అవకాశని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు .

# కార్పొరేట్ స్థాయిలో విద్యాబోధన అంగన్వాడీ కేంద్రాలు

### జిల్లా మాతాశిశు సంక్షేమశాఖ పీడీ శాంత కుమారి వెల్లడి

**ఆలమూరు మార్చి 25 సూర్య న్యూస్:** కార్పొరేట్ స్థాయిలో విద్యాబోధన అంగన్వాడీ కేంద్రాలు మారనున్నాయని జిల్లా మాత శిశు సంక్షేమ పిడి శాంతి కుమారి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమూల మార్పులను తీసుకురావడం ద్వారా చిన్నారులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించి అభ్యాసన కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశేష కృషి చేస్తున్నాయని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.శాంతి కుమారి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అలమూరు మండలంలోని జొన్నాడ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోషణ్ బి- పడాయి బి అనే పథకం పై అంగన్వాడీ కార్యకర్తలకు ఇచ్చే మూడు రోజుల శిక్షణ మంగళవారం ప్రారంభమైంది. కొత్తపేట ఐసీడీఎస్ సీడీపీఓ అధికారి గజలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈశిక్షణా తరగతులకు పీడీ శాంతి కుమారి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా పారదర్శకమైన రీతిలో అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయని




వివరించారు. అంగన్వాడీ కేంద్రాలను అభ్యాసన కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు అంగన్వాడీ టీచర్లకు పూర్తిస్థాయిలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. అంగన్వాడీ చిన్నారుల్లో నవచైతన్య తీసుకురావడంతో పాటు చదువుపై పూర్తి దృష్టి కేంద్రీకరించడం, సంపూర్ణ ఆరోగ్యానికి తీసుకోవలసిన ఆహారం, జాగ్రత్తల తదితర వాటిపై శిక్షణ ఇవ్వడం ఈకార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. అందులో భాగంగానే కార్పొరేట్ స్థాయి విద్యను బోధించేలా అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ శిక్షణా తరగతులను అంగన్వాడీ కార్యకర్తలంతా సద్వినియోగం చేసుకుని అవగాహన కల్పించుకోవాలని ఆమె సూచించారు. కొత్తపేట ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిణి గజలక్ష్మి మాట్లాడుతూ చిన్నారులకు విద్యను ఏ విధంగా బోధించాలన్న దానిపై పూర్తి అవగాహన కలిగి ఉంటేనే తద్వారా వారికి సులువైన మార్గంలో విద్యను బోధించేందుకు వీలు కలుగుతుందన్నారు. ఈశిక్షణలో అవగాహన చేసుకున్న అంశాలు ఆధారంగా చిన్నారులకు నాణ్యమైన విద్య ను అందించాలని ఆమె పేర్కొన్నారు. ఐసీడీఎస్ సూపర్వైజర్లు టీఎన్వీ నాగలక్ష్మి, వై అరుంధతి, ఎస్ కె. ఫాతిమా, వై.హిమశ్రీ పాల్గొన్నారు.

### పఠనాసక్తి చిన్నారుల్లో పెంచడానికి...

## కథలు దోహదం

**ఆలమూరు మార్చి 25 సూర్య న్యూస్:** నైతిక విలువలు, పఠనాసక్తి పెంపొందించడానికి కథలు ఎంతగానో దోహదం చేస్తాయని పలువురు వ్యాఖ్యానించారు. బాల మందిరం,



గోదావరి బాలోత్సవం నేతృత్వంలో జరిగిన బాలల కథల పోటీల్లో విజేతలుగా నిలిచిన 80 ఉత్తమ కథలతో కూడిన గోదావరి బాలల కథలు పుస్తకాన్ని మంగళవారం చింతలూరు శ్రీనూకాంబికా అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఆర్డీవో పి.శ్రీకర్, ఎంపీడీవో రాజు, ఎమ్మార్వో కె.జె ప్రకాష్ బాబు, ఎంఈఓ భమిడిపాటి అప్పాజీ, ఎస్సై అశోక్ తదితర అతిరథ మహారథుల సమక్షంలో ఆవిష్కరించారు. చిన్నారుల కోసం చిన్నారులే రాసిన కథలు పుస్తకంగా రావడం అభినందనీయమన్నారు. రచనాసక్తిని ప్రోత్సహించడానికి బాల మందిరం చేస్తున్న కృషిని ఈ సందర్భంగా పలువురు ప్రశంసించారు. కార్యక్రమంలో బాల మందిరం వ్యవస్థాపక అధ్యక్షులు కృష్ణ శ్రీ, ఈవో ఉండవల్లి వీర్రాజు చౌదరి, ఆర్డబ్ల్యూఎస్ జేఈ ఎస్ రవికుమార్, మండపేట ఫైర్ ఇన్స్పెక్టర్ ఏ హనుమంతరావు, ఏ పద్మ, చింతలూరు తెలుగుదేశం నాయకులు వైట్ల శేషుబాబు, గన్ని చిన్నబ్బు, ఉపాధ్యాయులు వుడతా వెంకటేశ్వరరావు,వాసా దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుగులేని విజయాల్ని అందుకుంటున్న ఇంపల్స్

### నవోదయ ఫలితాలలో- అర్బన్-జనరల్ కోటాలో మెరిసిన ఇంపల్స్ స్కూల్



**చౌడేపల్లి మార్చి25 సూర్య న్యూస్:** 2025- 26 సంవత్సరానికి సంబంధించి విడుదలైన నవోదయ ఫలితాలలో అర్బన్ జనరల్ కేటగిరీకి సంబంధించి ఇంపల్స్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ,పుంగనూరు విద్యార్థులు విజయం సాధించారు. ఇందులో మొదటి స్థానాన్ని పొం దిన వై.దీక్షికను ఇంప ల్స్ స్కూల్ ఆఫ్ ఎక్సెన్స్ ప్రిన్సిపాల్ సంతోష్ మన్నార్ మరియు స్టాప్ అభినందించారు. పుంగ నూరులో అర్బన్ కేటగిరిలో సీటు పొందటం చాలా కష్టమైన విషయం అయినప్పటికీ మేము ఇచ్చిన తర్ఫీదు వల్ల పిల్లలు అర్థమెటిక్ రీజనింగ్ మరియు ఇంగ్లీష్ సబ్జెక్టులను అలవోకగా అర్థం చేసుకుని పరీక్షలను సులభంగా రాసే విధంగా తయారు చేస్తామని వారు తెలియజేశారు. అదేవిధంగా 2025 జే.ఈ.ఈ మెయిన్స్ లో ఫిబ్రవరి నెలలో విడుదలైన ఫలితాలలో కూడా ఇంపల్ స్కూల్ విద్యార్థులు కె.దినేష్ రెడ్డి మరియు వై.భార్గవ్ రెడ్డి , వై. సాయి హర్షిని 98శాతం తెచ్చుకుని ఐఐటి జేఈఈ లో తమ సత్తా చాటారని వారు తెలిపారు.

### అంగన్వాడి మహిళలకు...

## పోషణ్ బి పదాయి బి శిక్షణ

### జ్యోతిని వెలిగించిన ఐసీడీఎస్ సూపర్వైజర్ తోట కవిత

**మహానంది మార్చి 25 సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని తిమ్మాపురం గ్రామంలోని జడ్పీ పాఠశాలలో అంగన్వాడీ కార్యకర్తలకు పోషణ్ భీ పడాయి భీ శిక్షణ కార్యక్రమం





మంగళవారం నిర్వహించారు. ముందుగా పాఠశాల హెడ్మాస్టర్ శ్రీకాంత్, ఐసిడిఎస్ సూపర్వైజర్ తోట కవిత జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత మాట్లాడుతూ ఈనెల 25 నుంచి 27వరకు మూడు రోజులపాటు అంగన్వాడీ కార్యకర్తలకు పోషణ్ భీ పడాయి భీ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, అంగన్వాడి కేంద్రంలోని పిల్లలకు విద్య, ఆరోగ్యం ప్రాముఖ్యత, అభివృద్ధికి తగిన బోధనా పద్ధతులు, అంగన్వాడీ కేంద్రాల్లో చేయాల్సిన కార్యక్రమాలపై, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. అప్పుడే పుట్టిన పిల్లలను మూడు సంవత్సరాల పిల్లలకు, నవచేతన కార్యక్రమం ద్వారా, తల్లులకు వారి పోషణ గురించి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. మూడు సంవత్సరాల నుంచి ఆరు సంవత్సరాల పిల్లలకు, ఆదార్ శీలా కార్యక్రమం ద్వారా, వారి సమగ్రత అభివృద్ధి కోసం, ఆట పాటలతో కూడిన విద్య, పోషణ బాల్య రంభ సంరక్షణ తదితర విషయాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు లక్ష్మీనారాయణమ్మ, సావిత్రి, జ్యోతి ఉషారాణి, షాహిన్, మహేశ్వరి, కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మా అరకు కాఫీ భలే రుచి: ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**నంద్యాల టౌన్ మార్చి 25 సూర్య న్యూస్** మా అరకు కాఫీ భలే రుచి, వాసన, చిక్కధనమని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరిఅన్నారు.మంగళవారం భారత పార్లమెంట్ భవనం ఆవరణలో ఏర్పాటు చేసిన అరకు కాఫీ స్టాల్స్‌ను నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తోటి టీడీపీ ఎంపీ లతో కలిసి సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అరకు ప్రాంతానికి ప్రత్యేకమైన ఈ కాఫీ అద్భుతమైన రంగు, రుచి, చిక్కదనతో పాటు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిందని, ఆంధ్రప్రదేశ్ కు చెందిన ఆదివాసీ







రైతుల కృషితో తయారైన ఈ కాఫీ గింజలు దేశ, ప్రపంచం వ్యాప్తంగా మరింత ప్రాచుర్యం పొందాలని ఆకాంక్షిస్తున్నట్లు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆశాభావం వ్యక్తం చేశారు.

# సూర్య వెలుగు కథనానికి విశేష స్పందన

### తాత్కాలిక ఉపశమనం మాత్రమే -శాశ్వతం ఎప్పుడు..?

### నేలను తాకుతున్న విద్యుత్ వైర్లు పైకిలాగారు...శాశ్వత పరిష్కారం చూపరా..?

**చౌడేపల్లి మార్చి 25 సూర్య న్యూస్:** అనునిత్యం విద్యుత్ షాక్ వలన ఎందరి ప్రాణాలు హరించుకు పోతున్నాయో మనం



టీవి ల్లోనూ,పత్రికల్లోనూ చూస్తున్నాము.ఐతే ఇంతజరుతున్ననూ విద్యుత్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న తీరుతెన్నలు చూస్తుంటే ఆశ్చర్యం వేస్తుంది.మండల కేంద్రం సమీపం లో బోయకొండ రోడ్డు లో వై.యస్సార్ కాలనీ సమీపం లో విద్యుత్ వైర్లు నేలను తాకుతున్నాయి.అంతే కాకుండా విద్యుత్ వైర్లను కొయ్యిలను నాటి వాటికి కట్టి ఉంచడం విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం తెలుస్తుంది.కేబుల్ వేసేటప్పుడు 30 మీటర్లు దాటితే ఖచ్చితంగా విద్యుత్ స్థంభం వేయాలనే నిబంధనలు ఉన్నా చౌడేపల్లి మండలం లో అటువంటి నిబంధనలు అధికారులు



పాటించడం లేదు.కనీసం 60-70 మీటర్ల కేబుల్ వైర్లును 11కేవి విద్యుత్ స్థంబానికి కట్టి మధ్యలో కొయ్యిలు నాటి వాటికి విద్యుత్ వైర్లు అమర్చడం జరిగింది.అక్కడ బీడు ప్రాంతం కాబట్టి పశువులు మేతకు వెళ్తుంటాయి.అప్పుడు ఏదైనా ప్రమాదం సంభవిస్తే తర్వాత స్పందిస్తారా? కేబుల్ వైర్లు వేసేటప్పుడు నిబందనలు అమలు చేశారా? ఈ విషయం పై అధికారులను చరవాణి లో సంప్రదించగా అందుబాటులో లేరు.ఈ విషయం సూర్య వెలుగు జాతీయ తెలుగు దినపత్రిక లో వచ్చిన విషయం తెలిసినదే.దీనిపై స్పందించిన విద్యుత్ అధికారులు తాత్కాలిక ఉపశమనం



నేలను తాకుతున్న విద్యుత్ వైర్లు..!

ప్రమాదం జరిగితే స్పందిస్తారా..?

కొయ్యిలే విద్యుత్ స్థంబాలు..తేటతెల్లమైన అధికారుల నిర్లక్ష్యం

చౌడేపల్లి మార్చి 24సూర్య న్యూస్ : అనునిత్యం విద్యుత్ షాక్ వలన ఎందరి ప్రాణాలు హరించుకు పోతున్నాయో మనం టీవి ల్లోనూ,పత్రికల్లోనూ చూస్తున్నాము.ఐతే ఇంతజరుతున్ననూ విద్యుత్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న తీరుతెన్నలు చూస్తుంటే ఆశ్చర్యం వేస్తుంది.మండల కేంద్రం సమీపం లో బోయకొండ రోడ్డు లో వై.యస్సార్ కాలనీ సమీపం లో విద్యుత్ వైర్లు నేలను తాకుతున్నాయి.అంతే కాకుండా విద్యుత్ వైర్లను కొయ్యిలను నాటి వాటికి కట్టి ఉంచడం విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం తెలుస్తుంది.కేబుల్ వేసేటప్పుడు 30 మీటర్లు దాటితే ఖచ్చితంగా విద్యుత్ స్థంభం వేయాలనే నిబంధనలు ఉన్నా చౌడేపల్లి మండలం లో అటువంటి నిబంధనలు అధికారులు పాటించడం లేదు.కనీసం 60-70 మీటర్ల కేబుల్ వైర్లును 11కేవి విద్యుత్ స్థంబానికి కట్టి మధ్యలో కొయ్యిలు నాటి వాటికి విద్యుత్ వైర్లు అమర్చడం జరిగింది.అక్కడ బీడు ప్రాంతం కాబట్టి పశువులు మేతకు వెళ్తుంటాయి.అప్పుడు ఏదైనా ప్రమాదం సంభవిస్తే తర్వాత స్పందిస్తారా? కేబుల్ వైర్లు వేసేటప్పుడు నిబందనలు అమలు చేశారా? ఈ విషయం పై అధికారులను చరవాణి లో సంప్రదించగా అందుబాటులో లేరు.

చూపడం జరిగింది.ఐతే శాశ్వత ఉపశమనం చూపే విధముగా అధికారులు చర్యలు తీసుకోవాల్సిఉంది.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# భూసమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టండి

**రెవెన్యూ అధికారులకు కాలవ సూచన**

**రాయదుర్గం మార్చి 25 సూర్య న్యూస్ :** నియోజకవర్గంలో వందలాది మంది రైతులు వారి భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని కోరుకుంటున్నట్లు



ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం ఉదయం స్థానిక ఆర్%డ%బి అతిధి గృహంలో రెవెన్యూ అధికారులతో సమీక్షా నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చిన తరువాత రైతుల్లో పాలనా యంత్రాంగంపై నమ్మకం పెరిగిందని 'కాలవ ' పేర్కొన్నారు. అందువల్లనే ఎన్నో ఏళ్లుగా నానుతున్న భూవివాదలు ఇప్పుడు పరిష్కారం కావాలని వారు కోరుకుంటున్నారన్నారు. ఇటీవల జిల్లా కలెక్టరు ఆధ్వర్యంలో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలపై సత్వరం చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రజా దర్బార్ పేరుతో తాను నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో అందిన ఫిర్యాదులపై చర్యల నివేదికలను తనకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఇక నుంచి ప్రతి బుధవారం వివిధ మ%శీ%డలాల్లో ఉదయం ప్రజల నుండి మధ్యాహ్నం తమ పార్టీ కార్యకర్తల నుంచి అర్జీలు స్వీకరిస్తామన్నారు. ఎంతో నమ్మకంతో తమ వద్ద సమస్యలు చెప్పుకునే ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టడానికి ప్రతి అధికారి కృషి చేయాలన్నారు. మండల, డివిజన్ స్థాయిలో పరిష్కారమయ్యే వాటిపై సాధ్యమైనంత త్వరగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన వారికి పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వాలన్నారు. ప్రతి గ్రామం, వార్డుల్లో ఇళ్ల స్థలాలు లేని పేదలకు స్థలాల కేటాయింపు కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు.అలాగే ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్న వారిలో అర్హులకు పట్టాలు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఫిర్యాదుల్లో 70 శాతం రెవెన్యూ సంబంధిత సమస్యలే ఉంటున్నాయని, వాటని పరిష్కారించాలని కోరారు.ఈ సమావేశంలో కళ్యాణదుర్గం ఆర్.డి.ఓ వసంత బాబు, తహసిల్దార్లు నాగరాజు, మునివేలు, శ్రీనివాసులు వివిధ మండలాల డిప్యూటీ తహసీల్దార్లు పాల్గొన్నారు. వీరితో పాటు మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి, డీ.ఇ. రవి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిఆర్ ముసుగులో అక్రమ నిర్మాణం..!

**286 సచివాలయంలో అనాధికారిక నిర్మాణం..!**

**విశాఖపట్నం/మురళినగర్ 25 సూర్య న్యూస్ :** జీవీఎంసీ,జోన్5,51వ వార్డు సచివాలయం సంఖ్య 286 బిపి నెంబర్, స్టిల్ టు జి ప్లస్ టు 1086/0110/బీ/జడ్5/2024 తో ప్లాన్ అప్లోడ్ చేయించుకుని స్టిల్ టు జి ప్లస్ త్రీ నిర్మాణాన్ని




కొనసాగించారు. మాధవధార మురళి నగర్ నిబంధనలకు విరుద్ధంగా అనధికారక నిర్మాణం జరిగింది టీడీఆర్ ఉంది అంటూ అదనపంతస్తుకు పాల్పడ్డారు సదరు బిల్డర్ కాలం చెల్లిన తఋకు టిడిఆర్ కోర్టులో కేసులు కొనసాగుతున్న తఋకు టిడిఆర్లు ఉన్నాయి అంటూ అక్రమ నిర్మాణాలు పాల్పడుతున్నారు,సదర బిల్డర్ ప్లాన్ అప్లోడ్ చేసుకున్నది 2024లో అప్పటికే తనకు టీడీఆర్ విషయం కోర్టులో ఉంది అయినప్పటికీ తఋకు టిడిఆర్ విషయాన్ని ఉంది అంటూ ఎలా చెబుతారు కాబట్టి ఇది కచ్చితంగా ప్రజలను మభ్యపెట్టడానికి తప్ప మరొకటి కాదు టిడిఆర్ ముసుగులు అనాధికారిక నిర్మాణాలు జరుగుతున్నాయి వీటిని కొనసాగించేందుకు టౌన్ ప్లానింగ్ ఏసిపి టిపిఓ ప్లానింగ్ సెక్రటరీ సహకరిస్తున్నారు. జీవీఎంసీ కమిషనర్ ఇటువంటి అనాధికారికా నిర్మాణాలపై దృష్టి ఎందుకు సాధించట్లేదు ఫిర్యాదు వచ్చేటప్పటికీ సిబ్బంది ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు ఉద్యోగ విధి విధానంలో చర్యలు తీసుకోవడం అంతంపై స్వస్తత లేదా బాధ్యతారాహిత్యమైన ఉద్యోగులను ప్లానింగ్ అధికారులు మాత్రం చూస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు ఇప్పటికైనా జీవీఎంసీ కమిషనర్ మాధవధార 51 వ వార్డు సచివాలయం నెంబర్ 286 లో జరుగుతున్న అనాధికారిక నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని సహకరించిన అధికారులపై శాఖ పరమాణులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కమిషనర్ డిమాండ్ చేస్తున్నారు.

# శ్రీగిరిలో 27 నుంచి ఉగాది ఉత్సవాలు

**శ్రీశైలానికి భారీగా చేరుకుంటున్న కన్నడ భక్తులు**

**భక్తులకు విస్తృత ఏర్పాట్లు చేపట్టిన దేవస్థానం**

(శ్రీశైలం(దేవస్థానం) మార్చి 25 సూర్య న్యూస్: శ్రీశైల మహాక్షేత్రంలో ఈనెల 27వ తేదీ నుంచి ఉగాది మహోత్సవాలు జరుగనున్నాయి. ఐదు రోజుల పాటు నిర్వహించే



ఉత్సవాల్లో పాల్గొనేందుకు కన్నడిగులు వేలాది మంది తరలివస్తున్నారు. ఈనెల 31వ తేదీ వరకు జరిగే మహోత్సవాల్లో ప్రతిరోజు స్వామి అమ్మవార్లకు విశేష వాహన సేవ నిర్వహిస్తారు. అలాగే కన్నుల పండువగా గ్రామోత్సవం సైతం నిర్వహించనున్నారు. ఉగాది మహోత్సవాల్లో వీరాచార విన్యాసాలు, పంచాంగ శ్రవణం, స్వామి అమ్మవార్లకు రథోత్సవం తదితర కార్యక్రమాలు ప్రధానమైనవి. కన్నడ భక్తుల సౌకర్యార్థం శ్రీశైల దేవస్థానం ఈనెల 17వ తేదీ నుంచి 26వ తేదీ వరకు శ్రీశైలం మల్లికార్జున స్వామి వారి స్పర్శ దర్శనానికి అనుమతించారు. విడతల వారీగా నిర్దిష్ట వేళలలో, 10 రోజులపాటు కన్నడ భక్తులు మల్లన్నను స్పర్శ దర్శనం చేసుకునేందుకు దేవస్థానం అధికారులు ఏర్పాట్లు చేశారు.మహోత్సవాలను పురస్కరించుకుని కన్నడిగుల సౌకర్యార్థం, శ్రీశైల దేవస్థానం విస్తృత ఏర్పాట్లు చేసింది. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భక్తులకు కల్పించిన సౌకర్యాలను యథావిధిగా ఉగాది మహోత్సవాలకు అమలు చేస్తోంది. భక్తులకు ఉచిత, శీఘ్ర, అతి శీఘ్ర దర్శనంతో పాటు మల్లన్న స్పర్శ రూ.500 టికెట్ కౌంటర్ సైతం ఏర్పాటు చేసింది. భక్తులకు సౌకర్యవంతమైన స్వామి అమ్మవార్ల దర్శనం కల్పించేందుకు ఏర్పాట్లు చేశామని ఈఓ శ్రీనివాసరావు తెలిపారు.

# ఏప్రిల్ మొదటి వారంలో వివిధ పథకాలు ప్రకటిస్తాం

**మాదిగ కార్పొరేషన్ చైర్పర్సన్ ఉండవల్లి శ్రీదేవి**

**కృష్ణా/బ్యూరో మచిలీపట్నం మార్చి 25 సూర్య న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఎస్. సీ.ల సంక్షేమం కోసం ఎస్.సి. సబ్ ప్లాన్ నిధులు 341 కోట్ల రూపాయల బడ్జెట్ ను కేటాయించిందని, వచ్చే ఏప్రిల్ మాసం మొదటి వారంలో వివిధ పథకాలు ప్రకటిస్తామని రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ చైర్పర్సన్ ఉండవల్లి శ్రీదేవి వెల్లడించారు.మంగళవారం మధ్యాహ్నం వారు తొలిసారిగా మచిలీపట్నం ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంకు చేరుకోగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ షాహిద్ బాబు వారి కార్యాలయపు సిబ్బంది, ఎస్.సి. సంఘాల నాయకులు ఘనంగా స్వాగతం పలికి మర్యాదపూర్వకంగా పూల మొక్క లు అందజేసి శాలువలతో సన్మానించారు.తొలుత చైర్పర్సన్ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జోహార్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావు అంటూ నినాదాలు చేశారు. అనంతరం చైర్ పర్సన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కార్యాలయం సిబ్బందితో సమావేశమై ఎస్సీ కార్పొరేషన్ కార్యకలాపాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.తదనంతరం చైర్పర్సన్ మీడియా ప్రతి నిధులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ కులాల సంక్షేమం కోసం ముఖ్యంగా విద్య, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అనేక పథకాలను అమలు చేయనుందన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భావజాలంతో షెడ్యూల్ కులాల వారిని ఆర్థికంగా సామాజికంగా ఎదిగేందుకు అన్ని విధాలా కృషి చేస్తామన్నారు. కృష్ణాజిల్లాలో షాపింగ్ కాంప్లెక్స్ లో ఉన్నతి పథకం భూమి కొనుగోలు పథకం తదితర పథకాల స్థితిగతులను తెలుసుకునేందుకు వచ్చామన్నారు. గత ఐదేళ్లలో ఎస్. సి. సబ్ ప్లాన్ నిధులు ఏమీ లేవని అవి పక్కదారి పట్టి, ఎలాంటి సబ్సిడీ పథకాలు అమలు కాలేదన్నారు.ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఈ ఆర్థిక సంవత్సరంలో 341 కోట్ల రూపాయలను బడ్జెట్ ను కేటాయించిందని, సబ్ ప్లాన్ నిధులు త్వరలో విడుదలవుతాయన్నారు. ఉపాధి పథకం కింద 10 లక్షల రూపాయల లోపు స్విఫ్ట్ లేదా డిసైర్ కార్లను నిరుద్యోగ యువతీ యువకులకు అందజేయాలని ప్రతిపాదించామన్నారు. అలాగే 4 వేల ఆటోలను కూడా మంజూరు






చేస్తామన్నారు. ఇందులో కేంద్ర ప్రభుత్వం 1లక్ష రూపాయలు, రాష్ట్ర ప్రభుత్వం 50 వేల రూపాయలు నేరుగా సబ్సిడీ అందిస్తోందన్నారు. లబ్ధిదారులు కేవలం 15 వేల రూపాయలు చందా కడితే చాలని మిగతా మొత్తం బ్యాంకు రుణంగా అందజేస్తుందన్నారు.గత ఐదేళ్లలో ఎస్సీలు అభివృద్ధి చెందాలంటే ఏ ఒక్క పథకం లేదన్నారు. కార్లు కొనుగోలు చేశాక ఓలా, ర్యాపిడో వంటివాటికి బాడుగకు వినియోగించవచ్చన్నారు. 5 కోట్ల రూపాయలతో ఒక కంపోనెంట్ తెచ్చామని అందులో 5 కంపోనెంట్స్ ఉన్నాయని నిరుద్యోగ యువతీ యువకులకు కార్లను నడపడంలో శిక్షణ ఇప్పించి లైసెన్సులు కూడా వచ్చేలా చేస్తామన్నారు. డిజిటల్ మార్కెటింగ్, పూల అలంకరణ, ఫార్మసిస్టు, 25 లక్షల రూపాయల వ్యయంతో విద్యుత్ వాహనాల చార్జింగ్ పాయింట్లు విజయవాడ, విశాఖపట్నం,తిరుపతి వంటి పట్టణాలలో ఏర్పాటు అయ్యేలా చూస్తామన్నారు. షెడ్యూల్ కులాల వర్గీకరణ ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. వర్గీకరణ కోసం ఆయన ఎంతగానో కృషి చేశారని సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాలను ఏబీసీ కేటగిరీలుగా వర్గీకరించిందన్నారు. ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని 1989లో నుంచి ఉందని ఆ చట్టాన్ని గత ఐదేళ్లలో గత ప్రభుత్వం ఫాస్ట్ ట్రాక్ లో పెట్టి గట్టిగా అమలు చేసి ఉంటే అత్యాచారాలు నిరోధించే అవకాశం ఉండేది అన్నారు.కృష్ణా జిల్లాలోని ఎస్ ఎన్ గొల్లపాలెం లో 2017-18 సంవత్సరంలో భూమి కొనుగోలు పథకం కింద 25 ఎకరాలను సేకరించి 32 మంది లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు.జిల్లాలో ఉన్నతి పథకం కింద 2.10 కోట్ల రూపాయల వ్యయంతో 152 యూనిట్లను మంజూరు చేసినదని అందులో కృష్ణా జిల్లాలో 70 యూనిట్లు, ఎన్టీఆర్ జిల్లాలో 82 యూనిట్లు ఉన్నాయన్నారు. అందులో 50వేల రూపాయలను లబ్ధిదారులకు నేరుగా సబ్సిడీ అందించామన్నారు.జిల్లాలో 26 షాపింగ్ కాంప్లెక్స్ లు ఉన్నాయని, అందులో 130 షాపులు ఉన్నాయని, వాటిలో 74 పనిచేస్తున్నాయని 56 పనిచేయడం లేదని, శిథిలావస్థలో ఉన్న షాపులను పునరుద్ధరించేందుకు 1.50 కోట్ల రూపాయల వ్యయంతో అంచనాలు సిద్ధం చేశారని త్వరలో తగిన చర్యలు తీసుకుంటామన్నారు.2014-19 లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఐదు సంవత్సరాల కాలంలో 7 లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ ఎస్సీల సంక్షేమం కోసం కేటాయించి అందులో 40 వేల కోట్ల రూపాయలను ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు ఇచ్చారన్నారు. గత వైసీపీ ప్రభుత్వం 9.50 లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించి 30 వేల కోట్ల రూపాయల సబ్ ప్లాన్ నిధులు ఇచ్చినట్లే ఇచ్చి పక్కదారి పట్టించారన్నారు.ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ వెంట ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ వాసం మునయ్య, పలువురు షెడ్యూల్ కులాల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# విద్యతోనే జీవితం వికసిస్తుంది

**- సమగ్ర శిక్ష అసిస్టెంట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు**

**హొళగుంద మార్చి 25 సూర్య న్యూస్:** విద్యతోనే జీవితం వికసిస్తుందని కర్నూల్ సమగ్ర శిక్ష అసిస్టెంట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు విద్యార్థిని విద్యార్థులకు సూచించారు .



మంగళవారం స్థానిక అంబేద్కర్ ఎస్ హెచ్ జి. వరలక్ష్మి ఎస్ హెచ్ జి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సీజనల్ హాస్టల్స్ ను ఆకస్మికంగా పరిశీలించారు. సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీకు ప్రభుత్వం ఏ ఒక్క విద్యార్థి విద్య మధ్యలో ఆగిపోకూడదని సదుద్దేశంతో అన్ని సౌకర్యాలు కల్పిస్తుంది,ప్రతి ఒక్కరు అవకాశాలను అందిపుచ్చుకొని ముందుకెళ్లాలన్నారు.ఇక్కడ అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. నాణ్యమైన భోజనాలతోపాటు డీఎడ్ బీఎడ్ఉపాధ్యాయులచే విద్యను అందిస్తున్నారని అన్నారు.మంచిగా చదివి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులపై ఉందని గుర్తు చేశారు. విద్యార్థిని విద్యార్థులకు ఏ లోటు రాకుండా చూసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష సీఎంఓ.శివశంకర్, ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సిహెచ్ నాగరాజు,సిఆర్పీలు తుకారం,రేణుక అటెండర్ మల్లయ్య,సీజనల్ హాస్టల్ ఉపాధ్యాయులు దుర్గయ్య, సోహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# గేటుకు అడ్డంగా కారు..!

**ఇబ్బంది పడిన పాఠశాల విద్యార్థులు**



**చౌడేపల్లి మార్చి25 సూర్య న్యూస్:** మండల కేంద్రం లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి పరీక్షా కేంద్రం గా ఉంది.ఐతే మంగళవారం పదవతరగతి పరీక్షలు లేవు.ఐతే పాఠశాల పనిదినాలు యధావిధిగా ఉదయం పూట పాఠశాల నిర్వహించారు,అలాగే పాఠశాల లో పనుల నిమిత్తం ట్రాక్టర్లు,వస్తుంటాయి.ఎవరో గుర్తుతెలియని వాళ్లు ఉదయం 9 గంటలకు మెయిన్ గేటు ముందుభాగం లో ఏపి 39యుయం1624 నెంబర్ గల కారును పార్కింగ్ చేసి వెళ్ళిపోయారు.ఐతే పాఠశాలలో జరుగుతున్న పనులకు సంబంధించి వచ్చిన వాహనాలు,పాఠశాల వదిలినప్పుడు పిల్లలు చాలా ఇబ్బందులు పడ్డారు.పాఠశాల సిబ్బంది పాఠశాల మెయిన్ గేటు వద్ద ఎటువంటి పార్కింగ్ చేయరాదని,బోర్డు ఏర్పాటు చేస్తే బాగుంటుంది.కావున సంబంధిత అధికారులు వెంటనే స్పందించాల్సిఉందని స్థానికులు కోరుచున్నారు.

### ఏటీసీ నిర్మాణ పనులు పరిశీలించిన

# ఆర్డిడి బి. సీతారాములు


**మణుగూరు మార్చి 25 సూర్య న్యూస్:** ప్రభుత్వ ఐటిఐ లో నిర్మిస్తున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) భవన నిర్మాణ పనులను ఆర్.డి.డి బి.సీతారాములు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ ఏ టి సి భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్మాణంలో సరైన నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. ఏ టి సి నిర్మాణ పనుల విషయాలను గురించి సంబంధిత కాంట్రాక్టర్ అధికారులతో మాట్లాడారు. అన్ని విభాగాలకు సంబంధించి నిర్మాణ పనులు వేదవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ ప్రాంత విద్యార్థులకు ఏటిసి మరింత ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఆధునిక సాంకేతిక విద్యా విధానంతో నైపుణ్యాలను పెంపొందించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఐటిఐ జి.రవి, సూపరింటెండెంట్ టివిఎస్ జ్యోతి రాణి, వీటీవోలు జివి కృష్ణారావు, ఎం శ్రీనివాసరావు, నరసయ్య, వేణుగోపాల్ ఏటీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాఘవరాజు పల్లెలో ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు

**కొలిమిగుండ్ల మార్చి 25సూర్య న్యూస్ :** తిరుమల తిరుపతి దేవస్థానముల హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో కొలిమిగుండ్ల మండలం, రాఘవరాజు పల్లె గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయస్వామి



దేవస్థానం నందు ఐదు రోజుల ధార్మిక కార్యక్రమాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. మంగళవారం నుండి శనివారం వరకు ప్రతిరోజు స్థానిక భజన మండలిచే భజనలు, మూడు రోజులపాటు జయదేవానంద స్వామిచే ధార్మిక ప్రవచనాలు, శుక్రవారం ముక్కోటి దేవతా స్వరూపమైన గోపూజ మరియు సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానముల హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. మొదటి రోజు శ్రీమద్రామాయణ విశిష్టతపై ప్రవచనం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎ.ఎరికెల రెడ్డి, ఎ.ఆదిరెడ్డి, ఎ.నారాయణ రెడ్డి, ఎ.గంగిరెడ్డి, ఎ.సాయి ప్రతాప్ రెడ్డి, బి. రాంబాబు, బి. రఘురామయ్య, బి. దస్తగిరి, ఎస్.శివాంజనేయులు, ఒ.రామసుబ్బయ్య, ఎ. భాస్కర్ రెడ్డి, ఎ. బాల నాగిరెడ్డి, ఎ. వెంకట్రామిరెడ్డి, ఒ.వెంకట సుబ్బయ్య, ఎస్.రామ్ కుమార్, టి.శ్రీనివాసులు, బి.బాల భూషణ్, యం.శ్రీనివాసులు, ఒ.శ్రీనివాసులు, యం.గోపాల్ రెడ్డి, ఎ.జనార్ధన్ రెడ్డిలతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదం జరిగిన కోల్డ్ స్టోరేజిని పరిశీలించిన వైసీపీ నాయకులు

**ఎన్టీఆర్ బ్యూరో మార్చి25 సూర్యన్యూస్ :** జగ్గయ్యపేట పట్టణంలో తొర్రగుంటపాలెం నుండి తిరుమలగిరి రోడ్డులో తిరుమల కోల్డ్ స్టోరేజ్ లో సోమవారం అర్ధరాత్రి అగ్నిప్రమాదం జరిగింది. వైసీపీ జిల్లా రైతు విభాగ అధ్యక్షులు ఏలూరి శివాజీ,పట్టణ పార్టీ అధ్యక్షులు పట్టెం మనోహర్ ఆధ్వర్యంలో సంఘటన స్థలాన్ని,పరిశీలించి అక్కడ మిర్చి రైతులతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు మాట్లాడుతూ ఈ సంఘటన షార్ట్ సర్క్యూట్ ద్వారా జరిగిందా లేదా కావాలనే చేశారా అనేది సరైన దర్యాప్తు చేపట్టి రైతులకు సరైన న్యాయం చేకూర్చాలని అన్నారు. కోల్డ్ స్టోరేజ్ కి సరైన ఎలక్ట్రికల్, ఫైర్ డిపార్ట్మెంట్ ఫిట్నెస్ సర్టిఫికెట్లు ఉన్నాయా లేదా ఉన్నతాధికారులు దర్యాప్తు చేయాలన్నారు.ఈ సంఘటనలో ఎవరైతే నష్టపోయారో ప్రతి ఒక్క రైతుకి సరైన న్యాయం చేయాలని లేని పక్షంలో తాము వారికి అండగా నిలబడి వారి పక్షాన పోరాటం చేస్తామని హెచ్చరించారు..ఈ



కార్యక్రమంలో రాష్ట్ర ఎంపీపీ సంఘాల అధ్యక్షులు మార్నపూడి గాంధీ, జిల్లా అధికార ప్రతినిధి చింతకుంట్ల వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శిలు వేముల మల్లేశ్వరరావు, మాతంగి నాగబాబు, పట్టణ పార్టీ మాజీ అధ్యక్షులు చౌడవరపు జగదీష్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల మహిళా అధ్యక్షురాలు చల్లా సుశీల, అంగన్వాడీ విభాగ అధ్యక్షురాలు దారావత్తు శ్యామల, కన్నమాల శామ్యూల్ లాహోరి బద్దు నాయక్, విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థానం మాజీ డైరెక్టర్ నంబూరి రవి, మాజీ సొసైటీ అధ్యక్షులు గ్రామ పార్టీ అధ్యక్షులు కనగాల రమేష్, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నరసింహారెడ్డి, కార్మిక విభాగ అధ్యక్షులు గంగోలు వినోద్, ప్రచార విభాగ అధ్యక్షులు గోగుల వెంకయ్య, దార్లు మహేష్, బిఎస్ఎన్ఎల్ రామారావు, మోరే దుర్గాప్రసాద్, మారిశెట్టి అనిల్, రైతు విభాగ నాయకులు రైతు సోదరులు తదితరులు పాల్గొన్నారు

సూర్య



## 4వ వార్డులోని సమస్యలను

# పరిష్కరించండి

**డిఎల్పిఓ కు వినతి పత్రం ఇచ్చిన 4వ వార్డు యువకులు**

**హొళగుంద మార్చి 25 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని 4 వార్డులో సమస్యలు ఎక్కడికక్కడ తిష్ట వేసుకుని ఉన్నాయి అని, 4 వ వార్డులో నెలకొన్న సమస్యలను వెంటనే




పరిష్కరించాలని తెదేపా మైనారిటీ సీనియర్ నాయకులు అబ్దుల్ సుబాన్,4 వ వార్డు యువకులు ,తాహేర్,అబూబక్కర్,జాకీర్,మజీద్ తదితరులు డి ఎల్ పి ఓ నూర్జహాన్ కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 4 వ వార్డులోని వీధుల్లో వీధి దీపాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దాదాపు 30 కుటుంబాలు పది సంవత్సరాల క్రితం ఇల్లు నిర్మించుకొని నివసిస్తున్నారని అన్నారు. అధికారులు గత సంవత్సరం స్తంభాలు ఏర్పాటు చేశారు కానీ, ఆ స్తంభాలకు విద్యుత్ కేబుల్ కానీ, వీధి దీపాలు కానీ ఏర్పాటు చేయలేదని అన్నారు. దీనివల్ల రాత్రి సమయంలో వీధులు అంధాకారంగా మారుతున్నాయి అని అన్నారు.సమస్యను అధికారుల దృష్టికి పలుమార్లు విన్నవించిన పట్టించుకోవడంలేదని, ఇప్పటికైనా నాలుగో వార్డు వీధుల్లో వీధి దీపాలు అమర్చాలని డి ఎల్ పి ఓ కు విన్నవించారు. డి ఎల్ పి ఓ నూర్జహాన్ స్పందిస్తూ వెంటనే వీధి దీపాలు ఏర్పాటు చేయాలని సర్పంచ్, పంచాయతీ సెక్రటరీలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 4 వ వార్డు యువకులు పాల్గొన్నారు.

## ఉదయగిరి జిల్లా చేయాలని నేడు జిల్లా సాదన

# సర్వసభ్య సమావేశం

**ఉదయగిరి జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో ఎంపీడీవో కి వినతి పత్రం అందజేత**



**ఉదయగిరి మార్చి 25 సూర్య న్యూస్** నేడు ఉదయగిరి లో జరగనున్న మండల సర్వసభ్య సమావేశంలో ఉదయగిరి జిల్లా చేయాలని తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపాలని ఉదయగిరి జిల్లా సాధన కమిటీ తరపున కమిటీ ప్రధాన కార్యదర్శి షేక్ దస్తగిరి అహ్మద్, కమిటీ ఉపాధ్యక్షులు గాజులపల్లి రామిరెడ్డి, ఉదయగిరి బిట్ వన్ ఎంపీటీసీ సభ్యులు గొల్లపల్లి తిరుపతి, మరియు సభ్యులు కలిసి ఉదయగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారికి మంగళవారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీడీవో సానుకూలంగా స్పందించి, ఎంపీటీసీ సభ్యులు ప్రతిపాదిస్తే ఆమోదిస్తామని, దానిని ప్రభుత్వానికి పంపుతామని తెలియజేశారు.

## జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షలో ఎంపిక

**శ్రీ వివేకానంద హై స్కూల్ విజయ ఢంక**



**యాడికి మార్చి 25 సూర్య న్యూస్:** మండలంలోని శ్రీ వివేకానంద హై స్కూల్ విద్యార్థిని ఐదవ తరగతి చదువుతున్న మా విద్యార్థిని వక్కాకుల సౌమ్య జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరవ తరగతి ప్రవేశ పరీక్షలో మంచి ప్రతిభ కనపరిచినట్లు కరస్పాండెంట్ రంగారెడ్డి తెలిపారు.పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సౌమ్యను ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు హెడ్ మిస్ట్రెస్ శైలజ మాట్లాడుతూ ఇలాగే మంచి చదువులు చదివి శ్రీ వివేకానంద హై స్కూల్ కి మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు.

## డి.ఎస్.పి మురళీమోహన్ ను...

# మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి నేతలు



**కొత్తపేట మార్చి 25 సూర్య న్యూస్** కొత్తపేట డిఎస్పి సుంకర మురళీమోహన్ ను కొత్తపేట మండల టిడిపి నాయకులు మంగళవారం ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. మండల టిడిపి అధ్యక్షులు కంఠం శెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మండల బీసీ సెల్ అధ్యక్షులు కముజు వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ తమ్మన సాయి ప్రసాద్ డి.ఎస్.పి మురళీమోహన్ ను దుస్సాలువతో సత్కరించారు. ఫ్రెండ్లీ పోలీస్ కు పెట్టింది పేరు మురళీమోహన్ అని , కొత్తపేట డివిజన్ లా అండ్ ఆర్డర్ లో ఆయన ఉండడం అభినందనీయమన్నారు.

## సిపిఐ రామకృష్ణ వ్యాఖ్యలను ఖండించిన...

# బిజెపి పట్టణ అధ్యక్షురాలు

**హిందూపురం మార్చి 25సూర్య న్యూస్:** భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు జివిఎం శేఖర్ సూచనల మేరకు హిందూపురంలో సాయిరాం ఫంగషన్ హాల్ లొ జరిగిన సిపిఐ



పార్టీ ఏర్పాటుచేసిన సదస్సులో సి పి ఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ భారత ప్రధాని నరేంద్ర మోడీ మతోన్మాదం విధానాలు అవలంబిస్తున్నారు అని అనడం పై విషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బిజెపి పట్టణ అధ్యక్షురాలు అంజలి రమేష్ రెడ్డి తెలియజేశారు సిపిఐ పార్టీ అవలంబిస్తున్న సిద్ధాంతాలు విధానాలు భారతదేశంలో చాలా రాష్ట్రాల్లో బెడిసి కొట్టింది ప్రజలకు మీ విధానాలు నచ్చకనే మిమ్మల్ని దూరం పెట్టడం జరిగింది ఇప్పటికైనా మీ సిద్ధాంతాలు విధానాలను మార్చుకొని అనవసరంగా నిందలు వేయడం సరికాదు మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం పథకాలు ఎన్డీఏ హయాంలో కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి అందుతున్నాయి పీఎం కిసాన్ సన్మాన్ నిధి,ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో పథకాలు భారతదేశంలో ఉన్న అన్ని మతాలకు అన్ని కులాలకు అందుతున్నాయి ఇందులో మీకు మతోన్మాదం ఎక్కడ కనిపించింది ఇప్పటికైనా మీ ప్రవర్తన మార్చుకొని తప్పుడు ప్రచారాలు మానుకొని ప్రజలు ఏమి కోరుకుంటున్నారో ఆ అంశాల పైన మీరు పోరాడితే మీ పార్టీకి ఎంతోకొంత మేలు చేసిన వారు అవుతారని,ఆమె పేర్కొన్నారు.

# గిరిజన మైనర్ విద్యార్థినితో ప్రిన్సిపల్ అసభ్య ప్రవర్తన

**నారాయణ పాఠశాల ప్రిన్సిపల్పై ఫోక్సో కేసు నమోదు**

**నమ్మి హాస్టల్లో ఉంచితే.. ఇలా చేస్తారంటూ తల్లిదండ్రుల వేదన...ఇరువురు డిఎస్పీలు విచారణ**

**గోరంట్ల మార్చి 25 సూర్య న్యూస్:**

కంచె చేను మేసినట్టు చందంగా..విద్యాబుద్ధులు నేర్పి అందరికీ ఆదర్శంగా ఉండాల్సిన పట్టణం లోని నారాయణ పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మిపతి తన వద్దే పదవ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థినిని(16) సుమారు 15 రోజులుగా లైంగికంగా వేధిస్తుండటంతో బాలికతో పాటు తల్లిదండ్రులు సత్యసాయి జిల్లా ఎస్పీ రత్నను కలసి విన్నవించారు. దీన్ని తీవ్రంగా పరిగణించిన జిల్లా ఎస్పి గోరంట్ల పోలీసులకు కేసు నమోదుకు ఆదేశించారు. దీంతో సోమవారం రాత్రి ఇన్స్ పెక్టర్ శేఖర్, నారాయణ పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మిపతిపై ఫోక్సో చట్టం మేరకు కేసు నమోదు చేశారు. ఇందుకు సంబంధించి బాధితురాలి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని ఒక పంచాయతీ తాండాకు చెందిన ఓ రైతు దంపతులకు కుమార్తె, కుమారుడు ఉన్నారు. వీరిలో కుమార్తె 7వ తరగతి నుంచి పట్టణంలోని ప్రధాన రహదారిలో ఉన్న నారాయణ పాఠశాలలో చదువుతూ రోజు తాండా నుంచి రాకపోకలు సాగించేది. పదవ తరగతికి రాగానే.. బాగా చదువుకోవాలన్న ఉద్దేశంలో నారాయణ పాఠశాలలోని చివరి అంతస్తులో నిర్వహిస్తున్న వసతి గృహం (హాస్టల్)లో చేర్పించారు. ప్రస్తుతం ఆ విద్యార్థిని పదవ తరగతి పరీక్షలు రాస్తోంది. బాధితురాలి తల్లి కుమార్తెను మాట్లడానికి ఈనెల 23న హాస్టల్ వద్దకు చేరుకుంది. తల్లి కలవగానే కన్నీంటి పర్యంతమైన బాధితురాలు తాను హాస్టల్లో ఉండలేను..తనను ఇంటికి తీసుకెళ్లండని ఏడవసాగింది. ఏమి అర్థంకాని తల్లి నచ్చజెప్పింది. కుమార్తె అలానే ఏడుస్తుండటంతో ఏమి జరిగిందని తల్లి వాకబు చేసింది. సుమారుగా 15 రోజులుగా రాత్రిళ్లు పాఠశాల ప్రిన్సిపల్ మీ అమ్మా నాన్న ఫోన్



చేస్తున్నారని, కిందకు రావాలంటూ పిలిపించుకునే వారని వెల్లడించింది. అనంతరం ఫోన్ తన గదిలో ఉందని విద్యార్థినిని తీసుకెళ్లి తలుపులు వేసి తాకరాని చోట్ల తాకుతూ వెనుకవైపు నుంచి గట్టి కరుచుకుని చేయరాని పనులు చేస్తున్నాడని బోరున విలపించింది. దీంతో వెంటనే కుమార్తెను అక్కడ నుంచి ఇంటికి తీసుకెళ్లిపోయి భర్తకు వివరించింది. అనంతరం సోమవారం జిల్లా కేంద్రం పుట్టపర్తికి చేరుకుని జిల్లా ఎస్పి రత్నను కలసి జరిగిన ఘటనపై ఫిర్యాదు చేశారు. నమ్మి హాస్టల్ లో ఉంచితే ఇలా చేస్తారంటూ ఎస్పి ఎదుట వారు వాపోయారు. ఎస్పి ఆదేశాల మేరకు ప్రిన్సిపల్ లక్ష్మిపతిపై గోరంట్ల స్టేషన్ ఇన్స్పెక్టర్ శేఖర్ ఫోక్సో కేసు నమోదు చేశారు. ఇరువురు డిఎస్పీలు విచారణ ఫోక్సో కేసు నమోదు నేపథ్యంలో పెనుకొండ డిఎస్పి వెంకటేశ్వరులు, ట్రైని డిఎస్పీ ఉదయ పావని, ఇన్స్పెక్టర్ శేఖర్ లు మంగళవారం మద్యాహ్నం పాఠశాలకు చేరుకుని బాలిక స్నేహితులతో విచారించారు. అదే విధంగా..అక్కడి పరిస్థితులకు వాకబు చేశారు. బాధిత బాలికను స్టేషన్కు పిలిపించి ప్రత్యేక గదిలో ట్రైనీ డిఎస్పి ఉదయ పావని విచారణ చేశారు. ఇదిలా ఉండగా.. జిల్లా ఎస్పి ఆదేశాలతో



కేసు నమోదు చేసిన ఇన్స్ పెక్టర్ శేఖర్ దర్యాప్తుప్రారంభించారు. ఇందులో భాగంగా..సోమవారం రాత్రికి రాత్రే నిపుణులతో పాఠశాలలోని సిసి కెమెరా పుటేజిలను హార్డ్ డిస్క్ ద్వారా సేకరించారు. సుమారు నెల రోజుల పాటు సిసి కెమెరాల పుటేజిలను సేకరించినట్లు తెలుస్తోంది. అదే విధంగా ప్రిన్సిపల్ లక్ష్మిపతిని అదుపులోకి తీసుకుని పెనుకొండ డిఎస్పీ కార్యాలయంలో విచారిస్తున్నట్లు సమాచారం.ప్రిన్సిపల్పై కఠిన చర్యలు తీసుకోండి అని బంజార సంఘం నాయకులు డిమాండ్ చేశారు కుమార్తె వయసున్న గిరిజన విద్యార్థిని లైంగికంగా వేధించిన ప్రిన్సిపల్ లక్ష్మిపతిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ గోరంట్ల స్టేషన్లో ఉన్న డిఎస్పి వెంకటేశ్వరులు, ట్రైని డిఎస్పి ఉదయ పావనిలను బంజార సంఘం నాయకులు రంగే నాయక్, బాలు, రవితో పాటు మరి కింద మంది కలసి డిమాండ్ చేశారు. విద్యా బుద్ధులు నేర్పించాల్సిన ప్రిన్సిపల్ తన పాఠశాల హాస్టల్ ఉండే విద్యార్థిని పట్ల ఇలా వ్యవహరించడం సిగ్గుచేటని అభివర్ణించారు.

## విద్య వ్యవస్థను గాలికి వదిలేసిన

# కూటమి ప్రభుత్వం

**జెడ్పిటిసి నీలం భాస్కర్**

**మధ్యాహ్న భోజనంలో నాణ్యత లేదు**

**బుక్కరాయసముద్రం మార్చి 25 సూర్య న్యూస్ :** కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఆంధ్ర రాష్ట్రంలో విద్యా వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తూ పాలన సాగిస్తూ ఉందని జెడ్పిటిసి నీలం



భాస్కర్ పేర్కొన్నారు ఎందుకు నిదర్శనం ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వ స్కూల్లో చేరిన విద్యార్థులు సంఖ్యలు గతంలో కంటే చాలా తక్కువగా నమోదయాన్ని ప్రవేట్ స్కూల్లో విద్యార్థుల సంఖ్య పెరగడం ప్రభుత్వ స్థూలల్లో తగ్గడం చాలా విశేషం అని ఇంక మధ్యాహ్న భోజనం గురించే అయితే భోజనం నాణ్యత లేక చాలామంది విద్యార్థులు తమ ఇంటి నుంచి క్యారియర్లు తెచ్చుకొని పరిస్థితి ఈరోజు ఆంధ్ర రాష్ట్రంలో ఉందని ఈ సమస్యను అధికారులు దృష్టికి తీసుకెళ్లిన వారి పిల్లలను భయపెట్టి క్యారియర్లు తీసుకురాకుండా చేయగల్తున్నారని తప్ప విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎందుకు లేదని గత ఐదు సంవత్సరంలో 15 రకాల ఆహార పదార్థాలుతో తయారుచేసిన భోజనం అందించేవారు నేడు కూడా విద్యార్థులు ఇంటి నుంచి క్యారియర్లు తెచ్చుకున్న సందర్భాలు లేవు విద్యాశాఖ మంత్రి దృష్టి సారించి విద్యార్థులకు న్యాయమైన భోజనం అందించాలని కోరారు రాష్ట్రంలో ఉన్న అన్ని సంక్షేమ హాస్టల్ లో కూడా సరైన పర్యవేక్షణ లేక విద్యార్థులు భవిష్యత్తు అర్థమవుతుందని ప్రభుత్వం ఎస్సీ హాస్టల్లో తోటి విద్యార్థులు ఒకరికొకరు గొడవలు పడే సాయికి వచ్చారని ఆ హాస్టల్లో పర్యవేక్షణ ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుందని ఇప్పటికైనా విద్యాశాఖ మంత్రి వీటికి పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని కోరారు.

## మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా...

# రాజ్యాంగ పరిరక్షణకై పోరాడుదాం

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష్ణ**

**హిందూపురం మార్చి 25సూర్య న్యూస్** స్థానిక పట్టణంలోని చౌడేశ్వరి కాలనీలొ వెలసిన సాయిరాం ఫంక్షన్ హాల్ నందు సిపిఐ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ అనుసరిస్తున్న మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా రాజ్యాంగ పరిరక్షణకై సిపిఐ సదస్సు కార్యక్రమం సిపిఐ హిందూపురం కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంకు ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే. రామకృష్ణ హాజరు కావడం




జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 23వ తేదీ అమరవీరుల దినోత్సవం భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లస్ఫూర్తితో సిపిఐ పోరాటాలను ఉధృతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అలాగే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని పరిరక్షించుట కొరకు లౌకిక వాదలంతా పెద్ద ఎత్తున ఉద్యమించాల్సిన అవసరం ఉన్నదని దేశంలో జరుగుతున్న నరేంద్ర మోడీ మత విధానాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ పోరాడాలని పిలుపునిచ్చారు. అలాగే దక్షిణ భారతదేశం పట్ల ఉత్తరాది వివక్షత విడనాడాలని ఎక్కువ ఆదాయం పన్నులు దక్షిణాది నుండి కేంద్ర ప్రభుత్వానికి వెళ్తున్నాయని అయితే కేంద్ర ప్రభుత్వం నిధులు దక్షిణ భారతదేశానికి తగ్గించడం సరైనది కాదని తెలిపారు.సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రజలకు ఈ వేసవిలో నీటి సౌకర్యం కల్పించాలని హంద్రీనీవా ద్వారా తాగునీరు, సాగనీరు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాటమయ్య ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంతోష్, జనసేవ దాల్ వాలంటీర్స్ రాష్ట్ర నాయకులు మురళి, సిపిఐ తాలూకా నాయకులు శ్రీరాములు, పవిత్ర, శివప్ప, మారుతి రెడ్డి, బాబు ఇస్మాయిల్, రవికుమార్, చలపతి,సమివుల్లా, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి మరియు ఉపాధ్యక్షుడు నర్సింహమూర్తి మహిళా సమైక్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సాబీర, సిపిఐ మండల కార్యదర్శులు బాలస్వామి, రామకృష్ణ, సుధాకర్, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు శక్తివంతులుగా ఎదగాలి

**అదనపు జూనియర్ సివిల్ జడ్జి లలితాలక్ష్మీ హారిక కోట**

**హిందూపురం మార్చి 25సూర్య న్యూస్:** లైంగిక వేధింపుల పట్ల ప్రస్తుత సమాజం లొ మహిళలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక అదనపు జూనియర్ సివిల్ న్యాయమూర్తి లలితాలక్ష్మీ హారిక కోట సూచించారు. ముఖ్యంగా ఆడపిల్లల విషయంలో తల్లులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో లైంగిక వేధింపులు, బాల్యవివాహాల నిరోధంపై న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సదస్సులో న్యాయమూర్తితో పాటు మున్సిపల్ చైర్మన్ డి ఈ రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ, ఆడపిల్లల విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రధానంగా మంచి స్పర్శ, చెడు స్పర్శలపై ఆడపిల్లలకు సరైన అవగాహన కల్పించాలన్నారు. లైంగిక వేధింపులకు గురి చేస్తే చట్టరీత్యా కఠిన చర్యలు ఉంటాయని తెలియజేశారు. ఇలాంటి విషయాల్లో దాపురికాలు లేకుండా పిల్లలు తెలియజేసే విధంగా చూడాలన్నారు. అదే విధంగా రాజ్యాంగం నిర్దేశించిన వయసు మేరకే తల్లిదండ్రులు అమ్మాయిలకు వివాహాలు చేయాలని సూచించారు. అలా కాకుండా 18 సంవత్సరాల లోపు అమ్మాయిలకు వివాహాలు చేస్తే చట్టారీత్యా కఠిన చర్యలు ఉంటాయని, జైలు శిక్షలు కూడా అనుభవించాల్సి ఉంటుందని న్యాయమూర్తి పేర్కొన్నారు. కేవలం మంచి, చెడు స్పర్శలపై అవగాహన ఇంటికే పరిమితం చేయకుండా ఇరుగుపొరుగు వారికి కూడా





తెలియజేయాల్సి ఉంటుందన్నారు. చట్టం దృష్టిలో అందరూ సమానమేనని తెలిపారు. అమ్మాయిలు సమాజం లో ఎదురవుతున్న సమస్యలను తల్లిదండ్రుల దృష్టికి తీసుకువస్తే వాటిని నిర్లక్ష్యం చేయకుండా అవగాహన కల్పించేందుకు కృషి చేయాలన్నారు. మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ మాట్లాడుతూ, మహిళలు చట్టాలపై అవగాహన కల్పించడంతో పాటు సమాజాభివృద్ధిలో కూడా ముందుండాలని సూచించారు. మహిళా శక్తి ఎంతో అత్యున్నతమైనదని, దాన్ని పెంచుకుంటూ ధైర్యంగా ముందుకెళ్లాలన్నారు. సమస్యలు వచ్చినప్పుడు మహిళలు కృంగిపోకుండా వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు దోహదపడాలన్నారు. చట్టాలు మహిళలకు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత ఉంటుందన్నారు. ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి సాధించి సమాజాభివృద్ధికి కూడా దోహదపడాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ సంగం శ్రీనివాసులు మాట్లాడుతూ, లైంగిక వేధింపులు, బాల్య వివాహాలపై మహిళలకు అవగాహన కల్పించేందుకు న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేయడం అభినందనీయమని, మహిళలకు ఈ సదస్సు ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. మహిళల విషయంలో ఏదైనా చెడు సంఘటన జరిగిన తర్వాత ఇబ్బందులు పడటం కంటే జరగకుండానే నిరోధించేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. వన్ టౌన్ ఎస్ఐ శ్రీధర్ మాట్లాడుతూ, మహిళలు ఏమైనా సమస్యలు ఎదుర్కొంటుంటే 100 నెంబర్ దృష్టికి తీసుకురావాలన్నారు. ముఖ్యంగా లైంగిక వేధింపులు, బాల్య వివాహాలపై గతంలో కంటే ప్రస్తుతం శిక్షలు ఎంతో కఠిన తరంగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఆడిటింగ్ అధికారి శోభన్ రెడ్డి, న్యాయవాదులు రవిచంద్ర, మురళి, ఉదయ్ సింహారెడ్డి, ఈశ్వరప్ప, అనిల్ కుమార్, లోక్ అదాలత్ సిబ్బంది శారద, టిఎల్ఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు విజయలక్ష్మి, నళినాక్షి, సిఓలు నాగేశ్వరి, పరంజ్యోతి, వరలక్ష్మి, గంగ రత్న, తౌసిఫ్అలీ ఖాన్, ఇబ్రహీం ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

### అల్లుడు ఆన్లైన్ బెట్టింగ్ కోసం
## అత్త చీటీల పేరుతో మోసం



**తిరుపతి మార్చి 25 సూర్య న్యూస్:** తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జబ్బార్ లేఔట్ లో నివసిస్తున్న అమ్ములు అలియాస్ లత టిఫిన్ అంగడి నడుపుతూ చుట్టూ ఉన్న ఆడవాళ్ళ దగ్గర చీటీల పేరుతో సుమారు 50 లక్షలు వసూలు చేసి మోసం చేసిందని బాధితులు ఈస్ట్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ మహేష్ కు మంగళవారం ఫిర్యాదు చేశారు. అమ్ములు అల్లుడు శివానంద్ నెల్లూరులో ఒక గవర్నమెంట్ స్కూల్ టీచర్ గా పని చేస్తూ ఆన్లైన్ బెట్టింగులకు అలవాటు పడి బెట్టింగ్లో పోగొట్టిన డబ్బు కోసం ఈ చీటీ డబ్బులు వాడుకున్నట్టు మోసపోయిన వారు తెలిపారు. అత్త అమ్ములు అల్లుడు ఆన్లైన్ మీటింగ్ లో పోగొట్టిన డబ్బు కట్టడానికి చీటీ కట్టిన వారి డబ్బు తీసుకొని నెల్లూరులో ఉన్న అల్లుడు శివానంద దగ్గరకు పరారైనట్టు సమాచారం.

## పేదలకు బాసటగా సిఎం రిలీఫ్ ఫండ్



**నంద్యాల మార్చి 25 సూర్య న్యూస్** పేదలకు బాసటగా సిఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తుందని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్వగ్రామం వేల్పనూరు గ్రామం నందు నియోజకవర్గానికి చెందిన 58 మంది వివిధ అనారోగ్య కారణాలతో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ.50 లక్షల విలువైన చెక్కులు, అలాగే సిఎం ఏ జే వై పథకం క్రింద ముగ్గురు లబ్ధిదారులకు మంజూరైన రూ. 3లక్షల విలువగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు. ఈసందర్భంగా చెక్కులు అందుకున్న వారు మాట్లాడుతూ వైద్య సహాయం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందించిన నిధులు తమకు అందేలా కృషి చేసిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## దంతాల శుభ్రతే ఆరోగ్యానికి రక్ష




**మహానంది మార్చి 25 సూర్య న్యూస్:** మనిషి జీవితంలో దంతాల పరిశుభ్రత ఎంతో కీలకమని, దంతాల శుభ్రతే ఆరోగ్యానికి రక్ష అని గాజులపల్లె వైద్యాధికారి డాక్టర్ వెంకట రెడ్డి,దంతవైద్యులు డాక్టర్ రాజ శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మహానంది మండలం గాజులపల్లి గ్రామం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ వెంకట రెడ్డి ఆధ్వర్యంలో ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దంతవైద్యులు డాక్టర్ రాజా శేఖర్ రెడ్డి నోటి ద్వారా వచ్చే వ్యాధులు, తీసుకోవలసిన జాగ్రత్తల పై ప్రజలకు అవగాహన కల్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ దంతాలను రోజుకు రెండుసార్లు ఉదయం రాత్రి తప్పనిసరిగా బ్రష్ చేయాలన్నారు. రోజూ ఫ్లాస్ చేయడం, వాష్ ఉపయోగించడం వల్ల దంతాలు ఆరోగ్యకరంగా ఉంటాయన్నారు. పళ్లను ఇష్టానుసారంగా కాకుండా, క్రమ పద్ధతిలో తోముకునేందుకు ప్రయత్నించాలని,అలా చేయడం వల్ల చిగుళ్లు పాడవకుండా ఉంటాయన్నారు.దంతాలను శుభ్రంగా ఉంచుకుంటే మెదడు ఆరోగ్యకరంగా ఉంటుందన్నారు. అనంతరం ప్రజలకు టూత్ పేస్ట్, మౌత్ వాష్ లను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫార్మటిస్ట్ సుధాకర్ రెడ్డి, ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు పోషణ్ భీ పడాయి భీ శిక్షణ



**మహానంది మార్చి 25 సూర్య న్యూస్ :** మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని జడ్పీ పాఠశాలలో అంగన్వాడీ కార్యకర్తలకు పోషణ్ భీ పడాయి భీ శిక్షణ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ముందుగా పాఠశాల హెడ్మాస్టర్ శ్రీకాంత్, ఐసిడిఎస్ సూపర్వైజర్ తోట కవిత జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత మాట్లాడుతూ. ఈనెల 25 నుంచి 27వరకు మూడు రోజులపాటు అంగన్వాడీ కార్యకర్తలకు పోషణ్ భీ పడాయి భీ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, అంగన్వాడి కేంద్రంలోని పిల్లలకు విద్య, ఆరోగ్యం ప్రాముఖ్యత, అభివృద్ధికి తగిన బోధనా పద్ధతులు, అంగన్వాడీ కేంద్రాల్లో చేయాల్సిన కార్యక్రమాలపై, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. అప్పుడే పుట్టిన పిల్లలను మూడు సంవత్సరాల పిల్లలకు, నవచేతన కార్యక్రమం ద్వారా, తల్లులకు వారి పోషణ గురించి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. మూడు సంవత్సరాల నుంచి ఆరు సంవత్సరాల పిల్లలకు, ఆదార్ శీలా కార్యక్రమం ద్వారా, వారి సమగ్రత అభివృద్ధి కోసం, ఆట పాటలతో కూడిన విద్య, పోషణ బాల్య రంభ సంరక్షణ తదితర విషయాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు లక్ష్మీనారాయణమ్మ, సావిత్రి, జ్యోతి ఉషారాణి, షాహిన్, మహేశ్వరి, కొండమ్మ, తదితరులు పాల్గొన్నారు.

### మండల రేషన్ డీలర్ల అసోసియేషన్
## అధ్యక్షుడుగా కన్నారెడ్డి



**గోరంట్ల మార్చి 25 సూర్య న్యూస్** మండల రేషన్ షాప్ డీలర్లు అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా మందలపల్లి కన్నారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకునట్లు ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కన్నారెడ్డి మాట్లాడుతూ మండలంలోని చౌకదుకాణాల డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తనపై ఎంతో నమ్మకంతో మండల డీలర్లు అసోసియేషన్ అధ్యక్షుడుగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా పూలమాలలు వేసి శాలువ తో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చౌక ధాన్యపు డిపోల డీలర్లు కలిగిరి చెన్నారెడ్డి, అజంతుల్లా, నరేంద్ర రాయల్, కృష్ణారెడ్డి, చిలమత్తూరు వెంకటేష్, రమేష్, మాయకుంట్ల నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పంచాయతీ వేలం పాటలు

**- డిఎల్పిఓ నూర్జహాన్ బి**

**హొళగుంద మార్చి 25 సూర్య న్యూస్:-** మండల కేంద్రంలోని స్థానిక పంచాయతీ కార్యాలయంలో మంగళవారం జరిగిన వేలం పాటలు ప్రశాంతంగా జరిగాయని డిఎల్పిఓ నూర్జహాన్ బి, సర్పంచ్ రంగమ్మ ,ఎంపీడీవో విజయ లలిత అన్నారు.ఈ వేలం పాటలకు సర్పంచ్ చలవాది రంగమ్మ డిఎల్పిఓ నూర్జహాన్ అధ్యక్షతన నిర్వహించారు సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం పంచాయతీకి ఆదాయం తగ్గిందన్నారు.వారపు సంత మార్కెట్ ఒక లక్ష 90వేలకు ఈశ్వరప్ప దక్కించుకున్నారు. బస్ స్టాండ్ రెండు లక్షల పదివేల రూపాయలు వెంకటగిరి, కమేళా 71 వేల ఐదు వందల రూపాయలు మల్లికార్జున సృజల స్రవంతి 55వేల రూపాయలు చిన్న పంపాపతి దక్కించుకున్నారన్నారు. అనంతరం డిఎల్పిఓ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పంచాయతీ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని వారు తెలిపారు ప్రస్తుతం ఇంటి పన్ను కొళాయి పన్ను తదితర పన్నులను కాలయాపన చేయకుండా పన్నులు కట్టి పంచాయతీ ఆదాయాన్ని పెంచాలన్నారు పంచాయతీ ఆదాయం పెరిగితే




గ్రామంలో నిరు సమస్య డ్రైనేజీ సమస్య పనులు చేపట్టడానికి పైప్ లైన్ లీకేజీ లో పారిశుద్ధ పనులు వీధిలైట్లు తదితర పనులు చేపట్టడానికి అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పిఓపిఆర్డి చక్రవర్తి పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ సర్పంచ్ పంచాయతీ సిబ్బంది వెంకటేష్ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రభుత్వానికి ధన్యవాదాలు అని అంటూ
## జేఏసీ చైర్మన్ జోడాల



**తాళ్లపూడి మార్చి 25 సూర్య న్యూస్ :** ఏ.పి.జే.ఏ.సి పక్షాన ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేయడం ద్వారా మార్చి 17న రాష్ట్ర సెక్రటేరియట్ సమావేశం నిర్వహించి ప్రభుత్వ ప్రధానకార్యదర్శి కి ప్రాతినిధ్యం చేయడం ద్వారా స్పందించిన ముఖ్యమంత్రి బకాయిలకు సంబంధించి రూ 6200 రూపా యల వేల కోట్లను విడుదలకై ఆర్థిక శాఖ ఈ విడుదల చేయబడిన బకాయిలు పి.ఎఫ్ ,జనరల్ భీమా, సిపిఎస్ మ్యాచింగ్ కు జమ, మెడికల్ రీ – యంబర్స్మెంట్ బిల్స్ చెల్లింపులు వారి వారి ఖాతాలకు జమ అయ్యాయి అని ఆనందం వ్యక్తం చేస్తూ ముఖ్య మంత్రికి ధన్యవాదములు తెలియజేస్తున్నట్లు జే.ఏ.సి చైర్మన్ జోడాల వెంకట్ ఒక ప్రకటన లో అన్నారు ఆయన మాట్లాడుతూ ఇంకా పెండింగ్లో వున్న విషయం అందరికీ తెలిసినదే సరెండర్ లీవ్ ఎన్క్యాష్మెంట్ పై ఇంకా నిర్ణయం తీసుకొని పెన్షనర్స్ కు రావలసిన బెనిఫిట్స్,పాత బకాయిల చెల్లింపులపై ముఖ్యమంత్రి వెంటనే నిర్ణయం తెలుసుకోవాలి అని కోరారు ఇప్పటికే 30 నెలలకు పైగా పెండింగ్ లో ఉన్న డి.ఏ లను విడుదల చేయాలి అని పి.ఆర్.సి కమిషన్ చైర్మన్ ను నియమించి , మధ్యంతర భృతిని ప్రకటించి ఉద్యోగుల పాలిట స్నేహ ప్రభుత్వం వలె ఉండాలని కోరుచున్నట్లు జో డాల అన్నారు.

### సామరస్యంగా భూ సమస్యలు
## పరిష్కరించుకోవాలి

**: ఆర్డీవో భరత్ నాయక్**



**హాలహర్వి మార్చి 25సూర్య న్యూస్ :** సామరస్యంగా భూ సమస్యలను పరిష్కరించుకోవాలని పత్తికొండ ఆర్డిఓ భరత్ నాయక్ పేర్కొన్నారు. మంగళవారం హాలహర్వి మండలం కామినహాల్ గ్రామంలో పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొలంలో ఏమైనా కొలతలు తేడాలు,భూ సమస్యలు ఉంటే నేరుగా అధికార సమక్షంలోనే పరిష్కరించుకోవాలని సూచించారు.మండల రెవెన్యూ అధికారులు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలను అందించాలని సూచించారు.ఈ సందర్భంగా కామినహాల్ గ్రామానికి చెందిన రైతు మహిళ ఆర్ లక్ష్మి దేవి మాట్లాడుతూ సర్వేనెంబర్ 277,278 నాలుగు ఎకరాల పొలంలో సాగులో ఉన్నాం ఆన్లైన్లో లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నజ్మాబాను,డిప్యూటీ తాహసిల్దార్ జి లక్ష్మి,ఆర్ ఐ మహేష్ గౌడ్,సర్వేర్ దేవేంద్ర స్వామి, వీరాంజనేయులు,విఆర్ఓ మస్తాన్,దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ ప్రవేశ పరీక్షలలో చెన్న లిఖిత ఎంపిక



**యాడికి మార్చి 25 సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీ లో గల శ్రీ సాయి తేజ స్కూల్ విజయభేరి ఆరవ తరగతి ప్రవేశ పరీక్షలలో చెన్న లిఖిత ఐదో తరగతి చదువుతున్న తరుణంలో నవోదయ ప్రవేశ పరీక్షల్లో విజయం సాధించింది.ఇంతటి ఘనవిజయం సాధించిన లికిత అని స్కూల్ మేనేజ్మెంట్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించి బహుమతిని ప్రధానం చేశారు.

### దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో...
## బ్యాటరీ హ్యాండ్ అందించుట



**కొవ్వూరు/దేవరపల్లి మార్చి 25 సూర్య న్యూస్:** దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో దేవరపల్లి గ్రామానికి చెందిన వికలాంగుడైనా శెట్టి నాగేశ్వరావుకి లక్ష రూపాయలు విలువ చేస్తే బ్యాటరీతో పని చేస్తే చెయ్యిని హైదరాబాదులో ఉన్న రోటరీ క్లబ్ వారి సహకారం తో ఉచితముగ ఇప్పించడం జరిగింది అని రాజమండ్రి నుండి హైదరాబాద్ వెళ్లి రావడానికి ప్రయాణ ఖర్చులు నిమిత్తము అక్క 1,200 రూపాయలు, బాబు అన్న ప్రవీణ్ అన్న 2,000 వేల రూపాయలు సహాయం అందించారు సహాయం చేసిన, సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి దేవోక్తి చిడిపి సోషల్ ప్రతి నిధులు ప్రత్తిపాటి నాగరాజు ధన్యవాదములు తెలియజేసారు.

### ధణాపురం-హొలగుంద రహదారి
## నిర్మాణ పనులు చేపట్టండి

**ప్రయాణికుల ఇబ్బందిని తొలగించండి - వైకాపా రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి**



**ఆలూరు (రూరల్) మార్చి 25 సూర్య న్యూస్:** మండలానికి నరకంగా మారిన ధనాపురం హొళగుంద ప్రధాన రహదారిని మరమ్మత్తులు చేపట్టాలని వైకాపా రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్లు సురేందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన తన స్వగృహంలో మీడియాతో మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం లోని హొళగుంద మండలం అన్ని రకాలుగా వెనుకబడి ఉందని, ఈ మండలానికి వెళ్లాలంటే ఎలాంటి వారైనా నరకయాతన పడుతూ వెళ్లాల్సిందేనని అన్నారు. అంతేకాకుండా గతంలో ఈ హొలగుంద ధనాపురం రహదారి కోసం 25.5 కిలోమీటర్ల రోడ్డును డబల్ రోడ్డుగా అప్పటి ప్రభుత్వం టెండర్లను పిలిచిందని, అయితే కొన్ని సాంకేతిక కారణాలవల్ల మరమ్మత్తు చేయలేక పోయిందని అన్నారు. అయితే ప్రస్తుతం కూటమి ప్రభుత్వం దానిని సింగల్ రోడ్డుగా ప్రమోట్ చేయడం అలాగే ప్రజలకు ఇబ్బందిగా ఉన్న రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మండలంలోని 15 గ్రామాల ప్రజలకు నిత్యము ఆదోని పట్టణానికి విద్య వైద్యం ఉపాధి తదితర పనుల కోసం ఆదోనికి వెళ్లాల్సిన అవసరం ఉంటుందని అయితే ఇక్కడ రహదారి సరిగా లేకపోవడంతో చాలామంది యాక్సిడెంట్ల పారిన పడి ప్రమాదాలు జరిగాయని అలాగే ఇతర ఇబ్బందులు కూడా తరచూ ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు.కూటమి ప్రభుత్వం స్థానిక ప్రజల అవసరాలను మరియు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఈ రోడ్డు పనులకు త్వరగా టెండర్లను పిలిచి రహదారి నిర్మాణం పనులు చేపట్టాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## రైతులపై విసిగించుకుంటున్న ఏపీజీబి బ్యాంక్ అధికారులు..!




**పెద్దకడుబూర్ మార్చి 26 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని స్థానిక ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ కు పనులు కోసం ఎందరో రైతులు ఇతర గ్రామాల నుంచి వస్తున్నామని కానీ ఏపీజీబీ బ్యాంక్ అధికారులు తమపై విసుక్కున్నారని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఓ రైతు చెక్కు విత్ డ్రా చేసుకోవడానికి పక్క గ్రామం నుంచి స్థానిక మండల కేంద్రంలో ఉన్న ఏపీజీబీ కార్యాల యానికి రాగ అతనిపై అధికారులు మండి పడ్డారు ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి అధికారులపై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలనీ రైతు కోరారు. ఏపీజీబీ కార్యాలయనికి చుట్టుపక్కల గ్రామాల నుండి ఎంతో మంది వస్తుంటారని బ్యాంక్ అధికారులు విసుక్కోవడం వల్ల రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారనీ, కనుక బ్యాంక్ అధికారులు ఓపికతో నడుచుకోవాలని కోరారు.

# టిడిపి నాయకుడిపై..వైసిపి గుండాల దాడి

**రుద్రంపేట సమీపంలోని మదర్ థెరిసా కాలనీలో సంఘటన...తీవ్రంగా గాయపడ్డ గాండ్లపర్తి కొత్తపల్లి మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి**

**అనంతపురం బ్యూరో మార్చి 25 సూర్య న్యూస్** అధికారం పోయినా వైసిపి గుండాలు ఇంకా పేట్రేగిపోతున్నారు. ముఖ్యంగా రాప్తాడు నియోజక వర్గంలో గత కొన్ని రోజులుగా టిడిపి నాయకుల పై దాడులకు పాల్పడుతున్నారు.తాజాగా రాప్తాడు మండలం,గాండ్లపర్తి కొత్తపల్లి మాజీ సర్పంచ్,టీడీపీ వర్గీయుడు మోహన్ రెడ్డి పై ఇవాళ మధ్యాహ్నం వైసీపీ నాయకులు రాజకీయ కక్షతో రాడ్లు, మారణాయుధాలతో దాడికి పాల్పడ్డారు.ఈ దాడిలో మోహన్ రెడ్డి కాలు, చెయ్యి విరగగా, తలకు తీవ్ర గాయాలయ్యాయి.అనంతపురం నగరం రుద్రంపేట సమీపంలోని మదర్ థెరిసా కాలనీలోని మోహన్ రెడ్డి స్వగృహంలో నిద్రిస్తుండగా ఈ దాడి జరిగినట్లు తెలుస్తోంది.ఆత్మకూరు మండలం వద్దుపల్లి





గ్రామానికి చెందిన వైసిపి నాయకులు చింతపండు సుధాకర్ రెడ్డి,చింతపండు దివాకర్ రెడ్డిలు ఈ దాడి చేసినట్లు బాధితుల కుటుంబ సభ్యులు చెబుతున్నారు. ఈ దాడికి ప్రధాన సూత్రదారి గాండ్లపర్తి కొత్తపల్లి సర్పంచ్ చంద్రకళ భర్త చిన్ని కృష్ణా రెడ్డి అతని అనుచరులుగా తెలుస్తోంది. గత శాసనసభ ఎన్నికలకు ముందు మోహన్ రెడ్డి వైకాపా నుంచి టిడిపిలో చేరారు. ఈ హత్యాయత్నంపై రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత,ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.దానికి పాల్పడిన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు.

సూర్య
బుధవారం 26 మార్చి, 2025

# చేనేతలకు 365 రోజుల పనే లక్ష్యం

### చేనేతలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం...త్వరలో మరిన్ని చేనేత ఎగ్జిబిషన్లు ...ఎగ్జిబిషన్ల ఏర్పాటుతో చేనేత వస్త్రాల అమ్మకాలు పెరిగాయి

### ఎగ్జిబిషన్ల ద్వారా రోజూ మాకు పని దొరుకుతోందని నేతన్నలు వెల్లడి...రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత

శ్రీ సత్యసాయి బ్యూరో మార్చ్ 25 సూర్య న్యూస్ : నేతన్నలకు 365 రోజుల పాటు పని కల్పించడంతో పాటు చేనేత








వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయం కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకోసం మరిన్ని ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయనున్నామని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. నగరంలోని ఓ కల్యాణమండపంలో చేనేత వస్త్ర ప్రదర్శన, అమ్మకాల స్టాళ్లను మంగళవారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరుల తో మాట్లాడారు. చేనేత వస్త్రాల అమ్మకాల కోసం రాష్ట్రంలోని అన్ని ప్రధాన నగరాల్లోనూ ఎగ్జిబిషన్లు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా రాబోయే ఉగాది సంబరాల నేపథ్యంలో విజయవాడలో చేనేత ఎగ్జిబిషన్ ను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ ఎగ్జిబిషన్ లో రాష్ట్రానికి చెందిన పొందూరు, ఉప్పాడ, అంగర, పులగర్త, బందరు, మంగళగిరిచీరలు మరియు డ్రెస్ మెటీరియల్స్ చీరాల చీరలు మరియు డ్రెస్ మెటీరియల్స్ వెంకటగిరి,ధర్మవరం మదనపల్లి ఏమిగనూరు, గద్వాల్, కంచిపురం, పోచంపల్లి శారీల స్టాళ్లతో పాటు తెలంగాణ, తమిళనాడు, పశ్చిమబెంగాల్, జమ్మూ కశ్మీర్, బీహార్, జార?ండ్, ఉత్తరప్రదేశ్ కు చెందిన నేతన్నలు 89 స్టాళ్లు ఏర్పాటు చేశారన్నారు. ఎగ్జిబిషన్ లో పాల్గొన్న నేతన్నలందరికీ ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పిస్తున్నామన్నారు.

**నేతన్నలకు ఇచ్చిన హామీల అమలు:-** నేతన్నలకు 365 రోజుల పాటు పని కల్పించాలన్న లక్ష్యంతో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చేనేతలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని మంత్రి సవిత వెల్లడించారు. సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ హామీ ఇచ్చిన విధంగా మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500




యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేస్తున్నామన్నారు. నూలుపై 15 శాతం సబ్సిడీ అందజేస్తున్నామన్నారు. ఆధునిక పని ముట్లను 90 శాతం సబ్సిడీ చేనేతలకు సరఫరా చేస్తున్నామన్నారు. ముడి సరకులు కూడా సబ్సిడీపై అందజేస్తున్నామన్నారు. త్రిఫ్ట్ పథకంలో ప్రభుత్వం వాటాను 8 నుంచి 16 శాతానికి పెంచామన్నారు. గత ఏడాది 10 క్లస్టర్లు ఏర్పాటు చేశామన్నారు. జగన్ ప్రభుత్వం తొమ్మిది పర్యాయాలు విద్యుత్ ఛార్జీలు పెంచి, చేనేతలపై అధిక భారం మోపిందని మండిపడ్డారు.

**త్వరలో మరిన్ని ఎగ్జిబిషనన్లు:-** చేనేత వస్త్రాలకు మరింత మార్కెట్ సదుపాయం కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగా రానున్న రోజుల్లో మరిన్ని ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయనున్నామని మంత్రి సవిత తెలిపారు. రాబోయే తెలుగు సంవత్సర పండగను దృష్ట్యా ప్రజలందరూ సంప్రదాయానికి ప్రాధాన్యమిస్తూ చేనేత వస్త్రాలు ధరించాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు.

**రోజూ మాకు పని దొరుకుతోంది: నేతన్నల హర్షం:-** అనంతరం చేనేత వస్త్రాలు, హ్యాండీ క్రాఫ్ట్ స్టాళ్లను సందర్శించారు. ఏ రాష్ట్రం నుంచి వచ్చారు...ఏయే వస్త్రాలు అమ్మకాలకు పెట్టారు..? అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు చేనేత కార్మికులు..మంత్రి సవితతో మాట్లాడుతూ, తరుచూ ఎగ్జిబిషన్లు నిర్వహించడంపై ధన్యవాదాలు తెలిపారు. ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయడం వల్ల చేనేత వస్త్రాల అమ్మకాలు పెరిగాయని,రోజూ పని దొరుకుతోందని,దీంతో తమకు ఆదాయం పెరిగిందని స్టాళ్ల నిర్వాహకులు ఆనందం వెలిబుచ్చారు. సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి తమకు మంచి రోజులు ప్రారంభమయ్యాయని నేతన్నలు ఆనందం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు వీరంకి వెంకట గురుమూర్తి,అబద్ధయ్య, పలువురు డైరెక్టర్లు, రాష్ట్ర చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి,జాయింట్ డైరెక్టర్ కన్నబాబు,ఆప్కో జీఎం రాజారావు, తదితరులు పాల్గొన్నారు.

---

## ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ వార్షిక ప్రణాళిక కన్వర్జెన్సీ
# మీటింగ్ విజయవంతం

**చింతలపూడి మార్చి 25 సూర్య న్యూస్:** చింతలపూడి మార్కెట్ యార్డ్ నందు డి ఆర్ డి ఏ, వ్యవసాయ శాఖ, ప్రకృతి వ్యవసాయ భాగం సంయుక్తంగా ఖరీఫ్ యాక్షన్ ప్లాన్



వార్షిక ప్రణాళిక కన్వర్జెన్సీ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి హబీబ్ షా ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సమావేశంలో చింతలపూడి ఏడిఏ బి.నాగ కుమార్ నవధాన్యాల యొక్క ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ తాతారావు ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ లో చేపట్టాల్సిన కార్యక్రమాలను తెలియజేశారు. అడిషనల్ డిపిఎం వెంకటేష్ ప్రకృతి వ్యవసాయం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. మండల సమఖ్య అధికారిణి కమల నవధాన్యాల సాగులో మహిళా సంఘాల తరఫున సహాయ సహకారాలు అందిస్తామని ప్రకటించారు. ఈ సమావేశంలో ఉత్తమ రైతులకు సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయోగకరంగా సాగింది. ఈ కార్యక్రమంలో చింతలపూడి లింగపాలెం మండల వ్యవసాయ శాఖ అధికారులు,ఉద్యాన శాఖ అధికారి , రెండు మండలాల వ్యవసాయ శాఖ, డి ఆర్ డి ఏ వారు సిబ్బంది తదిరులు పాల్గొన్నారు.

# రైతులకు సాగునీరు అందించాలి

**మాజీ సర్పంచ్ కాయం తిరుపతమ్మ**

**మణుగూరు మార్చి 25 సూర్య న్యూస్:** మండల పరిధిలోని సాంబాయిగూడెం గ్రామపంచాయితీ లో గల పేరంటాలచేరువు కింద వ్యవసాయం చేసే పంటలకు



సాగునీరు అందించాలని మాజీ సర్పంచ్ కాయం తిరుపతమ్మ సంబంధించిన అధికారులను కోరారు. మంగళవారం పట్టణం లోని స్నేహ గార్డెన్ ఫంక్షన్ హాల్లో విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2024 సంవత్సరంలో కురిసిన వర్షాలకు పేరంటాలచెరువు తూము కొట్టుకుపోవడంతో చెరువు నీరు వృధాగా పోతుందని ఇరిగేషన్, బిటిపిఎస్ అధికారులకు తెలియజేయడంతో వెంటనే అధికారులు ఇసుక బస్తాలు వేసి తాత్కాలికంగా నీటిని నిలుపుదల చేశారన్నారు. రెండవ పంటకు నీరు లేక పంటలు ఎండి పోతున్నాయని బిటిపిఎస్ అధికారులకు తెలపడంతో ఇసుక బస్తాలతో మూసిన వాటిని తొలగించి నీటిని సాగు పంటలకు తరలించడం జరిగిందని తెలిపారు. గత సంవత్సరం పడిన వర్షాలకు కొట్టుకుపోయిన తూములను శాశ్వతంగా మరమ్మతులు చేసి పేరంటాల చెరువు పై ఆధారపడి సాగుచేసుకుంటున్న రైతులకు రెండు పంటలు పండించేందుకు సాగునీరు అందించాలని సంబంధించిన శాఖల అధికారులను రైతులు వేడుకున్నారు. అంతే కాకుండా బిటిపిఎస్ నుండి వచ్చే పొల్యూషన్ వలన ప్రజలు అనారోగ్యం పాలు అవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. పొల్యూషన్ ను కూడా అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని బిటిపిఎస్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు షేక్ మురుసుద్దీన్, శోభన్ బాబు, వెంకట నరసయ్య, వంగ కృష్ణయ్య, రామయ్య, మాటూరి నారాయణ, మడి రాము, వెంకన్న, సబ్బతి నరసయ్య, లింగయ్య, గిరిబాబు, కుమారస్వామి, భాస్కర్, సుధాకర్, అలవాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేమకేతేపల్లి చెరువు కు కృష్ణ జలాలు రాక

**ఆనందన్ని వ్యక్తపరిచిన రైతులు**

**చిలమత్తూరు మార్చి 25 సూర్య న్యూస్ :** మండల పరిధిలోనీ దేమకేతపల్లి చెరువుకి మంగళవారం కృష్ణ జలాలు రావడం తో గ్రామస్తులు, రైతులు, పంచాయతీ ప్రజలు



గంగాపూజా చేసి వారి ఆనందం ను వ్యక్త పరిచారు. వారు మాట్లాడుతూ మన ప్రియతమా హిందూపురం ఏం ఎల్ ఏ, పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాలు తోఅయన ఏలక్షన్ హామీలలో భాగంగా మారు మూలిన గ్రామాలలో నీ చెరువుల కీ నీరు నింపి ఏండిపోయిన చేరువు లలో నీటిని నింపి రైతన్న కళ్ళల్లో ఆనందలను చూడాలన్నారు,ఈ క్రమంలో భాగంగా మంగళవారం చెరువుకు ఇచ్చిన మాట ప్రకారం కృష్ణ జలాలను చలమత్తూరు మండలం దేవకొత్తపల్లి చెరువుకు అందించారన్నా రు, ఈ జలాలు రాకతో పంచాయతీలోనే కాకుండా మండలంలో ఎండిపోయిన బోర్లలో నీరు ఊబి కీ రావడం, కష్టాల్లో ఉన్న రైతన్న కళ్ళల్లో ఆనందాలకు ఈ కృష్ణ జలాలు ఎంతో తొడపడ్డాయాని మండలం లోని రైతు లు ఆనందలను వ్యక్త పరిచారు,,ఇచ్చిన మాట ను చెప్పిన మాటను మరవడం తెలుగు దేశం నైజం కాదని ఎక్కడో ఉన్నా కృష్ణ జలాలు ను మా మండలంలోని చెరువు లకు అందించి రైతులు ఆనందానికి కారుకులైన మా నందమూరి బాలయ్య కు రుణపడి ఉంటామని ఈ సందర్బంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో వేణు, శ్రీనివాస రెడ్డి, గంగాధర్, రమేష్, శంకర్, రవీందర్ రెడ్డి, ఆదినారాయణ ప్ప, గోపినాథ్ రెడ్డి, జయప్ప,రైతులు, అభిమానులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనా లు మరియు నకిలీ మందు లు, నకిలీ ఎరువులు
# పంపిణీ చేసిన రఘు అగ్రికేర్‌పై చర్యలు తీసుకోండి



**రామాపురం మార్చి 25 సూర్య న్యూస్:** రాయచోటి పట్టణానికి చెందిన రఘు అగ్రి కేర్ నందు నకిలీ విత్త నా లు మరియు నకిలీ మందు లు, నకిలీ ఎరువులు కొని కర్బూజా పంట పెట్టి నష్టపోయినామని చెంచర్ల ఆంజనేయులు అనే రైతు నిన్న కలెక్టర్ స్పందన కార్యక్రమంలో ఆర్జీ సమర్పించాడు.మాకు నకిలీ మందులు నకిలీ ఎరువులు, నకిలీ విత్తనాలు మంజూరు చేసిన సదరు రఘు అగ్రి కేర్ దుకాణ నిర్వహణపై చట్టపరమైన చర్య తీసుకోవాలని ఫిర్యాదు చేయడంతో అందుకు జిల్లా అధికారు ఆదేశాల ప్రకారం ఈరోజు లక్కిరెడ్డిపల్లె ఉద్యాన శాఖ అధికారి రామాపురం మండలం వ్యవసాయ శాఖ అధికారిని మరియు సచివాలయ అధికారు లుపంటను పరిశీ లించితగు చర్యలు నిమిత్త ము అన్నమయ్య జిల్లా అధికారు లకు నివేదిక పంపుతామని తెలిపారు.

---

## విశ్వగురు మహాత్మా శ్రీ బసవేశ్వర...
# నూతన విగ్రహ ప్రతిష్టకు విరాళం



**కౌతాళం మార్చి 25 సూర్య న్యూస్:** మండల పరిధిలో ని వల్లూరు గ్రామంలో నూతనంగా నిర్మించబోతున్న విశ్వగురు మహాత్మ శ్రీ బసవేశ్వర విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి 22000/- వేల రూపాయల విరాళాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లూరి వెంకటపతి రాజు కర్నూలు జిల్లా తుంగభద్ర ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ టిప్పు సుల్తాన్ అందించారు. వీరికి శాలువా పూలమాలతో సన్మానించి విశ్వగురు మహాత్మ శ్రీ బసవేశ్వరని ఫొటోని తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి అడివప్ప గౌడ్ మరియు వల్లూరు గ్రామ వీరశైవ లింగాయత్ పెద్దలు బహుకరించి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆసుపత్రికి వీల్ చైర్ అందజేత



**పులివెందుల మార్చి 25సూర్య న్యూస్:** పట్టణం లోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి కి దివ్యాంగులు జనార్దన్ రెడ్డి కి దాతలు అందజేసిన వీల్ చైర్ ను మంగళవారం జనార్దన్ రెడ్డి చేతులమీదుగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ కి అందజేశారు. ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ప్రత్యూష, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ పవన్,ఆర్ ఎం ఓ లు డాక్టర్ నవీన్, డాక్టర్ సుకన్య, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతీ యువకులకు....
# ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం

**చింతలపూడి శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్**

**జంగారెడ్డిగూడెం మార్చి 25 సూర్య న్యూస్** ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం అవగాహన కార్యక్రమాన్ని చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ ఆధ్వర్యంలో జంగారెడ్డి గూడెం లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోషన్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఫైనాన్షి యల్ డిస్ప్లేన్



లేకపోవడం వల్ల యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలు తగ్గిపోయాయని, కూటమి ప్రభుత్వంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు ప్రధానమంత్రి ఉపాధి కల్పనా పథకాన్ని రూపొందించడం జరిగిందని, చింతలపూడి నియోజకవర్గం లోని యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ఉన్న అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమ కోఆర్డినేటర్లు అధికారులు, బ్యాంక్ మేనేజర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల31తేదీ లోగా రేషన్ డీలర్ల వద్ద వినియోగదారులు
# ఈ కేవైసీ చేయించుకోవాలి - తాసిల్దార్ నిజాముద్దీన్

**హొళగుంద మార్చి 25 సూర్య న్యూస్:** మండలంలోని అన్ని గ్రామాల తెల్ల రేషన్ కార్డుదారులు ఈనెల 31వ తేదీ లోపు వారి వారి రేషన్ డీలర్ల వద్ద వెళ్లి ప్రతి ఒక్కరూ తప్పక ఈ కేవైసీ చేయించుకోవాలని హొలగుంద తహసిల్దార్ నిజాముద్దీన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ రేషన్ షాపులలో రేషన్ కార్డులో ఎవరు పేర్లు అయితే ఈ కేవైసీ చేయించుకోవాలని లిస్టులో ఉందో అలాంటివారు తప్పక రేషన్ డీలర్ వద్ద వెళ్లి ఈ కేవైసీ నందు వేలిముద్రలు వేసి నమోదు చేసుకోవాలన్నారు. ఈ విధంగా ఎవరైతే ఈ కేవైసీ చేయించుకోలేదు అలాంటివారు సంక్షేమ పథకాలకు అనర్హులవుతారని అన్నారు. గ్రామాల్లో రేషన్ డీలర్లు రేషన్



వాహన ఆపరేటర్లు వీఆర్వోలు ఈ కేవైసీ చేసుకునే విధానంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ త్వరితగతిన ఈ కేవైసీ చేయించుకోవాలని సూచించారు.

---

# ప్రభుత్వ చౌక ధాన్యపు స్టాక్ పాయింట్ వద్ద డీలర్లు ఆందోళన

**గోరంట్ల మార్చి 25 సూర్య న్యూస్** మండలంలో ఉన్న పలువురు రేషన్ షాప్ డీలర్లుకు తమ చౌకదుకాణాలకు నెల నెలా సరఫరా చేసే బియ్యం ఇతర నిత్యావసర సరుకుల బఫర్ఎక్కువ ఉందంటూ స్థానిక స్టాక్ పాయింట్ అధికారి డీలర్లుకు బియ్యం సరఫరాలో కోత విధిస్తూబియ్యం కార్డుల కంటే బఫర్ తక్కువ చేసి ఇస్తున్నారని తాము రేషన్ కార్డుల లబ్ధిదారులకు తక్కువ బియ్యం ఇస్తే తాము ఎలా ప్రజలకు పంపిణీ చేయాలని డీలర్లు ప్రశ్నించారు. గడచిన నెలల్లో ఇచ్చిన స్టాక్ కూడా ఈనెలల్లో ఇవ్వకుండా తక్కువ చేసి బఫర్ బియ్యం సరఫరా చేస్తుంటే తాము సగం మంది కార్డులకు కూడా బియ్యం పంపిణీ చేయలేని పరిస్థితిలో ఉన్నామని దీంతో గ్రామంల్లో ప్రజలు డీలర్లు స్టోర్ వద్ద నిలదీస్తున్నా రని తాము వారికి ఎలా సమాధానం చెప్పాలని స్టాక్ పాయింట్ సిబ్బందిని నిలదీశారు పలువురు డీలర్లు తమ తమ రేషన్ షాప్ పరిధిలో ఎన్ని రేషన్ కార్డులు ఉంటే వాటికి సరిపడా బియ్యం సరఫరా చేయాలని పలువురు డీలర్లు డిమెండ్ చేశారు ఈ సారి కోట మొత్తం ప్రతి డీలర్లకు బఫర్ తక్కువ కాకుండా బియ్యం సరఫరా చేయాలని లేనియెడల తాము స్టాక్



పాయింట్ నుండి బియ్యం రవాణా చేయనియామని మండలపల్లి గ్రామానికి చెందిన డీలర్ కు బఫర్ పేరుతో బియ్యం సరఫరాలో పూర్తిగా కోత విధించినట్లు డీలర్లు ఆవేదన వ్యక్తం చేశారు తమకు ఈ నెల కోట బఫర్ తక్కువ లేకుండా ఎంతమంది రేషన్ కార్డుల లబ్ధిదారులు ఉన్నారో వారందరికీ సంపూర్ణ బియ్యం సర ఫరా చేయాలనీ పలువురు డీలర్లు డిమాండ్ చేశారు. ఒకవేళ ఎక్కడైనాఎవరికైనా డీలర్లు పాత బఫర్ ఎక్కువ ఉంటే అలాంటి డీలర్ నుండి నెలకు కొంతమేరకు స్టాక్ తక్కువ ఇచ్చి బఫర్ తగ్గించుకోవాలని ఒక్కేసారి బఫర్ తగ్గిస్తే తాము గ్రామాల్లో రేషన్ కార్డుల లబ్ధిదారులకు ఏ విధంగా బియ్యం పంపిణీ చేయాలని పలువురు డీలర్లు నిలదీశారు ఇదిలా ఉండగా మండల వ్యాప్తంగా రేషన్ షాప్ డీలర్లు నెల నెలా తరలిస్తున్న బియ్యంలో స్టాక్ పాయింట్ నందు. 5 నుంచి 10 కేజీలు వరకు తక్కువ తూకాలు ఇస్తున్నట్లు పలువురు డీలర్లు ఆరోపించారు రేషన్ షాప్ డీలర్లు ఆందోళన చేస్తున్న సమయంలో స్టాక్ పాయింట్ అధికారి అందుబాటులో లేకపోవడంతో తహశీల్దార్ కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు తమకు న్యాయం చేయాలని డీలర్లు డిమెండ్ చేస్తూ కార్యాలయ సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు డీలర్లు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### గర్భవతులను ఆరోగ్య సేవలను అందిస్తూ

# జాగ్రత్తగా చూసుకోవాలి

**ప్రొద్దుటూరు మార్చి 25 సూర్య న్యూస్:** స్త్రీ గర్భవతి గా నమోదు అయినప్పటి నుండి సుఖ ప్రసవం వరకు అన్ని రకాల ఆరోగ్య సేవలను అందిస్తూ జాగ్రత్తగా చూసుకోవాల్సిన అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఆశా అంగన్వాడీ ఆరోగ్య కార్యకర్తలు పై ఉందని మంగళవారం గోపవరం పంచాయతీ లోని గోపవరం ఒకటవ సచివాలయం ను జిల్లా టాస్క్ ఫోర్స్ టీం సందర్శించిన సందర్భంగా జిల్లా గణాంకాధికారి రమేష్ రెడ్డి పేర్కొన్నారు. అన్ని రకాల జాగ్రత్త లు తీసుకొని రక్త హీనత లేకుండా చూడాలని సమన్వయం తో పని చేయాలని అందరూ కూడా లక్ష్యాలను సాధించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కామనూరు వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ డి పి యం యు నారాయణ ఏ యస్ ఓ జాకబ్ డి పీ హెచ్ ఎన్ ఓ శాంతి లత సీ హెచ్ ఓ కృష్ణమ్మ సూపర్ వైజర్ బి ఎ వర ప్రసాద్ సీ హెచ్ ఓ లు గంగాధర్ గౌతమి మేర్సీ బేబీ గంగ తులసి ఎ ఎన్ యం లు జ్యోతి సుజాత మేరీ నాగలక్ష్మి డి ఈ ఓ ప్రసన్న ఆశాలు నాగలక్ష్మి మాబుచన్ బాలనాగమ్మ అంగన్వాడీ టీచర్స్ అక్కమ్మ రమాదేవి లక్ష్మిదేవి విజయలక్ష్మి గౌహర్ బేగం ప్రజలు పాల్గొన్నారు.



# బీసీ కార్పొరేషన్ లోన్లు అర్హులకే అందాలి

**బీసీ కార్పొరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి, టిడిపి ఆలూరు నియోజకవర్గం తెలుగు యువత ఉపాధ్యక్షులు అంజి యాదవ్**

**ఏపీ స్టేట్ బ్యూరో మార్చి 25 సూర్య న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా బీసీల అభివృద్ధి లక్ష్యంగా బీసీ కార్పొరేషన్ ద్వారా చిన్న చిన్న వ్యాపారాలు చేసుకోవడానికి లోన్లను అందిస్తుందని బీసీ కార్పొరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి, టిడిపి ఆలూరు నియోజకవర్గం తెలుగు యువత ఉపాధ్యక్షులు అంజి యాదవ్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్ లోన్లను అర్హులైన వారికే అధికారులు,బ్యాంకు వాళ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. బీసీల అభివృద్ధి కోసం ప్రభుత్వం లోన్లను మంజూరు చేస్తే, కొంతమంది రాజకీయ పెద్దలు అర్హులకు కాకుండా, వారి వెంట తిరిగే అర్హత లేని నాయకులకు వచ్చే విధంగా అధికారులపై ఒత్తిడి చేస్తున్నారని ఆరోపించారు. బీసీ కార్పొరేషన్ లో ఓసీల పెత్తనం ఏంటని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నియోజకవర్గంలోని ప్రతి మండలంలో కూడా మండల అధికారులు మరియు బ్యాంక్ అధికారులు కలిసి అర్హులైన బీసీ నిరుద్యోగ యువతకు లోన్లు మంజూరు చేసి వారి వ్యాపార అభివృద్ధికి సహకరించాలని కోరుతున్నామన్నారు.



## మల్లన్నను దర్శించుకున్న కర్ణాటక రాష్ట్ర గవర్నర్





**శ్రీశైలం(దేవస్థానం) మార్చి25 సూర్య న్యూస్ :** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను మంగళవారం కర్ణాటక రాష్ట్ర గవర్నర్ తవర్ చాంద్ గెహ్లాట్ దర్శించుకున్నారు. ముందుగా ఆయనకు దేవస్థానం అధికారులు, అర్చకులు ఆలయ రాజగోపురం వద్ద దేవస్థానం మర్యాదలతో స్వాగతం పలికారు. రత్నగర్భ వినాయక స్వామి దర్శనం అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆ తర్వాత వారికి అర్చకులు వేద ఆశీర్వచనాలతో పాటు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# చెన్నా ధనంజయులు మృతి బాధాకరం

**తెలుగుదేశం పార్టీకి చేసిన సేవలు మరువలేను... ఎమ్మెల్యే పులివర్తి నాని**

**పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన చంద్రగిరి ఎమ్మెల్యే**

**తిరుపతి /చంద్రగిరి మార్చి 25సూర్య న్యూస్ :** నియోజకవర్గం లో పాకాల మండలం కె.వడ్డేపల్లి పంచాయతీ పోలిరెడ్డిగారిపల్లి గ్రామానికి చెందిన టిడిపి అభిమాని చెన్నా ధనంజయులు అనారోగ్యంతో మృతి చెందిన విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తెలుసు కున్నారు. మంగళవారం పాకాల జడ్పిటిసి నంగా పద్మజా బాబు రెడ్డి,స్థానిక నాయకులతో కలిసి ధనంజయులు పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని,ఆ కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి చంద్రగిరి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేని సావిత్రి,బొల్లినేని మహేష్,మాజీ సర్పంచ్ శశికళ,అనంతనేని బాలాజీ నాయుడు,జగదీష్,సుధాకర్ నాయుడు,సురేష్,కూటమి ప్రభుత్వం నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



### పి.డి.యస్ బియ్యం గోపాలపురంలో

# బహిరంగ వేలం..జెసి చిన్న రాముడు

**గోపాలపురం మార్చి 25 సూర్యన్యూస్:** ఈనెల 28న పిడిఎస్ రేషన్ ను ఎం.ఎల్.ఎస్ పాయింట్ నందు వేలం నిర్వహించనున్నట్లు జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్నం రాయుడు ప్రకటనలో తెలిపారు. జిల్లాలో వివిధ 6 ఏ కేసులలో సీజ్ చేయబడిన 47.274 మెట్రిక్ టన్నుల పిడిఎస్ రైస్ (ప్రజా పంపిణీ బియ్యాన్ని) గోపాలపురం యం.యల్.యస్ పాయింట్ నందు నిల్వ చేసామన్నారు., విచారణ అనంతరం 6 ఏ కేసులు ముగియడంతో సీజ్ చేయబడిన ప్రజా పంపిణీ బియ్యాన్ని కిలో ఒక్కింటికి రూ. 25 ధర నిర్ణయించి బహిరంగ వేలం ద్వారా అమ్మకానికి ఉంచడం జరిగినదని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు తెలిపారు. . పి.డి.ఎస్ రైస్ ను ది.28.03.2025 న తేదీ ఉదయం 10.00 గంటలకు ఎం ఎల్ ఎస్ పాయింట్, గోపాలపురంలో బహిరంగ వేలం వేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన వ్యాపారస్తులు జీఎస్టీ లైసెన్స్ కలిగి ముందుగా రూ. రెండు లక్షల రూపాయలు ధరావత్తు సొమ్మును జాయింట్ కలెక్టర్, తూర్పు గోదావరి జిల్లా డిడి రూపంలో చెల్లించి వేలంలో పాల్గొనవచ్చునని అన్నారు., వేలంలో హెచ్చు పాటదారుడనికి సరుకును అందజేయడం జరుగుతుందని అన్నారు. వేలం పాట వాయిదా వేయుట, నిలుపుదల చేయుట, పూర్తిగా రద్దు చేయుటకు జిల్లా యంత్రాంగానికి అధికారాలు ఉన్నాయని తెలిపారు.

# సాయి తిరుమలగిరి కోల్డ్ స్టోరేజ్ లో బారీ అగ్ని ప్రమాదం

**నష్ట పోయిన రైతులను ఆదుకుంటామని ఎమ్మెల్యే తాతయ్య భరోసా**

**జగ్గయ్యపేట మార్చి25 సూర్య న్యూస్ :** పట్టణం లో తొర్రగుంటపాలెం నుండి తిరుమలగిరి రోడ్డులో ఉన్న సాయి తిరుమలగిరి అగ్రి ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కోల్డ్ స్టోరేజ్ లో సోమవారం అర్ధరాత్రి బారీ అగ్ని ప్రమాదం జరిగింది.దీనితో ఐదు అంతస్తులుగా ఉన్న కోల్డ్ స్టోరేజ్ లో ఆరు కాలం పాటు రైతులు పండించి నిల్వ ఉంచిన మిర్చి దగ్ధం అవుతూ రైతులకు కన్నీటి కడగండ్లను మిగిల్చింది.ఈ ప్రమాదానికి కారణంపై ఇంకా అధికారులు నిర్ధారణకు రాలేదు.అసలే మిర్చి రైతులకు గిట్టుబాటు ధర లేక అల్లాడుతున్న రైతులకు ఈ అగ్ని ప్రమాద మూలిగే నక్క పై తాటికాయ పడినట్లుగా వారి కుటుంబాలకు తీరని ఆర్థిక లోటును మిగిల్చింది.స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్(తాతయ్య) స్వయంగా ఈ సంఘటన అధికారులతో కలిసి పనిచేశారు.బారీ అగ్ని ప్రమాద మంటలను అగ్నిమాపక సిబ్బంది,పోలీసు సహకారంతో కలిసి ఆర్పే ప్రయత్నాలను మంగళవారం అంతా కొనసాగించారు.రెవెన్యూ,మార్కెట్ యార్డు కమిటీ,మున్సిపల్ సిబ్బంది అర్ధరాత్రి నుండి అక్కడే ఉండి మంటల ఉధృతిని తగ్గించే ప్రయత్నాలు చేస్తున్నారు.బారీ అగ్ని ప్రమాద మంటలు అదుపులోకి రాకపోవడంతో అగ్నిమాపక సిబ్బంది ప్రత్యేకంగా భారీ మంటలను ఆర్పడానికి అధునాతన వాహనాలను, మంటలార్పే కెమికల్ లిక్విడ్ వాహనాన్ని తీసుకొని వచ్చి మంటలను ఆర్పే ప్రయత్నాలను చేశారు..కొంత మేర మంటలు



అదుపులోకి రావడంతో రికార్డులను మార్కెట్ యార్డు కమిటీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.ఈ సంఘటన పై నందిగామ ఆర్డిఓ కె బాలకృష్ణను వివరణ కోరగా ఈ అగ్ని ప్రమాదంలో మార్చి 1 వ తేదీ నాటికి ప్రాథమిక అంచనా ప్రకారం సుమారు 385 మంది రైతులు మిర్చిని కోల్డ్ స్టోరేజ్ లో బ్యాగులను నిల్వ చేసారని అన్నారు.మార్కెట్ యార్డు వారి లెక్కల ప్రకారం మార్చి 1 వ తేదీ నాటికి 13960 మిర్చి బ్యాగులున్నాయని అన్నారు.కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యం వారు మాత్రం 35,000 మిర్చి బ్యాగులు ఉన్నాయని చెప్పుతున్నారని ఆయన తెలియజేశారు.మార్కెట్ యార్డు కమిటీ లెక్కల ప్రకారం సుమారు 4 కోట్ల మేర రైతులకు నష్టం జరిగినట్లు



ఆయన తెలియజేశారు.ఈ విషయాన్ని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళామన్నారు.కోల్డ్ స్టోరేజ్ కి ఇన్సూరెన్స్ రెన్యూవల్ పై పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.ఒకవేళ ఇన్సూరెన్స్ రెన్యువల్ కాకపోతే బ్యాంకు లో తీసుకున్న లోన్ల పరిస్థితులు ఏమౌతాయోనని కొంతమంది రైతులలో ఆవేదన చెందుతున్నారు.ఈ ఘటన పై స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ప్రత్యేక దృష్టి తో రైతులకు అన్యాయం జరగకుండా ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు సమాచారం అందజేస్తున్నారు.

### సెట్కూరు సీఈఓ ను కలిసిన...

# ఎండీ హళ్లి సర్పంచ్ సుధాకర్

**హొలగుంద మార్చి 25 సూర్య న్యూస్:** మండలంలోని ఎండి హళ్ళి గ్రామ సర్పంచ్ సుధాకర్ మంగళవారం సెట్కూరు సీఈవో వేణుగోపాల్ ను మర్యాదపూర్వకంగా కలిసి




ఆయనకు పుష్పగుచ్చాన్ని అం దించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలో ఎక్కువ శాతం యువత నిరుద్యోగులుగా ఉన్నారని అందుకోసం ప్రత్యేకంగా ఆలూరు నియోజకవర్గ నిరుద్యోగ యువత అభివృద్ధి కోసం యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఇందుకు చిట్కూరు సీఈఓ వేణుగోపాల్ సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు నిట్రవట్టి తిప్పేస్వామి, ఎండి.హళ్ళి పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఎన్ ఎమ్ ఓ ఐ ఎమ్ ఎ మరియు ఐడిఎ ఆధ్వర్యంలో

# విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలు

**కాకినాడ బ్యూరో మార్చి 25 సూర్య న్యూస్** స్థానిక రాంకోసా హాలు లో జరిగిన వైద్యుల సమావేశం లో ఈ నెల 29 మరియు 30 తేదీలలో ఉగాది పండుగ సందర్భంగా కాకినాడ



ఐ ఎమ్ ఓ ఐ,ఐ ఎమ్ ఎ మరియు ఐడిఎ ఆధ్వ ర్యంలో పిల్లల కు మన సాంప్రదాయ వస్త్రధారణ మరియు ఉగాది పండుగ విశిష్టత పైన కవితల పోటీలు నిర్వహించ నున్నామని వైద్యులు తెలిపారు.ఈ సందర్భంగా ఉగాది వేడుకల కరపత్రిక ని విడుదల చేసారు. ఈ కార్యక్రమం లో కాకినాడ ఐ ఎమ్ ఓ అధ్యక్షుడు డా. మోకా పవన్ కుమార్, డా. లక్ష్మీనారాయణ ,డా. శైలజ,డా. యు రామకృష్ణ, డా. ఉమ,డా. నర్సింగ్, .డా. అద్దాల సత్యనారాయణ, పాల్గొన్నారు.డా. మోకా పవన్ కుమార్ మాట్లాడుతూఈ ఉగాది పోటీలను మార్చి 29 సాయంత్రం 4 గంటల నుంచి ఐ ఎమ్ ఎ హాలు లో నిర్వహిస్తామని అలాగే 30వ తేదీన సాయంత్రం 4.30 నుంచి పంచాంగ శ్రవణం వైద్యుల సాంస్కృతిక కార్యక్రమాలు విజేతలకు బహుమతి ప్రధానం ఉంటాయని అన్నారు. డా. శైలజ మాట్లాడుతూ మన భారతీయ సంప్రదాయ విలువలను నేటి తరానికి తెలియజేయాలనే సదుద్దేశం తోనే ఈ పోటీలు నిర్వహిస్తున్నామని అన్నారు.డా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మన భారతీయ సంస్కృతి పరిరక్షణ బాధ్యత కి ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఈ ఉగాది పండుగ ఉత్సవాల పేరిట జరుపుతున్న ఈ కార్యక్రమాల ను వైద్యులందరూ విజయవంతం చెయాలని కోరారు.

# విద్యుత్ ఉద్యోగుల దాతృత్వం

**పులివెందుల మార్చి 25 సూర్య న్యూస్ :** కడప విద్యుత్ ఉద్యోగుల సామాజిక సేవా సంఘం తరఫున పులివెందుల డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యం లో మంగళవారం వేంపల్లిలోని అమ్మ ఆశ్రమం, లింగాల వద్ద గల దీనబంధు మానసిక వికలాంగుల ఆశ్రమం లో నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో సంఘం అధ్యక్షులు కె. రమేష్, కార్యదర్శి జి.నాగశేషారెడ్డి, కోశాధికారి ఎన్.నరసింహులు, వేంపల్లి సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. వెంకట నాగేంద్ర, పులివెందుల పట్టణం సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గురుమోహన్ రెడ్డి, పులివెందుల డివిజన్ ఏఇ లు, ఓ%ఎం సిబ్బంది తదితర సిబ్బంది పాల్గొన్నారు.



### సబ్సిడీ యాంత్రిక వ్యవసాయ పరికరాలకు

# 31వ తేదీ చివరి తేదీ

**సి.బెళగల్ మార్చి 25 సూర్య న్యూస్ :** మండలంలోని పోలకల్ గ్రామంలో మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ పోలం పిలుస్తుందని కార్యక్రమాన్ని నిర్వహించారు




ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రికరణ ట్రాక్టర్ పనిముట్లకు ఈనెల 31వ తేదీ చివరి తేదీ వ్యవసాయ అధికారి తెలియజేశారు. ఇంకా ఎవరైనా రైతు సోదరులు సబ్సిడీపై యాంత్రికరణ పరికరాలు తీసుకునేవారు తమ గ్రామంలోని రైతు సేవ కేంద్రాల్లోని గ్రామ వ్యవసాయ ఇంచార్జిలను కలిసి సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా వ్యవసాయ అధికారి తెలియజేశారు. అదేవిధంగా ఒక ప్రకటన ద్వారా రబీ సీజన్లో శనగ పంటసాగు చేసిన వారు రైతులు ఎవరైనా ఉన్నాయెడల ప్రభుత్వము మార్క్ఫెడ్ ద్వారా ఒక క్వింటల 5,650/-రూపాయలకు శనగలను ప్రభుత్వము మద్దతు ధర ద్వారా కొనుగోలు చేస్తుందని వ్యవసాయ అధికారి తెలియజేశారు. రైతులు ఎవరైనా శనగలు ప్రభుత్వమునకు అమ్మదలుచుకునేవారు తమ గ్రామంలోని రైతు సేవా కేంద్రంలోని ఇన్చార్జి సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మరియు వీఏఏలు ఆఫ్రిన్ ,భరత్ ఎంపీఈ ఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


# పట్టణ ప్రాంతాల్లో మంచినీటి సమస్య లేకుండా చర్యలు

**నీటి సరఫరాపై గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేశాం...అన్ని బోర్లు పనిచేసేలా చర్యలు తీసుకున్నాం**

**మున్సిపాల్టీలు, కార్పొరేషన్లలో నీటిసరఫరాపై కలెక్టర్లు దృష్టి పెట్టాలి...పురపాలకశాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్**

**అమరావతి మార్చి 25సూర్య న్యూస్ :** రాష్ట్రంలోని అన్ని మున్సిపాల్టీలు, కార్పొరేషన్లలో ఎక్కడా కూడా మంచినీటి సమస్య తలెత్తకుండా అన్నిరకాల ఏర్పాట్లు చేశామని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ తెలిపారు. జిల్లా కలెక్టర్లు మున్సిపాల్టీలు, నగరాల్లో మంచినీటి సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ల సదస్సులో భాగంగా ఆయన పట్టణ ప్రాంతాల్లో వేసవిలో మంచినీటి సరఫరాకు సంబంధించి తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. రాష్ట్రంలోని మొత్తం 123 యూఎల్బీల్లో కేవలం మూడు చోట్ల మాత్రమే మూడు రోజులకు ఒకసారి మంచినీరు సరఫరా చేస్తున్నామని అక్కడ కూడా పరిస్థితి మరింత మెరుగుపరిచేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పట్టణ ప్రాంతాల్లోని అన్ని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను నీళ్లతో నింపుతున్నామని, ఎక్కడైనా మంచినీటి సమస్యలు తలెత్తితే అవసరమైన చోట్ల అద్దె వాహనాల ద్వారా కూడా నీళ్ల సరఫరా చేస్తామన్నారు. వేసవిలో ఎక్కడా కూడా పట్టణ ప్రాంత ప్రజలకు మంచినీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు





చేశామన్నారు. యుఎల్బీ స్థాయిలో వాటర్ సప్లై గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే పురమిత్ర యాప్ను అందుబాటులోకి తెచ్చామని ప్రజలు తమకు ఎక్కడైనా మంచినీటి సమస్యలు తలెత్తితే అక్కడ ఆ సమస్య తక్షణం పరిష్కరించేలా ఏర్పాట్లు చేశామని, క్షేత్రస్థాయిలో ఆ విధంగా యంత్రాంగం పనిచేసేలా జిల్లా కలెక్టర్లు సహకరించాలని అన్నారు. 2028కల్లా పట్టణ ప్రాంతాల్లోఇంటింటికీ కుళాయి ద్వారా మంచినీరు అందించాలన్నది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పమని, ఈ లక్ష్య సాధనకు జిల్లా కలెక్టర్లు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. రూ.17,573 కోట్ల వ్యయంతో వివిధ పథకాల రూపంలో దీనికోసం పనులు జరుగుతున్నాయని, ఈ పనులు వేగవంతం చేసేలా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలన్నారు.

**పంచాయతీల్లో నీటి సమస్య రాకుండా ఏర్పాట్లు : శశిభూషణ్**

పంచాయతీల్లో కూడా మంచినీటి సమస్యలు తలెత్తకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేశామని పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ తెలిపారు. కరవు ప్రభావిత ప్రాంతాల్లో కూడా ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. పంచాయ తీల్లో బోరు పంపులు అన్నీ పనిచేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 26 జిల్లాల్లోని పంచాయతీల్లో 1,47,188 హ్యాండ్ పంపులున్నాయని వీటిలో కేవలం 693 మాత్రమే పనిచేయడం లేదని వాటిని కూడా యుద్ధ ప్రాతిపదికన రిపేర్లు చేస్తున్నామని తెలిపారు.

సూర్య
బుధవారం 26 మార్చి, 2025

## పకడ్బందీగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని అమలు చేయాలి

**జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్**

**పుట్టపర్తి :** జిల్లాలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.





మంగళవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, పెనుగొండ ఆర్డిఓ ఆనంద్, పుట్టపర్తి డిఎస్ పి విజయకుమార్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి కమిటీ కన్వీనర్ శివ రంగ ప్రసాద్, డి ఆర్ డి ఎ పిడి నరసయ్య, జిల్లా పట్టు పరిశ్రమ శాఖ అధికారి పద్మమ్మ, కమిటీ సభ్యులు వీర నారాయణ, శ్రీనివాస్ నాయక్, ఉమా శంకర్, కృష్ణమూర్తి రామాంజనప్ప , తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పౌర హక్కుల పరిరక్షణ మరియు అత్యాచారం నిరోధక చట్టం యొక్క అమలుపై సమీక్షించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం పై అధికారులు నిర్లక్ష్యం వీడాలని ప్రతి 3 నెలలకు ఒకసారి అట్రాసిటీ మానిటరింగ్ విజిలెన్స్ కమిటీ సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో బాధితులకు న్యాయం జరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు ఎస్సీ, ఎస్టీ కేసుల పరిష్కారం వివరాలను ఆయా శాఖ అధికారుల ద్వారా జాయింట్ కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మానిటరీ రిలీఫ్ ఈ సంవత్సరానికి రూ.4 కోట్ల 35 లక్షలు మంజూరు కావడం జరిగిందని, ఇప్పటివరకు సుమారు రూ.2 కోట్ల 41 లక్షలు సంబంధిత వ్యక్తుల బ్యాంకు ఖాతాలకు జమ అయ్యిందని మిగిలిన పైక%శీ% కూడా వారం రోజుల్లో బాధితుల ఖాతాల్లోకి జమ కానున్నట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా రెవెన్యూ పోలీసు శాఖల అధికారులు సమన్వయంతో క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవ స్థితిగతులను తెలుసుకొని భూమి తగాదాల సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న పోలీసు కేసులు సత్వరమే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. డీఎస్పీ విజయకుమార్ మాట్లాడుతూ గౌరవ ఎస్ పి ఆధ్వర్యంలో వీలైనంతగా ఎస్సీ ఎస్టీ కేసులను వేగవంతం చేయడం జరుగుతుందని, అలాగే ఎస్సీ ఎస్టీ చట్టంపై కూడా అవగాహన కార్యక్రమాలు చేపట్టి ప్రజలను చైతన్యవంతం చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు సమావేశంలో తెలిపారు. డి ఆర్ డి ఎ నరసయ్య మాట్లాడుతూ ఇప్పటివరకు పరిష్కరించిన కేసుల వివరాలను కూడా సమావేశంలో తెలియజేయాలని కోరారు. జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి శివ రంగ ప్రసాద్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితులకు పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, రిలీఫ్ పై కం ఎప్పటికప్పుడు ప్రభుత్వం నుండి విడుదల అయిన వెంటనే ఎఫ్ ఎం ఎస్ ద్వారా బాధితుల ఖాతాల్లోకి జమ అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అలాగే అదనపు రిలీఫ్ గురించి అత్యాచారం మరియు హత్య కేసులలో వెంటనే చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కమిటీ సభ్యులు శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ పెడబల్లిలో ఎస్టీల భూములను కొందరు కబ్జా చేస్తున్నారని ఈ విషయమై అనేకసార్లు అధికారులకు విన్నవించుకున్నప్పటికీ సమస్య పరిష్కరించబడలేదని ముఖ్యంగా స్థానిక పంచాయతీ సెక్రటరీ, వీఆర్వోలను బదిలీ చేయాలని కోరారు. జిల్లాలోని పల్లి ప్రాంతాలలో స్మశాన వాటిక ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, హత్యకు గురైన సంబంధిత కుటుంబాలకు ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని, అన్యాయంగా ఎస్సీ ,ఎస్టీ ఆక్రమించుకున్న భూములు అలాగే హక్కులు కలిగిన భూములపై ఇతరులు పట్టాలు పొందడం తదితర అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కమిటీ సభ్యులు ఉమాశంకర్, కృష్ణమూర్తి , రామాంజనప్ప, వీరనారాయణ కోరారు. దీనిపై జాయింట్ కలెక్టర్ స్పందిస్తూ సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారుల నేతృత్వంలో బాధితులకు న్యాయం కల్పించేందుకు చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎస్సీ ఎస్టీ కేసులకు సంబంధించి కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని ఆర్డీవోలను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. అలాగే సంబంధిత శాఖల పరిధిలో మంజూరైన యూనిట్లను గ్రౌండింగ్ చేసేలా అధికారులు పర్యవేక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎస్సీ ,ఎస్సీల కేసుల నమోదులో పోలీసు శాఖ ప్రత్యేక దృష్టిని సారించా లన్నారు. నిజమైన బాధితులకు న్యాయం చేయాలని, బాధితుల కేసులకు కౌంటర్ కేసులో వేయడాన్ని ప్రోత్సహించ రాదని జాయింట్ కలెక్టర్ సూచించారు.

## కార్మికుల ఆరోగ్య రక్షణకు ప్రాధాన్యం

**జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్**

**పుట్టపర్తి :** జిల్లావ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో అను నిత్యం ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించే సేవలలో నిమగ్నమైన పారిశుద్ధ్య కార్మికుల భద్రత సంక్షేమానికి అధికారులు కృషి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని




మినీ కాన్ఫరెన్స్ హాల్ లో త్రైమాసిక జిల్లా స్థాయి స్కావెంజర్ పనితీరుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు ,జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ, అధికారి శివవరంగ ప్రసాద్, కమిటీ సభ్యులు ఈశ్వరయ్య, గంగులప్ప, వెంకటలక్ష్మి నాగలక్ష్మి, ఎల్ డి ఎం రమణ కుమార్ , ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రాధిక, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి మోహన్ రామ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాజాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అపరిశుభ్ర వృత్తులు నిర్వహించే వారికి అవసరమైన మేరకు గ్లౌజులు, మాస్కులు తదితర వాటిని అందించాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా జిల్లా పంచాయతీ అధికారి, మున్సిపల్ కమిషనర్లు పారిశుద్ధ్య కార్మికులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇదివరకే గుర్తించిన పారిశుద్ధ్య కార్మికుల జాబితాను ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి తెప్పించుకొని రీ -.సర్వే చేపట్టాలని మున్సిపల్ కమిషనర్లు, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి జిల్లా పంచాయతీ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పుట్టపర్తి కమిషనర్ ప్రహల్లద పెనుగొండ కమిషనర్ శ్రీనివాసులు ,మడకశిర కమిషనర్ రంగస్వామి, కదిరి కమిషనర్ కిరణ్ కుమార్, ధర్మవరం కమిషనర్ ప్రమోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారత కోసం తమ దార్శనికతను మరింత బలోపేతం చేస్తూ 107 మంది బాలికలకు స్కాలర్షిప్స్ ప్రకటించిన

# మలబార్ గోల్డ్ మరియు డైమండ్స్ షోరూము

**కాకినాడ బ్యూరో మార్చి 25 న్యూస్ :** కాకినాడ జిల్లా కాకినాడ స్థానిక దేవాలయం విధి నందు ప్రముఖ భారత వ్యాపార సంస్థ, విభిన్న వ్యాపారాల సమ్మేళనం, మలబార్ గోల్డ్ మరియు డైమండ్స్ యొక్క మాతృ సంస్థ మలబార్ గ్రూప్, 2024-2025 విద్యా సంవత్సరానికి మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ కాకినాడ షోరూమ్ నందు బాలికలకు విద్యా స్కాలర్షిప్లను పంపిణీ చేసింది. ఈ ప్రోగ్రాం బాలికల విద్యకు మద్దతు ఇవ్వడంలో మలబార్ గ్రూపు యొక్క నిబద్ధతను నొక్కి చెబుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు, జి జి కే నూకరాజు, డిస్టిక్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్, షోరూం హెడ్ మలబార్ గోల్డ్ మరియు డైమండ్స్, ఉండమట్ల సాయి శ్రీకాంత్, కాకినాడ షోరూమ్ పరిధిలోగల వివిధ కాలేజీ ప్రిన్సిపల్స్, అధ్యాపక బృందం వారి సిబ్బంది మలబార్ గోల్డ్ డైమండ్స్ యొక్క ఇతర మేనేజ్ మెంట్ టీమ్ సభ్యులు, కస్టమర్లు, శ్రేయోభిలాషులు విద్యార్థులు మొదలగువారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ఏడాది భారతదేశ వ్యాప్తంగా 21,000 మంది బాలికల విద్యకు మద్దతుగా ?16 కోట్ల రూపాయలను కేటాయించారు. ఆంధ్ర రాష్ట్రంలోని 142 కళాశాలల్లో చదువుతున్న 1,928 మంది బాలికల విద్యకు మద్దతుగా ఆంధ్ర రాష్ట్రంలో ఈ స్కాలర్షిప్ కార్యక్రమానికి గాను రూ 1.67 కోట్లు కేటాయించింది. వీరిలో కాకినాడ షోరూంకు చెందిన 107 మంది విద్యార్థులు, ?10లక్షల రూపాయల విలువగల స్కాలర్షిప్లు మంగళవారం కాకినాడ షోరూమ్ నందు అందుకున్నారు. మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి. అహమ్మద్ ఈ కార్యక్రమం గురించి మాట్లాడుతూ"ఈ







ప్రపంచాన్ని మార్చే అత్యంత శక్తివంతమైన సాధనం విద్య విద్యావకాశాలను విస్తృతం చేయడం జీవితాలను మార్చడం అనే మలబార్ గ్రూప్ యొక్క బలమైన నమ్మకానికి ప్రత్యక్ష నిదర్శనం మా స్కాలర్షిప్ ప్రోగ్రామ్ సమాజంలో యువతులకు ఉన్న అడ్డంకులను తొలగించడానికి మేము కట్టుబడి ఉన్నాము తద్వారా వారు తమ విద్యావకాశాలను మెరుగుపరుచుకుని తమ ఆకాంక్షలను నెరవేర్చుకుంటారు మరియు సమాజానికి అర్థవంతంగా ఉపయోగపడతారు అన్నారు. మలబార్ గ్రూప్ ప్రారంభించినప్పటి నుండి తమ సామాజిక సంక్షేమ కార్యకలాపాల ద్వారా సమ్మిళిత వృద్ధికి బలమైన నిబద్ధతను ప్రదర్శించింది. ఈ ప్రయత్నాలను రూపొందించడానికి మరియు విస్తరించడానికి 1999 సంవత్సరంలో మలబార్ ఛారిటబుల్ ట్రస్ట్ (ఎం సి టి) ప్రారంభించబడింది. మలబార్ గ్రూపు లాభాలలో 5% విద్య, ఆరోగ్య సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ మరియు పేదరిక నిర్మూలన వంటి సామాజిక సేవా కార్యక్రమాలకు కేటాయిస్తుంది. ముఖ్యంగా సమాజంలో అట్టడుగు వర్గాల సాధికారతపై ప్రత్యేక దృష్టి సారించింది. 2007లో ప్రారంభించబడిన 'మలబార్ నేషనల్ స్కాలర్షిప్ ప్రోగ్రామ్' మలబార్ గ్రూపు సామాజిక సేవా కార్యక్రమాల్లో ఒక ముఖ్య చొరవగా నిలుస్తుంది. ఇప్పటి వరకు భారతదేశ వ్యాప్తంగా 95,000 మందికి పైబడి బాలికలకు ఆర్థిక సహాయం అందించడం ద్వారా ఈ కార్యక్రమంలో ?60 కోట్ల రూపాయలు వెచ్చించారు. ఆంధ్ర రాష్ట్రంలో 13,700 మంది విద్యార్థినులకు ఆర్థిక సహాయం అందించడానికి రూ. 6.29 కోట్ల రూపాయిలు వెచ్చించారు. బాలికల విద్యపై దృష్టి సారించడం ద్వారా కేవలం వ్యక్తులను మాత్రమే కాకుండా మొత్తం సమాజాన్ని ప్రగతి పథంలో నడిపించమే లక్ష్యంగా పనిచేస్తుంది భావితరాలకు సామాజిక మరియు ఆర్థిక పురోగతికి సాధనాలు ఉండేలా కృషి చేస్తుందని తెలిపారు.

## అకాల వర్షం అపరాలు, మామిడి రైతులకు నష్టం

**నెలవాలిన మొక్కజొన్న పరిశీలించిన ఏఓ రాంజీ**

**మహబూబాబాద్ మార్చి 25 సూర్య న్యూస్:** బయ్యారం మండలంలో అకాల వడగళ్ల వాన ఉమ్మడి కంబాలపల్లి, కొత్తపేట ,ఇర్సులాపురం గ్రామ పంచాయితీలు పరిధిలో గాలి వాన



దుమారంతో,వడగళ్ల వాన కురియడంతో మామిడి తోటల్లో పూత,పిందదశలో ఉన్న కాత నేలవారింది,మండలంలో సోమవారం, మంగళవారం రెండు రోజులు అకాల వర్షం పడింది.మండలంలో విస్తారంగా మొక్కజొన్న, అపరాలు పండించిన రైతులకు ఈ వడగండ్ల వానతో నష్టం వాటిల్లినట్టు ఆయా ప్రాంతాల రైతులు తెలిపారు.రానున్న రెండు రోజులలో 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలితో కూడిన వడగళ్ల వాన పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచించింది.సోమవారం కురిసిన వానకు మండలంలో మొక్కజొన్న తాత్కాలికంగా నెలవారిందని అది కోసే దశలో ఉండటం వల్ల పెద్దగా నష్టం వాటిల్లలేదని పర్యవేక్షించిన మండల వ్యవసాయ అధికారి రాంజీ ఒక ప్రకటనలో తెలిపారు.అపరాలు సాగు చేసే రైతులు,కోత అయిన మొక్కజొన్న పంటలను రైతులు టార్పలిన్ ద్వారా పంటను భద్రపరుచుకోవాలని సూచించారు.బీరోని మడవ గ్రామంలో సోమవారం సాయంత్రం కురిసిన వడగండ్ల వానకు దెబ్బతిన్న మొక్కజొన్న పంటను మండల వ్యవసాయ అధికారి బానోతు రాంజీ వ్యవసాయ విస్తరణ అధికారి శిరీష పరిశీలించారు.పంట నష్టపోయిన రైతులను అడిగి గుగులోతు వీరన్న గుగులోతు రాంబాబు,గుగులోతు గణేష్ మొక్కజొన్న పొలాలను పరిశీలించారు,ఇతర రైతుల నష్టం వాటిల్లిన పంటల నష్టం ఆధారంగా ప్రాథమిక రిపోర్ట్ తయారుచేసి ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందని అన్నారు.

## 27న గ్రామపంచాయతీ 2025-26ఆర్థిక సంవత్సరముకు సంబంధించి షాపింగ్ కాంప్లెక్స్, వారపు సంత వేలం

**చెన్నేకొత్తపల్లి :** శ్రీ సత్య సాయి జిల్లా చెన్నే కొత్తపల్లి మండలం చెన్నె కొత్తపల్లి గ్రామపంచాయతీ నందు 2025-26 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించి గ్రామ పంచాయతీ ఆదాయవనరులైన 1.వారపు సంత మరియు 2.షాపు రూములను బాడుగకు ఇచ్చుటకు 27.03.2025 తేదీన ఉదయం 10:00 గం లకు గ్రామ పంచాయతీ కార్యాలయం నందు చేన్నె కొత్తపల్లి మండల విస్తరణాధికారి మరియు గ్రామ సర్పంచ్ గారి ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించబడును కావున ఆసక్తి కలిగిన గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ప్రజలు వేలంపాటలో పాల్గొనవలయును అని గ్రామ పంచాయతీ కార్యదర్శి వారు తెలియజేయడమైనది.

## గ్లోబల్ పబ్లిక్ స్కూల్ నందు ఘనంగా... మొదటి వార్షికోత్సవ వేడుకలు

**రామపురం మార్చి 25 సూర్య న్యూస్:** పుస్తకాలతో క్షణం తీరిక లేకుండా ఉన్న విద్యార్థులు ఉల్లాసంగా గడిపారు.పుస్తకాల సంచులు మోస్తూ బండెడు కష్టాన్ని భరించిన వారు



ఉపశమనం పొందారు. హోంవర్క్,ప్రాజెక్టు పనులతో అలసిన వారు సేద తీరారు. పాఠశాల వార్షికోత్సవంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.తమలో దాగి ఉన్న ప్రతిభను చూపి ఔరా అనిపించారు. లక్కిరెడ్డి పల్లి మండల పరిధిలోని గ్లోబల్ పబ్లిక్ స్కూల్ నందు మొదటి వార్షికోత్సవం ఆ పాఠశాల కరస్పాండెంట్ దాక్షాయణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లక్కిరెడ్డిపల్లి సీఐ కొండారెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సిఐ కొండారెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రమశిక్షణతో విద్యను అభ్యసించి మంచి విజయాలు సాధించాలని, విద్యార్థులు బాగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని సూచించారు.విద్యార్థులు చదువుతోపాటు నైతిక విలువలు పెంపొందించుకోవాలని, అన్ని రంగాలలో రాణించాలని, విద్యార్థి దశ నుండి సామాజిక స్పృహ లక్ష్యాలను అలవర్చుకోవాలని, ఇతరులకు సహాయపడే గుణమును పెంపొందించుకోవాలని తెలిపారు. విద్యార్థులు ఇష్టపడి,కష్టపడి చదివినప్పుడే భవిష్యత్తు బంగారు భవిష్యత్తు అవుతుందని తెలిపారు. విద్యార్థులు సెల్ఫోన్ వినియోగమును పూర్తిగా తగ్గించుకొని టెక్నాలజీ తో విద్యార్థుల ఎదుగుదల కావాలని తెలిపారు.ఇంత గొప్పగా కార్యక్రమాన్ని నిర్వహించిన పాఠశాల నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.తదుపరి వివిధ అంశాలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు.అనంతరం విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మిమ్మల్ని చూస్తుంటే సంతోషంగా ఉంది

**సమగ్ర శిక్ష అసిస్టెంట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు**

**హలహర్వి మార్చి 25 సూర్య న్యూస్ :** సీజనల్ హాస్టల్ విద్యార్థులతో మిమ్మల్ని చూస్తుంటే సంతోషంగా ఉందని కర్నూల్ సమగ్ర శిక్ష అసిస్టెంట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు విద్యార్థిని విద్యార్థులతో పాఠాలు చదివించి ముచ్చటించారు. మంగళవారం హాల హర్వి మండలం నిట్రవట్టి గ్రామంలో ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ నిర్వహిస్తున్న సీజనల్ హాస్టల్స్ ను ఆకస్మికంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ మీకు ప్రభుత్వం ఏ ఒక్క విద్యార్థి విద్య మధ్యలో ఆగిపోకూడదని



ఉద్దేశంతో అన్ని సౌకర్యాలు కల్పిస్తుంది.ప్రతి ఒక్కరు అవకాశాలను అందిపుచ్చుకొని ముం దు కెళ్లాలన్నారు.ఇక్కడ అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. నాణ్యమైన భోజనా లతో పాటు డీఎడ్ బీఎడ్ ఉపాధ్యాయులచే విద్యను అందిస్తుంది అన్నారు.మంచిగా చదివి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థి పై ఉందని గుర్తు చేశారు.ఈ కార్యక్ర ˇమంలో జిల్లా సమగ్ర శిక్ష సీఎమ్ఓ. శివశంకర్, జడ్పీటిసి లింగన్న, ఉపాధ్యాయులు అయ్యన్న గౌడ్, కేర్ టేకర్ లక్ష్మన్న,వంటమనిషి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.